

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 203 | శనివారం 19-7-2025 | పేజీలు : 12 | వెల-3


**పాలమూరు రంగారెడ్డి కట్టుకొనివ్వండి**
**రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ రద్దు చేయండి**
**ఇది మా విజ్ఞప్తి కాదంటే పోరాడుతాం**
**సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు**
**నాగర్ కర్నూల్ జిల్లా జటప్రోలు పర్యటన**




# మా ప్రాజెక్టులకు అడ్డం పడొద్దు

**నాగర్ కర్నూల్/జులై 18 పల్లె వెలుగు దినపత్రిక :**

రెండు తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదం కొనసాగుతున్న వేళ ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు ఇవాళ నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం జట్రపోలు లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూలుకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభల్లో ఆయన మాట్లాడారు చంద్రబాబునాయుడు కి విజ్ఞప్తి చేస్తున్న మా పాలమూరు ప్రాజెక్టులకు అడ్డం పడొద్దు మీరు రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు సమానంగా అభివృద్ధి చెందాలని ఆలోచనతో ఉన్నది నిజమే అయితే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును రద్దుచేసి మా ప్రాజెక్టులు పూర్తి అయ్యేలా ఉదారంగ ముందుకు వచ్చి సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నా అని అన్నారు చంద్రబాబు ఉమ్మడి రాష్ట్రానికి సీఎంగా ఉన్నప్పుడే కల్వకుర్తి ప్రాజెక్టు మొదలు పెట్టారని అప్పుడే బీమా కోయిల్ సాగర్ నెట్టెంపాడు ప్రాజెక్టులు ముందుకు వచ్చాయని అన్నారు చంద్రబాబు ప్రతిపక్ష నేతగా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పనులు మొదలు అయ్యాయని గుర్తు చేశారు చంద్రబాబు పదేళ్లు ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న సమయంలో మొదలుపెట్టిన ప్రాజెక్టులను కేసీఆర్ తన హయాంలో పూర్తి చేయలేదని ఆరోపించారు ప్రస్తుతం చంద్రబాబు ఏపీ సీఎం గా ఉన్నారని తెలంగాణ ప్రాజెక్టులను అడ్డుకోవడం ఏ మేరకు న్యాయమని గతంలో పాలమూరు జిల్లాను మీరు దత్తత తీసుకున్న అని చెప్పారు కదా మా ప్రాజెక్టులను పూర్తిచేసుకునించి మమ్మల్ని బతకనివ్వండి అని కీలక వ్యాఖ్యలు చేశారు






# ఆనంద హరితం!

**నెరవేరిన మరో హామీ - గ్రీన్‌ట్యాక్స్ తగ్గింపు**
**వైసీపీలో రూ.20 వేలు - ప్రస్తుతం రెండు స్లాబ్‌లు**
**రూ.1500, రూ.3 వేలు - సర్కారు ఉత్తర్వులు జారీ**

కూటమి ప్రభుత్వం మరో హామీ నెరవేర్చింది.. గ్రీన్ ట్యాక్స్ తగ్గించి వాహనదారులకు పెద్ద ఊరటనిచ్చింది. గత వైసీపీ ప్రభుత్వంలో ఒక్కసారిగా పెంచిన హరిత పన్ను వాహనదా రుల తలకు మించిన భారమైంది. రోడ్డెక్కిన ప్రతి వాహనం నుంచి డబ్బులు గుంజేసింది. వందల్లో ఉండే గ్రీన్‌ట్యాక్స్‌ను వేలల్లో పెంచింది.. పర్యావరణం పేరుతో పది టన్నుల లారీలపై రూ.ఐదు వేలు, 30 టన్నుల లారీలపై రూ.15 వేలు విధించడంతో లారీ యజమాను లు గగ్గోలు పెట్టారు. ఎన్నికల ప్రచారంలో తాము అధికారంలోకి వస్తే ఈ ట్యాక్స్ తగ్గిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. కూట మి ప్రభుత్వం వచ్చాక హరిత పన్ను విషయమై లారీ యజమానుల వినతిని సర్కారు పరిశీలించింది. (గ్రీన్ ట్యాక్స్) హరితపన్ను భా రాన్నితగ్గిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

**వైసీపీలో పిండుడే..** గత ప్రభుత్వంలో వివిధ వాహనాలకు ఏటా గరిష్ఠంగా రూ.20 వేల వరకు గ్రీన్ ట్యాక్స్ విధించగా కూటమి ప్రభుత్వం దీనిని సవరించి ఏడాదికి రూ.1500, రూ.3000 చొప్పున రెండు శ్లాబుల్లో వసూలు చేసేలా కొత్త విధానం తెచ్చింది. సరకు రవాణా (లారీలు, వ్యాన్లు), ప్రజా రవాణా (బస్సులు, మినీ బస్సులు) ఏడేళ్ల తర్వాత ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు పొందాలంటే ఏటా హరిత పన్ను చెల్లించాలి. గతంలో ఈ పన్ను కేవలం రూ.200 మాత్రమే ఉండేది.

# మీ తెలుగు యాడ్ నాకు బాగా నచ్చింది సర్

**ఫ్యూరియో-8 ట్రక్కులు ప్రవేశపెట్టిన మహీంద్రా గ్రూప్**
**తాజాగా తెలుగులోనూ యాడ్**
**ఆనంద్ మహీంద్రా తెలుగు ట్వీట్ ను పంచుకున్న ఏపీ మంత్రి నారా లోకేశ్**
**ఏపీలో పరిశ్రమ స్థాపించాలంటూ మహీంద్రాకు ఆహ్వానం**



# బీటెక్ విద్యార్థినికి ఉస్మా'నయా' జన్మ!

కాలేయం పూర్తిగా చెడిపోయి.. కోమాలోకి వెళ్లి ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న ఓ పదిహేడేళ్ల బాలికకు కాలేయ మార్పిడి శస్త్రచికిత్స పూర్తిచేసి పునర్జన్మ ప్రసాదించారు ఉస్మానియా ఆస్పత్రి వైద్యులు! అదీ.. జీవన్‌దాన్‌లో సూపర్ అర్జెంట్ విభాగంలో నమోదు చేసిన 24 గంటల్లోనే ఈ శస్త్రచికిత్స పూర్తిచేశారు. దేశవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వాస్పత్రుల్లో ఇంత వేగంగా రోగికి ప్రయోజనం లభించడం ఇదే మొదటిసారి అని ఉస్మానియా సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ విభాగం అధిపతి మధుసూదన్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన వెల్లడించిన వివరాల ప్రకారం.. హైదరాబాద్‌లోని ఫిల్మ్‌నగర్‌కు చెందిన బ్లెస్సీ గౌడ్ అనే బాలిక బీటెక్ ఫస్ట్ ఇయర్ చదువుతోంది. తీవ్ర జ్వరం రావడంతో మే నెలలో ఆమెను తల్లి ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో




**కోమాలో ఉన్న బాలికకు కాలేయ మార్పిడి**
**దాతల కోసం జీవన్‌దాన్ సూపర్ అర్జెంట్ విభాగంలో నమోదు**
**24గంటల్లో లభ్యం.. సర్జరీ విజయవంతం**

**టీడీపీకి అశోక్ గజపతిరాజు**

# రాజీనామా

**ఇటీవల అశోక్ గజపతిరాజు గోవా గవర్నర్‌గా నియామకం**
**టీడీపీ ప్రాథమిక సభ్యతం, పొలిట్ బ్యూరోకు, జీవితకాల సభ్యత్వంకు రాజీనామా**
**దివంగత సీఎం ఎన్టీఆర్ హయాం నుంచి ఇప్పటి వరకు టీడీపీలో కొనసాగిన సీనియర్ నేత**
**విజయనగరం నుంచి ఏడుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపీగా విజయం**
**కేంద్రమంత్రిగా పనిచేసిన అశోక్ గజపతిరాజు**



# మా ప్రాజెక్టులకు అడ్డం పడొద్దు





**అలా చేస్తే మీ మేలు మర్చిపోము** ఉమ్మడి రాష్ట్రంలో శ్రీశైలం వెనుక నుంచి నాలుగు టీఎంసీల నీళ్లు తీసుకెళ్లడానికి అవకాశం ఉంటే ఇప్పుడు 9:30 టీఎంసీలు నీళ్లు తరలించేందుకు ఏపీ ప్రాజెక్టులు ఉన్నాయని ముఖ్యమంత్రి అన్నారు రోజుకు మూడు టీఎంసీల నీళ్లు తరలించే రాయలసీమకు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును రద్దుచేసి ఉదాహరణ ప్రదర్శించాలని కోరారు ఇలా చేస్తే పాలమూరు బిడ్డలు కృతజ్ఞత ఉన్నవారని మీ మేలు ఇప్పటికీ మర్చిపోమని అన్నారు మా విజ్ఞప్తులు మీకు వినకపోతే పోరాటం ఎలా చేయాలో పాలమూరుకు పౌరుషంతో పోరాడి సాధించుకునే శక్తి తమకు ఉందని స్వీట్ వార్నింగ్ ఇచ్చారు ఈ పాతానికి నాయకత్వం తానే వహిస్తానని అక్కడి సూర్యుడికి ఇక్కడ ఉదయించిన ఇక్కడ సూర్యుడు ఎక్కడ ఉదయించిన పాలమూరు ప్రాజెక్టు పనులను పూర్తిచేసే బాధ్యత తనదని స్పష్టం చేశారు

**మరో 40,000 ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇస్తాం** తెలంగాణ నిరుద్యోగులకు రేవంత్ రెడ్డి భారీ శుభవార్త చెప్పారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 60 వేలకు పైగా

ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు మరో 40000 ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇస్తామని కీలక ప్రకటన చేశారు మాదిగ బిడ్డలకు న్యాయం చేయాలని ఉద్దేశంతోనే కాస్త ఆలస్యం

చేశామని ఎస్సీ వర్గీకరణ తర్వాతే ఉద్యోగాలు ఇస్తామని ఇచ్చామని అందులో భాగంగానే ఎస్సీ వర్గీకరణ అమలు చేశామని తెలిపారు మంత్రి జూపల్లి కృష్ణారావు అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో మంత్రులు దామోదర రాజనర్సింహ శ్రీహరి ఎంపీ మల్లురవి ఎమ్మెల్యేలు మెగా రెడ్డి జై మధుసూదన్ రెడ్డి నర్సిరెడ్డి నారాయణరెడ్డి అనురుతి రెడ్డి ఓం శ్రీకృష్ణ రాజేశ్వర్ రెడ్డి పర్ణిక రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# టీడీపీకి అశోక్ గజపతిరాజు రాజీనామా

టీడీపీకి కేంద్ర మాజీ మంత్రి, ఆ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు అశోక్ గజపతిరాజు రాజీనామా చేశారు. ఇటీవలే కేంద్రప్రభుత్వం ఆయనను గోవా గవర్నర్‌గా నియమించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆయన టీడీపీ ప్రాథమిక సభ్యత్వం, పొలిట్ బ్యూరోకు, జీవితకాల సభ్యత్వంకు రాజీనామా చేశారు. దివంగత మాజీ సీఎం ఎన్టీఆర్ హయాం నుంచి ఇప్పటి వరకు టీడీపీలో పనిచేసేందుకు అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు.టీడీపీలో ఎన్నో అవకాశాలు అందుకున్నట్లు చెప్పుకొచ్చారు. ఇన్ని అవకాశాలు కల్పించిన పార్టీకి, సీఎం చంద్రబాబుకు అశోక్ గజపతిరాజు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఇటీవలే ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు తనకు గోవా గవర్నర్‌గా అవకాశం కల్పించిన నేపథ్యంలో పార్టీకి పార్టీ పదవులకు రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే గోవా గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టబోతున్నట్లు పేర్కొన్నారు. తక్షణమే తన రాజీనామాను ఆమోదించవలసిందిగా ఆయన టీడీపీ అధిష్ఠానాన్ని కోరారు. ఈ మేరకు రాజీనామా లేఖను టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు, రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావులకు పంపించారు. ఏడుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపీగా విజయం అశోక్ గజపతి రాజు టీడీపీలో సీనియర్ నేత. విజయనగరం అసెంబ్లీ నియోజవర్గం నుంచి ఏడుసార్లు ఎమ్మెల్యేగా, విజయనగరం పార్లమెంట్ నియోజకవర్గం ఎంపీగా ఒకసారి గెలుపొందారు. అశోక్ గజపతి రాజు తన తండ్రి పీవీజీ రాజు బాటలోనే రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చారు. అశోక్ గజపతి రాజు తొలిసారిగా 1978లో జనతా పార్టీ అభ్యర్థిగా ఏపీ శాసనసభకు ఎన్నికయ్యారు.

ఎన్టీఆర్ టీడీపీని స్థాపించినప్పటి నుంచి అశోక్ గజపతి రాజు పార్టీలో కొనసాగుతున్నారు. 1983లో టీడీపీ నుంచి పోటీ చేసిన అశోక్ గజపతిరాజు రెండవసారి అసెంబ్లీకి ఎన్నికయ్యారు. ఆ తర్వాత 1985, 1989, 1994, 1999 ఎన్నికల్లో కూడా విజయనగరం నుంచి విజయం సాధించారు. అయితే, 2004లో అశోక్ గజపతిరాజు ఓటమి పాలయ్యారు. కానీ, 2009లో తిరిగి అక్కడి నుంచి పోటీ చేసి విజయం సాధించారు. ఉమ్మడి ఏపీలో మంత్రిగా కూడా పనిచేశారు.

**కేంద్రమంత్రిగా పనిచేసిన అశోక్ గజపతిరాజు**

2014లో విజయనగరం పార్లమెంట్ నియోజకవర్గం నుంచి విజయం సాధించిన అశోక్ గజపతి రాజు ఎన్డీయే ప్రభుత్వంలో కేంద్ర పౌర విమానయాణ శాఖ మంత్రిగా చేశారు. 2018లో ఎన్డీయే నుంచి టీడీపీ బయటకు వచ్చేవరకు ఆయన కేంద్ర మంత్రిగా కొనసాగారు. 2019 ఎన్నికల్లో విజయనగరం పార్లమెంట్ నియోజకవర్గం నుంచి మరోసారి బరిలో నిలిచిన ఆయన స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయారు.

అదే సమయంలో విజయనగరం అసెంబ్లీ స్థానం నుంచి అశోక్ గజపతిరాజు కుమార్తె అదితి గజపతిరాజు బరిలోకి దిగి ఓడిపోయారు. అయితే, 2024 ఎన్నికల్లో విజయనగరం నుంచి బరిలో దిగిన అదితి గజపతిరాజు విజయం సాధించారు.

# మీ తెలుగు యాడ్ నాకు బాగా నచ్చింది సర్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ మరియు మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్, ప్రముఖ ఆటోమొబైల్ సంస్థ మహీంద్రా సరికొత్త యాడ్ పై స్పందించారు. మహీంద్రా సంస్థ తాజాగా మార్కెట్లోకి ప్రవేశపెట్టిన ఫ్యూరియో-8 ట్రక్కులకు సంబంధించిన ఆ యాడ్ తనకు బాగా నచ్చిందని లోకేశ్ వెల్లడించారు. అంతేకాదు, ఆ యాడ్ అందరినీ ఆకట్టుకునేలా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఏపీలో ఉత్పాదన కర్మాగారం ఏర్పాటు చేయాలని మహీంద్రా సంస్థకు ఆహ్వానం పలికారు. రాష్ట్రంలోని అభివృద్ధి చెందిన ఆటోమోటివ్ ఇకోసిస్టమ్ మరియు విస్తారమైన మార్కెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇవాళ మహీంద్రా గ్రూప్ చైర్మన్ ఆనంద్ మహీంద్రా తెలుగులో చేసిన ట్వీట్ ను లోకేశ్ పంచుకున్నారు. "మీ తెలుగు యాడ్ చాలా బాగుంది సర్. ఆంధ్రప్రదేశ్ మీ వాహనాలకు పెద్ద మార్కెట్. ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవడానికి రాష్ట్రంలో మహీంద్రా ఉత్పాదన కర్మాగారం ఏర్పాటు చేయండి. మా రాష్ట్రంలోని అపార అవకాశాలను పరిచయం చేయడానికి మీ బృందాన్ని ఆహ్వానిస్తున్నాం" అని లోకేశ్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు అనుకూల వాతావరణం, అభివృద్ధి చెందిన మౌలిక సదుపాయాలు మరియు నైపుణ్యం కలిగిన మానవ వనరులను హైలైట్ చేస్తూ, రాష్ట్రం ఆటోమొబైల్ రంగంలో పెట్టుబడులకు ఆకర్షణీయ గమ్యస్థానంగా ఉందని మంత్రి లోకేశ్ తెలిపారు. ఈ ప్రతిపాదనపై మహీంద్రా సంస్థ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది ఆసక్తికరంగా ఉంది.

# 4 వరసలుగా.. 15 జాతీయ రహదారులు

**రాష్ట్రంలో 33 వేల కోట్లతో పనులు**
**1123 కిలోమీటర్ల మేర అభివృద్ధి పనులకు కేంద్రం పచ్చజెండా!**
**అటవీ, ఇతర అనుమతులు, భూ సేకరణ బాధ్యత రాష్టానిదే..**
**నిర్మాణ పనుల వ్యయం కేంద్రానిది**
**ట్రాఫిక్‌ను బట్టి రోడ్లపై టోల్‌ప్లాజాలు**
**2028 కల్లా పూర్తి చేయాలని లక్ష్యం**

రాష్ట్రంలోని పలు జాతీయ రహదారులను విస్తరించనున్నారు. 1123 కిలోమీటర్ల మేర ప్రస్తుతం 2 వరసలుగా ఉన్న 15 రహదారులను 4 వరసలుగా అభివృద్ధి చేయనున్నారు. రూ.33,690 కోట్ల వ్యయమయ్యే ఈ పనులకు కేంద్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. తెలంగాణ మీదుగా ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు ఉన్న పలు జాతీయ రోడ్లు, హైవేలు, ఎక్స్‌ప్రెస్ వేలను అనుసంధానించడం, ఇప్పటికే ట్రాఫిక్ అధికంగా ఉన్నట్లు గుర్తించిన పలు జాతీయ రహదారుల విస్తరణకు అవకాశం కల్పించాలని నిర్ణయించింది. తమ పరిధిలో ఉన్న జాతీయ రోడ్లను విస్తరించాలని రాష్ట్ర ప్రభుత్వాలు గతంలో కేంద్రానికి విజ్ఞప్తి చేస్తే, వాటిలో కొన్నింటిని మాత్రమే మంజూరు చేసేది. ఇప్పుడా నిబంధనను తొలగించి, రాష్ట్రాల పరిధిలో ఉన్న జాతీయ రోడ్ల విస్తరణకు ఎలాంటి ఆంక్షలు లేకుండా, రాష్ట్ర ప్రభుత్వాలు విజ్ఞప్తి చేసిన మేరకు మంజూరు చేయాలని కేంద్రం నిర్ణయించింది. ఈ రహదారుల అభివృద్ధికి అవసరమైన భూ సేకరణ, అటవీ ప్రాంతాల మీదుగా పనులు చేయాల్సి ఉంటే అటవీ అనుమతులతో పాటు పర్యావరణ అనుమతులను రాష్ట్ర ప్రభుత్వమే తీసుకోవాలి. వాటితో పాటు సమగ్ర నివేదికను సమర్పించాలి. అన్ని వివరాలు సమగ్రంగా అందినట్లు కేంద్రం భావిస్తే వెంటనే ఆయా పనులకు అనుమతులు ఇస్తుంది. వాటికయ్యే మొత్తం ఖర్చును కేంద్రమే భరించనుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పలు జాతీయ రహదారులను 2 నుంచి 4 వరసలుగా విస్తరించిన తర్వాత వాటిపై టోల్‌ప్లాజాలను ఏర్పాటు చేసే అవకాశం ఉన్నట్లు తెలిసింది. ఆయా రోడ్లపై ప్రస్తుతం ఉన్న ట్రాఫిక్, అభివృద్ధి చేశాక పెరిగే ట్రాఫిక్‌ను అంచనా వేశాకే వాటిని విస్తరించాలని నిర్ణయించినట్లు సమాచారం. ప్రస్తుతం గుర్తించిన 15 రోడ్ల విస్తరణ పనులను 2028కల్లా పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిసింది. దేశవ్యాప్తంగా ఇలా దాదాపు 10 వేల కి.మీ. మేర రహదారులను అభివృద్ధి చేయాల్సి ఉందని కేంద్రం గుర్తించింది.

**జడ్చర్ల నుంచి కోదాడ వరకు పెద్ద రోడ్డు..** ఎన్‌హెచ్-167లో జడ్చర్ల నుంచి కల్వకుర్తి- మల్లేపల్లి- హాలియా- అలీనగర్- మిర్యాలగూడ మీదుగా కోదాడ వరకు 219 కి.మీ. మేర ఉన్న రోడ్డును 4 వరసలుగా విస్తరించనున్నారు. ప్రస్తుతం ఇది రెండు వరసలుగా ఉండడంతో రద్దీ వేళల్లో ప్రయాణం ఇబ్బందిగా ఉంటోంది. గుర్తించిన 15 రోడ్ల పనుల్లో దూరం పరంగా ఇదే పెద్దది. లక్ష్యం మేరకు గుర్తించిన పనులను పూర్తిచేయగలిగితే తెలంగాణ నుంచి ఇతర రాష్ట్రాలకు వెళ్లేందుకు ప్రయాణ సమయం తగ్గడంతో పాటు రవాణా సంబంధిత వ్యాపారం పెరిగేందుకు అవకాశాలు ఉన్నాయని అధికార వర్గాలు చెబుతున్నాయి.

## బాలలకు రక్తపరీక్షలు..

రాష్ట్రంలోని అంగన్‌వాడీల్లోని చిన్నారులు, ప్రభుత్వ పాఠశాలల్లో 1 నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న పిల్లలందరికీ రక్త పరీక్షలు చేయాలని సర్కారు నిర్ణయించింది. పిల్లలు వయసుకు తగిన ఎత్తు, బరువు పెరగడంలేదని, వారిలో ఎదుగుదల సరిగా ఉండడంలేదని పలు నివేదికలు పేర్కొంటున్న నేపథ్యంలో వారి ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి పెట్టింది. ఇందులో భాగంగా అంగన్‌వాడీ చిన్నారుల నుంచి పదో తరగతి విద్యార్థుల వరకు బాల, బాలికలందరికీ రక్త పరీక్షలు చేయాలని ప్రాథమికంగా నిర్ణయించింది. వీరితోపాటు బాలింతలు, గర్భిణుల ఆరోగ్యంపైనా ప్రత్యేక శ్రద్ధ వహించేలా చర్యలు తీసుకోనుంది. ఐదేళ్లలోపు చిన్నారుల్లో కంటిచూపు, వినికిడి లోపాలు, వయసు ప్రకారం రావాల్సిన మాటలు వస్తున్నాయా, లేదా అనే విషయాన్ని గుర్తించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టనుంది. దీంతోపాటు చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అందించే ఆహారం, వారి ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనుంది. ఇందుకోసం అంగన్‌వాడీ కేంద్రాల్లో 'రేడియో' ప్రసారాలు చేయాలని సర్కారు భావిస్తోంది. ఈ మేరకు అధికారులు ఇప్పటికే ప్రణాళిక సిద్ధం చేశారు. అలాగే.. పిల్లలకు రక్తపరీక్షలు చేసిన తరువాత వారికి అవసరమైన ఆహారాన్ని అందించి, దానికి తగిన ఎదుగుదల ఉంటుందా లేదా అనేది తెలుసుకోవడానికి ప్రతినెలా 'గ్రోత్ ప్రోగ్రెస్ రిపోర్టు'ను కూడా తీసుకోవాలని సర్కారు యోచిస్తోంది. చిన్నారులు, విద్యార్థులు, బాలింతలు, గర్భిణుల ఆరోగ్యం, వారు తీసుకోవాల్సిన ఆహారం, వ్యక్తిగత శుభ్రతకు సంబం?ధించి ప్రత్యేకంగా 'మిషన్-100 డేస్' పేరుతో కార్యక్రమం నిర్వహించనున్నారు. తొలుత వంద రోజులు ప్రచారం నిర్వహించి.. ఆ తరువాత దానిపై క్షేత్ర స్థాయి సిబ్బంది నుంచి రాష్ట్ర స్థాయి అధికారుల వరకు మిషన్ మోడ్‌లో పనిచేయాలని నిర్ణయించారు. ప్రచార కార్యక్రమాల కోసం స్థానికంగా ఉండే ప్రముఖ గాయకులు, వక్తల సేవలను వినియోగించుకోనున్నారు. స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీ)లో ఉండే సభ్యులను ఈ ప్రచార కార్యక్రమానికి 'బ్రాండ్ అంబాసిడర్లు'గా నియమించాలని నిర్ణయించినట్టు తెలిసింది. మరోవైపు ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా పిల్లల ఆరోగ్యానికి సంబంధించి ప్రత్యేకంగా ఒక 'న్యూట్రిషన్ ప్లాన్' కూడా తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకోసం నిపుణులతో న్యూట్రిషన్ కమిటీని నియమించనున్నట్టు సమాచారం. **అంగన్‌వాడీల స్థాయిలోనే సమస్యల గుర్తింపు..** రాష్ట్ర వ్యాప్తంగా 35,700 అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. వీటిలో 7నెలల నుంచి 6ఏళ్ల వయసులోపు పిల్లలు 19 లక్షల మందికిపైగా ఉన్నారు. అలాగే గర్భిణులు, బాలింతలు సుమారు 3.55 లక్షల మంది ఉన్నట్టు గణాంకాలు చెబుతున్నాయి.

# ప్రభుత్వ భూమి హాంఫట్

నెల రోజుల నుంచి కొనుగోలుదారుడు ప్రభుత్వ భూమిని చదును చేస్తుండడంతో అనుమానం వచ్చిన గ్రామస్థులు అడ్డుకున్నారు. వారిని కూడా భయభ్రాంతులకు గురిచేసి చదును చేసిన భూమి చుట్టూ కంచె వేసేందుకు రాళ్లు కూడా పాతాడు. గ్రామస్థులు సంబంధిత వీఆర్‌వోను నిలదీసినప్పటికీ పట్టించుకోకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

**ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే చర్యలు : తహసీల్దార్** మండలంలో ఎవరైనా ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే చర్యలు తప్పవని తహసీల్దార్ కేకే కిశోర్ కుమార్ హెచ్చరించారు. కలుజువ్వలపాడులో ఆక్రమించుకున్న భూమి విషయం తన దృష్టికి వచ్చిందని శనివారం సర్వేయర్లను పంపించి సర్వే చేయిస్తానని, ప్రభుత్వ భూమిని విడగొట్టి రాళ్లు పాతించి నోటీసు బోర్డు పెట్టిస్తానని ఆయన వివరించారు.

# ఆనంద హరితం!

కాలం చెల్లిన వాహనాలను తగ్గించాలని దీనిని పెంచుకునేలా కేంద్రం వెసులుబాటు కల్పించింది. దీనిని ఆసరాగా తీసుకున్న జగన్ ప్రభుత్వం 2022 జనవరి నుంచి రాష్ట్రంలో హరిత పన్నును భారీగా పెంచింది. ఏడు నుంచి పదేళ్ల వాహనాలకు సగం త్రైమాసిక పన్ను విలువ, పదేళ్ల నుంచి 12 ఏళ్ల నాటికి ఒక త్రైమాసిక పన్ను విలువ, 12 ఏళ్లు దాటితే రెండు త్రైమాసిక పన్నుల విలువ మేర చెల్లించేలా ఆదేశాలు జారీచేసింది. దీంతో ఆయా వాహనాల కేటగిరీ, వాటి వయసు బట్టి కనిష్ఠంగా రూ.800 మొదలుకొని గరిష్ఠంగా రూ.20 వేల వరకు ఏటా చెల్లించాల్సిన పరిస్థితి వచ్చింది. లారీలు, టిప్పర్ల నుంచి రూ.20 వేల వరకు వసూలు చేసింది. పాసింజర్ వాహనాలు, స్కూలు, కాలేజీ బస్సులు, మ్యాక్సీ క్యాబ్స్, ఓమ్ని బస్సులు వంటి వాటికి రూ.ఆరు వేలు, చివరికి ఆటోలు, బైక్‌లు, క్రేన్ లు, ట్రాక్టర్లపైనా భారీగా పన్ను పెంచారు. పన్ను భారం భరించలేక వీరంతా ఆందోళన లు చేశారు. అయినా గత ప్రభుత్వం పట్టించుకోలేదు. ఉమ్మడి జిల్లాలో 55 వేల వరకు లారీ లు ఉండగా, వీటిపై కోట్లలో పన్ను భారం పడింది. కాకినాడ జిల్లాలో 2.94 లక్షలు, తూర్పుగోదావరి జిల్లాలో 2.10 లక్షలు, కోనసీమ జిల్లాలో 1.80 లక్షల వాహనదారుల నుంచి జగన్ ప్రభుత్వం హరిత పన్ను పిండేసింది.

**జిల్లాల్లో తగ్గనున్న భారం** ప్రస్తుతం హరిత పన్నుపై కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో రూ.24.10 కోట్ల వరకు ఉమ్మడి జిల్లా వాహనాలపై పన్నుభారం తగ్గ నుంది. అత్యధికంగా కాకినాడ జిల్లాలో 2.94 లక్షల వాహనాలపై రూ.9 కోట్లు, తూర్పుగోదావరిజిల్లాలో 2.10 లక్షల వాహనాలపై రూ.8.10 కోట్లు, కోనసీమలో 1.80 లక్షల వాహనాలపై రూ.ఏడు కోట్ల పన్ను భారం తగ్గనుంది.

# సముద్రపు కోతకు త్వరలో శాశ్వత పరిష్కారం

దీర్ఘకాలం గా ఉన్న సముద్ర కోత సమస్యకు త్వరలో శాశ్వత పరిష్కారం లభించనున్నదని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ వెల్లడించారు. కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలోని ఉప్పాడ ప్రాంతంలో ఈ కోత నివారణకు కోస్టల్ ప్రొటెక్షన్ స్ట్రక్చర్స్ నిర్మాణానికి రూ.323 కోట్ల తో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయు డు నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం నేషన ల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ ద్వారా కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు ప్రతిపాదన లు పంపినట్టు ఆయన శుక్రవారం సామా జిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్టు చేశారు. గత ఐదేళ్లలోనే సగటున ఏడాదికి 1.23 మీటర్ల వంతున ఇప్పటిదాకా 12 మీటర్ల మేర తీర ప్రాంతం కోతకు గురైందని తెలిపారు. దీంతో తీర ప్రాంత గ్రామాలు, నివాసముంటున్న మత్స్యకారులకు, వారి గృహాలకు భారీ నష్టం జరుగుతోందని వివరించారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని ఎన్నికల సమయంలో కూటమి తరపున హామీ ఇచ్చిన విషయాన్ని అప్పటి ఎన్నికల ప్రచార వీడియోను పోస్ట్ చేసి గుర్తుచేశారు. తీర ప్రాంత ప్రజల ఆశలను ప్రదాని నరేంద్రమోదీ, హోం మంత్రి అమిత్‌షా గుర్తించి ప్రతిపాదనలు ఆమోదిస్తారని పవన్ తెలిపారు. ఆమోదం లభించగానే తక్షణం పనులు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు.

# బీటెక్ విద్యార్థినికి ఉస్మా'నయా' జన్మ!

చేర్పించింది. ఐదు రోజుల తర్వాత ఆమె కోమాలోకి వెళ్లింది. ప్రాణాపాయస్థితిలో ఉన్న బ్లెస్సీని మే 12న కుటుంబసభ్యులు ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. బ్లెస్సీని పరీక్షించిన అక్కడి వైద్యులు, ఆమె కాలేయం పూర్తిగా పాడైపోయిందని గుర్తించారు 48 గంటల్లోగా బ్లెస్సీకి కాలేయ మార్పిడి చేయాలని, లేదంటే ఆమె చనిపోయే ప్రమాదం ఉందని చెప్పారు. కాలేయ దానానికి ఆమె తల్లి, కుటుంబసభ్యులు ముందుకొచ్చినా వారిలో ఎవ్వరి కాలేయం కూడా సరిపోదని తేలింది. బ్లెస్సీ పరిస్థితిని వివరిస్తూ కాలేయదానం కోసం జీవన్‌దాన్ సూపర్ అర్జెంట్ కేటగిరిలో ఉస్మానియా వైద్యులు నమోదు చేశారు. 'జీవన్‌దాన్ సూపర్ అర్జంట్ లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ ఎక్స్‌పర్ట్ టీమ్' వారి అభ్యర్థనను పరిశీలించి. కాలేయం ఇవ్వడానికి ఆమోదం తెలిపింది. అదే సమయంలో ఓ ప్రైవేటు ఆస్పత్రిలో బ్రెయిన్‌డెడ్ అయిన వ్యక్తి కాలేయం బ్లెస్సీ బ్లడ్ గ్రూప్‌తో సరిపోవడంతో జీవన్‌దాన్ దానిని బ్లెస్సీకి కేటాయించింది. ఆమెకు మే 14న డాక్టర్ మధుసూదన్ పర్యవేక్షణలో ఉస్మానియా వైద్య బృందం కాలేయ మార్పిడిని విజయవంతంగా పూర్తి చేసింది. రెండు వారాల తర్వాత బ్లెస్సీ కోలుకోవడంతో ఆస్పత్రి నుంచి ఆమెను ఇంటికి పంపించారు. బ్లెస్సీకి పూర్తి ఉచితంగా లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ చేశామని డాక్టర్ మధుసూదన్ కృతజ్ఞతలు తెలిపారు. బాలికకు పునర్జన్మను ప్రసాదించిన ఉస్మానియా డాక్టర్ల బృందాన్ని దామోదర అభినందించారు.

## టెక్నాలజీతో పన్ను ఆదాయం పెంచండి



జీఎస్టీ చట్టంలోని లోపాలను ఆసరాగా చేసుకుని ప్రభుత్వానికి భారీ స్థాయిలో పన్నులు ఎగ్గొట్టేవారి పట్ల కఠినంగా వ్యవహరించాలని మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశించారు. శుక్రవారం తాడేపల్లిలోని రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ ప్రధాన కార్యాలయంలో ఆ శాఖ జాయింట్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్ల రెవెన్యూ వర్క్‌షాపులో ఆయన మాట్లాడారు. 'నేరస్వభావం ఉన్న వ్యాపారులు కళ్ల ముందే మోసాలకు పాల్పడుతూ ప్రభుత్వానికి పన్ను ఎగ్గొడుతున్నామంటూ సవాల్ విసురుతుంటే.. ఏమీ చేయకుండా ఉండటం మనకు అవమానకర విషయం కాదా? చేతులు కట్టుకుని చూస్తూ మన అసమర్థతను చాటుకుందామా? అని మంత్రి ప్రశ్నించారు. ప్రభుత్వానికి పన్నులు ఎగ్గొడుతూ దర్జాగా అక్రమ వ్యాపారాలు కొనసాగిస్తున్న క్రిమినల్స్‌ను నియంత్రించలేకపోతున్నామని, మనలో ఆ ఉద్దేశం లేకపోవడమే కారణమని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సీనియర్ అధికారుల అనుభవం, అందుబాటులో ఉన్న టెక్నాలజీని ఉపయోగించుకుని ప్రభుత్వానికి తరచూ పన్నులు ఎగ్గొడుతున్న వారిపై చర్యలు చేపట్టాలని కోరారు. రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ అధికారులు పనితీరులో దేశానికే ఆదర్శమని, ఎవరికీ తీసిపోరనే మంచి పేరు ఉందని, దానిని నిలబెట్టుకోవాలని సూచించారు. 'వాణిజ్య పన్నుల శాఖలో వాస్తవిక సమస్యలు ఏంటనేది ఏడాది కాలంగా తెలియడం లేదు. పన్నుల ఆదాయం పెరగకపోవడానికి కారణాలేమిటనేది ఈ శాఖ అధికారులే చెప్పాలి. దక్షిణాది రాష్ట్రాలతో పోల్చుకున్నా పన్నుల వసూళ్లలో ఏపీ వెనకబడుతోంది. పన్నులు చెల్లించకుండా, తప్పుడు ఈ-వే బిల్లులు, స్విట్ బిల్లులతో ఇతర రాష్ట్రాల నుంచి సరుకును అక్రమ రవాణా చేసే వాహనాలను రాష్ట్ర సరిహద్దుల్లోని టోల్‌గేట్ల వద్దనే గుర్తించి అడ్డుకోవాలి. రాష్ట్రంలోకి వచ్చే ప్రతి ఎల్‌ఆర్ కూడా నమోదు కావాల్సిందే. మనం కళ్లు మూసుకుని నిద్రపోతుంటే ఎలా? ముఖ్యమంత్రే ఉదయం లేచిన దగ్గర నుంచి అర్ధరాత్రి వరకు రాష్ట్రం కోసం కష్టపడి పనిచేస్తున్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని మంత్రులుగా మేమూ పని చేస్తున్నాం. మరి ప్రభుత్వ అధికారులుగా మీరెందుకు పనిచేయరు? నా మాటలు కాస్త కటువుగానే అనిపించవచ్చు. జీతాల చెల్లింపులతో పాటు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ ప్రభుత్వాన్ని నడపటం అంత సులువు కాదు. ముఖ్యమంత్రి చేస్తున్న కృషి మిగిలిన శాఖలలో కనిపిస్తోంది. వాణిజ్య పన్నుల శాఖలో మాత్రం కనిపించడం లేదు. క్షేత్రస్థాయి నుంచి ఉన్నతస్థాయి అధికారుల వరకు అందరూ డెడ్‌లైన్లు పెట్టుకుని చిత్తశుద్ధితో పనిచేయాలి. పెండింగ్‌లో ఉన్న పన్ను బకాయిల వసూలుకు ప్రత్యేక యాక్షన్ ప్లాన్‌ను సిద్ధం చేసుకోవాలి. మనం కళ్లు మూసుకుని నిద్రపోతుంటే మన ఏజెన్సీలు చచ్చిపోతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం, ప్రజలు నష్టపోతున్నారు. డేటా ఆధారంగా పన్నులు ఎగ్గొట్టేవారికి మనమేంటో చూపించాలి. అధికారులకు ప్రభుత్వం అండగా ఉంటుంది' అని పయ్యావుల అన్నారు.

# జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోండి

## నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్.

పల్లె వెలుగు నంద్యాల. గ్రామీణ , పట్టణ ప్రాంతాల్లో ఉన్న నిరుద్యోగ యువతీ , యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా నంద్యాలలో జులై 21 వ తేదీ స్థానిక ఆత్మకూరు బస్టాండ్ దగ్గర ఉన్న ఎన్టీఆర్ షాది ఖానా నందు ఉదయం 9 గంటలకు మెగా జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ తెలిపారు . ఈ సందర్భంగా స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు జాబ్ మేళాకు సంబంధించిన పోస్టర్ ను డిస్టిక్ స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రీకాంత్ రెడ్డి , ప్లేస్మెంట్ ఆఫీసర్ సుబ్బన్న , స్కిల్ హబ్ కోఆర్డినేటర్ మస్తాన్ వలి , 36వ వార్డు టిడిపి ఇంచార్జ్ మారుతి , 11 వార్డు టిడిపి ఇంచార్జ్ అఫ్జల్ , టిడిపి నాయకులు ముహమ్మద్ హుస్సేన్ తో కలిసి నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పోస్టర్లను రిలీజ్ చేశారు . ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గ మరియు చుట్టుపక్కల ప్రాంతాల నిరుద్యోగ యువతీ యువకులకు నిర్వహించిన జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు . 11 కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొనబోతున్నాయని , దాదాపు 550 కి పైగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయన్నారు . నిరుద్యోగులు నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదని ప్రతి నెల జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందన్నారు . 20 లక్షల ఉద్యోగాలు ఐదు సంవత్సరాలలో ఇవ్వాలనేదే తెలుగుదేశం పార్టీ ఆశయమన్నారు . ఈ ఆశయానికి అనుగుణంగా మంత్రి నారా లోకేష్ సారథ్యంలో ఖచ్చితంగా



సాధిస్తామని ప్రతి నిరుద్యోగికి ఉద్యోగ అవకాశం కల్పించే బాధ్యత తీసుకుంటామన్నారు. అలాగే నాకు తెలిసిన హైదరాబాద్ కంపెనీస్ కూడా నంద్యాలకు తీసుకుని వచ్చి జాబ్ మేళా నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.

# ఉద్యోగిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం.



## నంద్యాల ముస్లిం జేఏసీ ఆల్ మైనారిటీస్ వెల్ఫేర్ అసోసియేషన్, ఏపీ ,నంద్యాల జిల్లా.

పల్లె వెలుగు నంద్యాల. ఉద్యోగి పై దాడిని నంద్యాల ముస్లిం జేఏసీ ఆల్ మైనార్టీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా నంద్యాల పట్టణంలోని స్థానిక క్రాంతి రేఖా గ్రంధాలయంలో, నంద్యాల ముస్లిం జేఏసీ కన్వీనర్ అబ్దుల్లా రషాది మరియు ఆల్ మేవా ఏపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సలీం, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఎస్. మహమ్మద్ అబులైస్, జమాత్ ఎ ఇస్లామీ అధ్యక్షులు ఎస్ అబ్దుల్ సమద్ లు నిర్వహించిన సంయుక్త సమావేశంలో వారు మాట్లాడుతూ, నంద్యాల జిల్లా చాగలమర్రి ఎంపీడీవో కార్యాలయంలో విధుల్లో ఉన్న డిప్యూటీ ఎంపీడీవో తాహెర్ హుస్సేన్ పై జరిగిన దాడిని నంద్యాల ముస్లిం జేఏసీ,ఆల్ మేవ ఏపీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నాము అన్నారు. చల్లా నాగరాజు అనే స్థానిక టీడీపీ నాయకుడు, కొంతమంది అనుచరులతో కలిసి తాగిన మైకం లో, ప్రభుత్వాధికారిపై, ప్రభుత్వ కార్యాలయంలో తాహిర్ హుస్సేన్ డిప్యూటీ ఎంపీడీవో అనే గజిటెడ్ ఆఫీసర్ పై శారీరకంగా దాడికి పాల్పడడం అమానుషమైన చర్య అన్నారు. ఇతను ఇదివరకే ఇద్దరు అధికారులపై ఇలాగే దౌర్జన్యం చేశాడని తెలుస్తున్నది, అతనిపై ఆనాడే చర్యలు తీసుకుని ఉండి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు అన్నారు. ఇతను పొలిటికల్ గా తాను ఎదగడానికి ఈ పంథా ఎంచుకున్నట్లు అర్థమవుతుందని తెలిపారు. ఒక ప్రభుత్వాధికారి విధుల్లో ఉండగా ఆయనపై దాడి జరగడం అనేది కేవలం వ్యక్తిగత దాడి మాత్రమే కాకుండా రాజ్యాంగంపై దాడి అని మేము భావిస్తున్నాం అన్నారు. ఇటువంటి చర్యలు ప్రజాస్వామ్య వ్యవస్థను, అధికారుల స్వతంత్రతను నిర్వీర్యం చేసే ప్రమాదకర ప్రవర్తన అని అన్నారు. మేము జిల్లా ఎస్పీ ని విజ్ఞప్తి చేస్తూ, ఈ దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అధికారుల భద్రతకు తగిన ఏర్పాట్లు చేయాలని కోరుతున్నాము అని తెలిపారు. ఇలాంటి దాడులను సామాజికంగా, న్యాయపరంగా ప్రోత్సహించకుండా, పాలకులు కూడా వీరికి వ్యతిరేకంగా స్పందించాలని, ఇటువంటి వారిని తమ అనుచరులుగా పెట్టుకోవడం వారికే హాని కలిగిస్తుందని అభిప్రాయపడ్డారు. తాహెర్ హుస్సేన్ కి మేము మద్దతుగా నిలుస్తున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్సాఫ్ బాబా ఫక్రుద్దీన్, ఎస్ డి పి ఐ మజీద్ ఖాన్, కోశాధికారి ఎస్పీ బాష, కో కన్వీనర్ మస్తాన్, ఆల్ మెవ మహమ్మద్ గౌస్, మిల్లీ కౌన్సిల్ అడ్వకేట్ అసదుల్లా, ఏఐఎంఐఎం సమీర్, నూర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# గిరి పుత్రుల దరికి కలెక్టర్





## నెమళ్లకు కుంట గూడెం దత్తత

## మళ్లీ వస్తా! సహపంక్తి భోజనం చేస్తా!

బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 18 : గిరిజన పుత్రులు... అంటే కొండల్లో ఆకులు అలములు ఏరుకుంటూ కందమూలాలు తింటూ పొద్దుగూగితే ఆడ మగ అన్న తేడా లేకుండా నిత్యం నాటుసార మత్తులో తూగే వారు అడవి తల్లి బిడ్డలు.. ప్రభుత్వాలు వీరికి ఎంత చేసినా వీరి ధోరణిలో మార్పు అనేది రాదు. వీళ్ళ బతుకులు ఇంతే అంటూ అధికారులు సైతం పెదవి విరుస్తుంటారు. అయితే వీరి జీవన విధానంలో మార్పు తీసుకోవాలని జిల్లాకు చెందిన ఓ అధికారి నిర్ణయం తీసుకున్నారు. ఆవిడే! మన నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గలియా. అనుకున్నది తడువుగా బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న గాలి చెన్నయ్య పాలెం గ్రామానికి సమీపంలో ఉన్న నెమళ్ల కుంట చెంచుగూడెంకు శుక్రవారం 10 గంటల సమయానికి చేరుకున్నారు. తాను ఒక జిల్లా కలెక్టర్ అన్న మాట మరిచిపోయి అందరితో సమానంగా పాఠశాల ఆవరణంలో అందరితోపాటు కింద కూర్చున్నారు. ఈ సందర్భంగా చెంచు కుటుంబాలకు చెందిన మహిళలతో ముచ్చటించారు. వారి జీవన స్థితిగతులను గురించి విచారించారు. నెమళ్ల కుంట గూడెం ను తాను దత్తత తీసుకుంటున్నట్లుగా కలెక్టర్ ప్రకటించారు. కలెక్టర్ చెంచుగూడెంకు చేరుకోకముందు స్థానిక ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తో మాట్లాడారు. చెంచుగూడెంకు రావాల్సిందిగా ఎమ్మెల్యేను కలెక్టర్ ఆహ్వానించారు. అయితే ఇతరత్రా కారణాలతో తనకు బదులుగా కర్నూలు కడప కాలువ చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డిని ఇక్కడికి పంపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గూడెంలో చెంచులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించేందుకు ప్రత్యేకంగా ఒక టీమును పంపడం జరుగుతుందని అన్నారు. చెంచుగూడెం లో ఏది కావాలన్నా అన్నిటికీ మంజూరు చేయించడం జరుగుతుందని కలెక్టర్ చెప్పారు. ముందుగా మీరు నాటు సారు అంతా మానుకోవాలి. దానికి బానిసై మీ జీవితాలను నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను కలెక్టర్ ముందు ఏకరువు పెట్టారు. జలజీవన్ పథకం కింద పైపులైను శాంక్షన్ అయిందని అయినప్పటికీ ఓవర్ రెడ్ ట్యాంక్ ను నిర్మించాలని కోరారు. గూడెంలో అంగన్వాడి సెంటర్లను ఏర్పాటు చేయాలని కోరారు. దేవాలయం ఒకటి పాటుపడిపోయిందని దానికి మరమ్మతులు చేయించి పునరుద్ధరించాలని కోరారు. తమకు పొలాలు ఉన్నప్పటికీ ఆన్లైన్ లో నమోదు కాలేదని వాటిని నమోదు చేయించి పట్టాలు ఇప్పించాలని కోరారు. గాలి చెన్నయ్యపాలెం గ్రామం నుండి నారాయణపురం గ్రామంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లాలంటే ఇబ్బందిగా ఉందని మార్గమధ్యంలో వంతెనను నిర్మించాలని జి సీ పాలెం గ్రామ ఉపసర్పంచ్ లింగారెడ్డి కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు స్టాఫ్ నర్సులు ఒక ఫార్మసిస్టు పోస్టు చాలా కాలం నుండి భర్తీ కాలేదన్న విషయాన్ని కూడా కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఈ విషయాన్ని తాను పరిశీలిస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. సంత జూటూరు నుండి లింగాపురం వరకు ఉన్న మూడు కిలోమీటర్ల రోడ్డు దారుణంగా ఉందని కలెక్టర్ ఈ విషయంలో జోక్యం చేసుకొని రోడ్డు మరమ్మతులకు నిధులు మంజూరు చేయించాలని కర్నూలు కడప కాల్వ చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి కలెక్టర్ కోరారు. రోడ్డు మరమ్మత్తులు చేసే విషయాన్ని కూడా తాను పరిశీలించి మరమ్మతులు చేయిస్తానని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా 45 మంది చెంచుల బంగారు కుటుంబాలకు నంద్యాల జిల్లా రెడ్ క్రాస్, ఐటిడిఏ, తరఫున వంట సామాన్లు బెడ్ షీట్లు టాలిన్ పట్టాలను కలెక్టర్ పంపిణీ చేశారు. గిరిజనుల ఇళ్లను కలెక్టర్ పరిశీలించారు. అంతకుముందు పి ఫోర్ లో భాగంగా సర్పంచి కంచర్ల శోభారాణి అధ్యక్షతన జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. గూడేనికి తాను మళ్ళీ వస్తానని చెంచు కుటుంబాలతో అందరితో కలిసి తాను సహ పంక్తి భోజనం చేస్తానని కలెక్టర్ గిరిజనులతో పేర్కొన్నారు. సమావేశంలో తాసిల్దార్ పద్మావతమ్మ, ఇన్చార్జి ఎంపీడీవో రామకృష్ణ వేణి, పంచాయతీ రాజ్ ఏ ఈ వెంకటరాముడు, ఏపీవో వసుధ,అంగన్వాడి సూపర్వైజర్ రమాదేవి, నారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సమీరా తోపాటు కర్నూలు కడప కాల్వ చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు కంచర్ల సురేష్ రెడ్డి, తెలుగు గంగ డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ కంచర్ల మనోహర్ చౌదరి, రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షుడు దస్తగిరి పర్ల, హలీమా బి, జిల్లా ట్రెజరర్ నాగేశ్వరరావు, రెడ్ క్రాస్ సభ్యులు షరీఫ్, పరశురాం, అల్తాఫ్ ఇమ్రాన్ భాష, నారాయణ శ్రీనివాసులు, భరత్, నరసింహులు, మోహన్, వెంకటేశ్వర్లు, జావిద్ భాష ఉస్మాన్ భాష తదితరులు పాల్గొన్నారు



## వైయస్సార్సీపి రాష్ట్ర బీసీ సెల్ జాయింట్ సెక్రెటరీగా పుల్లయ్య యాదవ్.



మహానంది, పల్లె వెలుగు మహానంది మండలం గోపవరం గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు పుల్లయ్య యాదవ్ రాష్ట్ర బీసీ సెల్ జాయింట్ సెక్రటరీగా ఎన్నికయ్యారు.పార్టీ తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా పదవి అప్పజెప్పినందుకు వైయస్సార్సీపి పార్టీ బలోపేతం చేయడానికి కృషి చేస్తానన్నారు. తన నియమకానికి సహకరించిన శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి, సమన్వయకర్త భువనేశ్వర్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

## కడపలో ఆగష్టు 24న బ్రాహ్మణ సమ్మేళనం మరియు వివాహ పరిచయ వేదిక ....

### నంద్యాల జిల్లా బ్రాహ్మణ చైతన్య వేదిక అధ్యక్షుడు కె.పి.వి.సుబ్బారావు..



నంద్యాల,జూలై18, పల్లె వెలుగు,బ్రాహ్మణ చైతన్య వేదిక ఆధ్వర్యంలో ఆగష్టు 24వ తేదీన కడప లో బ్రాహ్మణ సమ్మేళనం మరియు వివాహ పరిచయ వేదికను బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్రనాయకులు పి వి ఎస్ వి ప్రసాదరావు, సూగురు రఘునాథరావు గార్ల ఆధ్వర్యంలో నిర్వహించ నున్నట్లు బ్రాహ్మణ చైతన్య వేదిక నంద్యాల జిల్లా అధ్యక్షులు కె.పి.వి. సుబ్బారావుతెలిపారు. ఆయన శుక్రవారం మీడియాతోమాట్లాడుతూ,కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బ్రాహ్మణలకు జరిగిన లబ్ది మరియు పెండింగ్ లో వున్న సమస్య లపై సమావేశం లో చర్చించడం జరుగుతుందని తెలిపారు. సమకాలిక సమస్యలపై చర్చించి ప్రభుత్వం దృష్టి కి తీసుకుపోవడం జరుగును. బ్రాహ్మణ సమస్య లపై చర్చ తర్వాత లిబ్రాహ్మణ వివాహ పరిచయ వేదిక నిర్వహించడం జరుగుతుందని, బ్రాహ్మణ తల్లి తండ్రులు వారి పెళ్లి కాని పిల్లల వివరాలను ఆగష్టు 20వ తేదీలోగా ఈ కింద తెలిపిన ఫోన్ నంబర్స్ కు వాట్సాప్ ద్వారా 9948664728 ... 9985620758 పంపాలని, ఇతర వివరాలకు ఈ ఫోన్స్ లో సంప్రదించాలని, ఈ వివాహ పరిచయ వేదికకు వచ్చేవారు ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదనిఎటువంటి రుసుము స్వీకరించబడదు అని తెలిపారు.కావున బ్రాహ్మణ బంధువులందరూ ఈ సేవా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.

## కృష్ణా నది యాజమాన్య బోర్డు కార్యాలయం కర్నూలులో ఏర్పాటుకు కృషి చేయాల్సిన బాధ్యత రాయలసీమ ప్రజాప్రతినిధులదే !



నంద్యాల ప్రతినిధి. జూలై 18 . పల్లె వెలుగు, :తమ పార్టీకి గతంలో ఎప్పుడూ లేనంత అత్యధిక మెజార్టీ రాయలసీమ సమాజం ఇచ్చిందనీ..గతంలో ఈ ప్రాంతానికి జరిగిన అన్యాయాన్ని సరి చేసి, రాయలసీమను రతనాలసీమగా మార్చి ప్రజల రుణం తీర్చుకుంటానని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించడాన్ని రాయలసీమ సాగునీటి సాధన సమితి స్వాగతిస్తోందనీ, ముఖ్యమంత్రి ఆశయ సాధన దిశగా ఇక్కడి ప్రజల జీవనాన్ని అభివృద్ధి దిశగా నడిపే ప్రయత్నంలో రాయలసీమ ప్రజాప్రతినిధులు కార్యాచరణ రూపొందించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోవాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి ప్రజా ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు.శుక్రవారం నంద్యాల సమితి కార్యాలయంలో బొజ్జా దశరథరామిరెడ్డి ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసారు.హంద్రీనీవాకు నీటి విడుదల చేసే సందర్భంగా ముఖ్యమంత్రి ప్రస్తావించిన పలు కీలక అంశాలలో ప్రధానంగా రాయలసీమలో ప్రతి ఎకరాకు నీళ్లు ఇస్తాం..రాయలసీమను రతనాల సీమగా మారుస్తాం..యువగళం పాదయాత్ర సందర్భంగా లోకేష్ బాబు గారు ప్రకటించిన రాయలసీమ డిక్లరేషన్ అమలు చేస్తాం..రాయలసీమలో ఎక్కువ ఆయకట్టుకు సాగునీరు అందించడానికి అధికారుల, ప్రజాప్రతినిధుల నుండి సూచనలను ఆహ్వానించారనీ..దీనిని రాయలసీమ ప్రజాప్రతినిధులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.రాయలసీమలో 90 లక్షల ఎకరాల వ్యవసాయ యోగ్యమైన భూమిలో సుమారుగా 21 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు అందించడానికి చట్టపరమైన అనుమతులతో ప్రాజెక్టులు ఉన్నప్పటికీ, వీటి నుండి కేవలం 8 లక్షల ఎకరాల ఆయకట్టుకు మాత్రమే నీరు లభిస్తోందని తెలిపారు. అంటే రాయలసీమలోని వ్యవసాయ యోగ్యమైన భూమిలో కేవలం 8.8% భూభాగానికి మాత్రమే సాగునీరు లభిస్తుంది. అత్యంత తక్కువ వర్షపాతం కలిగిన రాయలసీమలో కనీసం 30 శాతం వ్యవసాయ యోగ్యమైన భూమికి నీరు లభిస్తే ఈ ప్రాంతం కొంత ఊపిరి తీసుకునే అవకాశం ఉంటుంది. ముఖ్యమంత్రి గారి ఆశయం ప్రకారం ప్రతి ఎకరాకు నీరు అందించే దిశగా ముందుగా నిర్మించిన ప్రాజెక్టుల ద్వారా పూర్తిగా నీటి హక్కులను వినియోగించుకోవాల్సిన అవసరం ఉంది. ఈ ప్రాజెక్టుల ద్వారా పూర్తి నీటి హక్కును వినియోగించుకుంటే సుమారు రాయలసీమలోని వ్యవసాయ యోగ్యమైన భూమిలో 23 శాతం భాగానికి సాగునీరు వినియోగించుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు.శ్రీశైలం ప్రాజెక్టు కృష్ణా జలాల నిర్వహణకు అత్యంత కీలకం.. రాజ్యాంగము, రాష్ట్ర విభజన చట్టం ప్రకారం శ్రీశైలం ప్రాజెక్టు విధివిధానాలను తూచా తప్పకుండా పాటించాల్సిన అవసరం ఉంది. ఈ విధానాలను అమలు పరచక విద్యుత్ ఉత్పత్తి పేరుతో నీటిని దిగువకు తరలించి వెనుకబడిన రాయలసీమ, మహబూబ్ నగర్ జిల్లాలకు తీవ్రమైన సాగునీటి ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిపారు. ఇలాంటి ఇబ్బందులు రూపుమాపడానికి రెండు తెలుగు రాష్ట్రాల మధ్య రాజ్యాంగబద్ధంగా పొందిన సాగునీటి హక్కులను పరిరక్షించడానికి కృష్ణానది యాజమాన్య బోర్డును రాష్ట్ర విభజన చట్టం ఏర్పాటు చేసింది. అటువంటి కృష్ణానది యాజమాన్య బోర్డు కార్యాలయం కృష్ణా జలాల నిర్వహణకు అత్యంత కీలకమైన కర్నూలు జిల్లాలో ఏర్పాటు జరగాలి. విజయవాడ కేంద్రంగా జరిగిన అఖిల పక్ష సమావేశం కూడా కృష్ణానది యాజమాన్య బోర్డు కార్యాలయం కర్నూలులో ఏర్పాటు చేయాలని తీర్మానం చేసిన విషయాన్ని బొజ్జా ఈ సందర్భంగా గుర్తు చేశారు. కృష్ణానది యాజమాన్య బోర్డు కార్యాలయం కర్నూలులో ఏర్పాటు చేసేలాగా రాయలసీమ ప్రజాప్రతినిధులు ముఖ్యమంత్రి ని ఒప్పించి, వారు ఆశించిన రాయలసీమ సాగునీటి హక్కుల పరిరక్షణకు తొలి అడుగు వేయాలని బొజ్జా విజ్ఞప్తి చేసారు. రాయలసీమ సాగునీటి రంగ అభివృ ద్ధికి ప్రత్యేక ఇరిగేషన్ కమిషన్ ఏర్పాటుకు కూడా ప్రజాప్రతినిధులు కృషిచేయాలని, ఇందులో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయడానికి, ప్రాజెక్టుల నిర్వహణకు, చెరువుల అభివృద్ధికి, పర్యావరణ పరిరక్షణతో పెన్నా నది పునరుజ్జీవనకి మరియు ఆయకట్టు స్థిరీకరణకు కమాండ్ ఏరియా డెవలప్మెంట్ లు చేపట్టడానికి ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేయాలని బొజ్జా కోరారు.

## బండి ఆత్మకూరులో ఫ్రైడే డ్రై డే



బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 18 : బండి ఆత్మకూరులో శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఆశ వర్కర్ల ఆధ్వర్యంలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. సీజనల్ వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకొని ఆరోగ్య పరిస్థితి ఎలా అభివృద్ధి చేసుకోవాలి అనే విషయాలపై గ్రామాలలో ప్రజలకు తెలిపారు. చుట్టూ ఉన్న పరిసరాలు పరిశుభ్రంగా వ్యక్తిగతంగా చూసుకోవాలని పనికిరాని పాత టైర్లు వాడిపడేసిన కాళీ కొబ్బరి బోండాలలో మీరు నిలువ ఉన్న వాటిని తొలగించాలని మనకు వాడుక లేని పూల తొట్లలో నీటిని తొలగించాలని అలాగే నీటి నిలువలు ఉండకుండా చూసుకోవాలని అన్నారు. నిలిచిన మురికినీటి కాలువల వలన ప్రజల ఆరోగ్య పరిస్థితి దెబ్బ తింటుందని అలాగే పరిసరాలు పరిశుద్ధమవుతాయని ప్రజలకు వివరించారు. ఏపీ మోడల్ పాఠశాలకు వెళ్లి సీజనల్ వ్యాధులు గురించి డెంగ్యూ వ్యతిరేక మాసం సందర్భంగా స్కూల్ పిల్లలకు డెంగు మలేరియా జ్వరాల గురించి తెలియపరిచారు. మన ఆరోగ్యం మన చేతల్లో ఉంది కాబట్టి ప్రతి విద్యార్థి తమ వంతు తాముగా మీ ఇంటి పరిసరాల్లో ఇరుగు పొరుగు వారికి కూడా సీజనల్ వ్యాధుల గురించి తెలియపరచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త చక్రవర్తి, ఏఎన్ఎం పుష్పలత, ఎంఎల్ హెచ్ ఓ బాల సుబ్బమ్మ, ఆశ వర్కర్లు నాగలక్ష్మి, అరుణ, లక్ష్మీలు పాల్గొన్నారు.

# పేదరికాన్ని రూపుమాపేందుకే పి4





## -మంత్రి ఎన్ఎండి ఫరూక్

నంద్యాల ప్రతినిధి. జూలై 18 . పల్లె వెలుగు ):రాష్ట్రంలోని పేదరికాన్ని రూపు మాపడమే లక్ష్యంగా, స్వర్ణ ఆంధ్ర ఏ 2047 విజన్‌ప్లాన్‌లో భాగంగా ప్రభుత్వం పి4 విధానాన్ని రూపొందించిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎన్టీఆర్ షాది ఖానా నందు జరిగిన మార్గదర్శుల అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ఇప్పటికే బంగారు కుటుంబాలను ప్రాథమికంగా సర్వే ద్వారా గుర్తించడం జరిగిందన్నారు. అందుకు సంబంధించి తుది జాబితాను త్వరలోనే తెలియజేస్తామన్నారు.స్వర్ణాంధ్ర జీరో ప్రావర్టీ - పి 4 (పబ్లిక్, ప్రైవేట్ , పీపుల్స్ , పార్ట్ నర్ షిప్) ద్వారా ఎంపిక చేసిన బంగారు కుటుంబాల జాబితాను మరోసారి పునః పరిశీలన చేసి, మార్పులు చేర్పులతో తుది జాబితాను తయారు చేయనున్నట్లు తెలిపారు. ఆగస్టు నాటికి తుది జాబితాలో ఉన్న బంగారు కుటుంబాలను మార్గదర్శకులు దత్తత తీసుకునేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందన్నారు. మార్గదర్శుల సహాయ సహకారాలతో బంగారు కుటుంబాలను కూడా ఉన్నత స్థానానికి తీసుకుని రావడానికి కార్యాచరణ ప్రణాళికలు తయారు చేస్తున్నామన్నారు. బంగారు కుటుంబాలను ఆర్థికంగానే కాకుండా చదువు, వైద్యం, ఇతర మౌలిక సదుపాయాల పరంగా అభివృద్ధి చేసేందుకు మార్గదర్శులు తోడ్పాటును అందిస్తారని తెలిపారు. కార్యక్రమాన్ని ప్రజలలోకి విస్తృతంగా తీసుకుని వెళ్లి రూట్స్, యాప్ ద్వారా వివరాలను సేకరించి దిగ్విజయం చేయాలని మంత్రి ఫరూక్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శేషన్న, అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాసు , పిఫోర్ సభ్యులు చాబోలు ఇలియాస్, పబ్బతి వేణు , నంద్యాల, గోస్పాడు ఎంపీడీవోలు, నంద్యాల ఎమ్మార్వో, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బసాపురంలో లాల్సా వలి స్వామి జియారత్ వేడుకలు..



మహానంది, పల్లె వెలుగు మహానంది మండలం బసాపురం గ్రామంలో లాల్సా వలి స్వామి జియారత్ వేడుకలు శుక్రవారం ముగిశాయి. మొహరం పండుగ ముగిసిన 11 రోజులకు లాల్సా వలి స్వామి జార్తుల వేడుకలు జరుపుకోవడం ఆనవాయితీ వస్తుంది. గురువారం రాత్రి కమిటీ సభ్యులు,గ్రామ పెద్దల ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.పీర్ల చావిడి కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మౌలాలి స్వామి పీరుకు దట్టీలు, పూల సూచికలు, గొడుగులు, ప్రత్యేకంగా అలంకరించారు. రాత్రి నుండి ఉదయం వరకు భక్తులు స్వామివారికి పూల సూచికలు, కానుకలు సమర్పించి భక్తిశ్రద్ధలతో ఫతేహాలు నిర్వహించుకున్నారు. లాల్సా వలి స్వామి పీరు ఊరేగింపులో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని,చక్కెర, టెంకాయలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మహానంది ఎస్సై ఎన్. రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# హాలో విద్యార్థి చలో విజయవాడ.

### విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 25 తేదీన ధర్నా చౌక్ లో మహాధర్నను జయప్రదం చేయండి. పి డి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ ఎం డి.రఫీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.కిరణ్ కుమార్.



పల్లె వెలుగు నంద్యాల రూరల్. రాష్ట్ర వ్యాప్తంగా కేజీ నుంచి పీజీ వరకు విద్యారంగంలో సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జూలై 25 న విజయవాడలో ధర్నా చౌక్ జరగబోయే మహాధర్నా జయప్రదం చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్యూ) రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ ఎం డి.రఫీ, ప్రధాన కార్యదర్శులు కిరణ్ కుమార్ తెలిపారు. విజయవాడ శుక్రవారం గాంధీ నగర్ లో ఉన్న పిడిఎస్యు కార్యాలయంలో 25 తేదీన మహాధర్నా వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కాలం పూర్తయిందని, కానీ విద్యా రంగ సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయి. రాష్ట్రంలో పాఠశాల విలీన ప్రక్రియ వలన వేలాది పాఠశాలలు మూతపడుతున్నాయని తెలియజేశారు. విద్యారంగాన్ని కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్యూ) రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ ఎం డి.రఫీ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్ అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అయినా విద్యారంగ సమస్యల పరిష్కారానికి పూనుకోలేదని, విద్యారంగంలో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కార్పొరేటు ప్రైవేటు విద్యాసంస్థల్లో వివిధ రకాల పేర్లతో జరుగుతున్న ఫీజుల దోపిడీ అరికట్టాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పి.డి.ఎస్.యు) డిమాండ్ చేశారు.కార్పొరేట్ మరియు ప్రైవేట్ విద్యాసంస్థల వారు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అనేక రకాల పేర్లతో విచ్చలవిడిగా ఫీజులు వసూళ్లు చేస్తున్నారని ఆరోపించారు. కార్పొరేట్ ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి పుస్తకాలు, యూనిఫారం,స్పెషల్ ఫీజు పేర్లతో వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారని అన్నారు.విద్యార్థులకు రూ.6,400 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, అదనపు బకాయి పడిపోయింది అని తెలియజేశారు. జీవో 77 వల్ల పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు కేజీ నుంచి పీజీ వరకు విద్యకు దూరము అవుతున్నారని తెలియజేశారు . 2024-25లో తల్లికి వందనం పథకం అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2.50 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు . నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి 3000 రూపాయలు తక్షణమే అమలు చేయాలి డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టల్లో ఖాళీగా ఉన్న వార్డెన్,కుక్, కమాటి, వాచ్మెన్ పోస్టులను భర్తీ చేయాలని వారు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న హాస్టల్ విద్యార్థుల మెస్, కాస్మోటిక్ చార్జీలు పెరగకపోవడం వంటి సమస్యల పరిష్కారానికి జూలై 25న విజయవాడలో నిర్వహించే మహాధర్నాను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు భాను, రాష్ట్ర కోశాధికారి రూప శంకర్, రాష్ట్ర నాయకులు నాగరాజు,శ్రీను,షాహీద్,నవీన్, దినేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాంత అభివృద్ధిపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిను కలిసిన కాకర్ల శాంతి కుమార్



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గంలోని మల్యాల పంప్ హౌస్ నుండి హంద్రీ-నీవా కాలువకు శ్రీశైలం ప్రాజెక్టు నీటిని విడుదల చేయడం సందర్భంగా, కర్నూలు జిల్లా ఓర్వకల్ విమానాశ్రయానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి " నారా చంద్రబాబు నాయుడు ను మర్యాదపూర్వకంగా కలిసిన కాకర్ల శాంతి కుమార్ , కర్నూలు జిల్లా టీడీపీ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడు మరియు మాజీ డివిఎంసీ సభ్యులు. ఈ సందర్భంగా దేవనకొండ మండల అభివృద్ధికి సంబంధించి పలు కీలక సమస్యలపై గౌరవ ముఖ్యమంత్రి దృష్టిని ఆకర్షించి, తగిన చర్యలు తీసుకోవాలని వినతి అందజేశారు. దేవనకొండ మండలం అనేక దశాబ్దాలుగా వెనుకబాటుగా కొనసాగుతున్న నేపథ్యంలో, మండల ప్రజలకు మేలు కలిగించే అభివృద్ధి అవసరాన్ని వివరించారు.

**వినతి చేసిన ప్రధాన అంశాలు:** 1. క్రీడా మైదానం ఏర్పాటు 2. ప్రస్తుత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని %జశీఎఎబఅఫ్ఎ ఎముశ్రీష్ట్ర జవత్తీవ (జఎజ%)గా అభివృద్ధి చేయడం 3. వ్యవసాయ మార్కెట్ లేదా మినీ రైతు సేవ కేంద్రం ఏర్పాటు 4. సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటు గౌరవ ముఖ్యమంత్రి పై సమస్యలన్నింటినీ గమనించి, వీటిని పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

# టీబీ ముక్త్ అభియాన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించిన డా.మిథున్ రెడ్డి



సి బెళగల్ పల్లెవెలుగు జూలై 18 టిబి ముక్త్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా క్షయ (టిబి) వ్యాధి నీ నియంత్రించేందుకు ప్రతి గ్రామ పంచాయతీ లలో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు సి బెళగల్ పీహెచ్ సి డాక్టర్ మిథున్ కుమార్ రెడ్డి మరియు డివిజన్ టిబి సూపెర్వైసర్ నాగ మహేంద్ర తెలిపారు, శుక్రవారం ఎనగండ్ల గ్రామంలో 104 వాహనం వద్ద 60సం పైన వారికి, బీపీ,సుగర్, ఆయాసం,దగ్గు లక్షణాలు ఉన్న వారికి గళ్ళ పరీక్షలు చేసి వ్యాధి నిర్ధారణ అయితే ఆరు(6) నెలల పాటు ఉచితంగా మందులు పంపిణీ చేసి పోషకాహారం కోసం ప్రభుత్వం నెలకు 1000 చొప్పున చెల్లిస్తుందన్నారు ,ఇది అంటువ్యాధి అయిన తగుజగ్రతలు తీసుకుంటే 6నెల్లలోపు వ్యాధి నీ పూర్తిగా నయం చేయవచ్చు కార్యక్రమంలో డా . మిథున్ కుమార్ రెడ్డి టీబీ సూపెర్వైసర్ నాగ మహేంద్ర, ఎంఎల్ హెచ్ పి చిన్నయ్య ఏఎన్ఎం జయమ్మ మరియు ఆశలు పాల్గొన్నారు

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న వారిపై కేసులు నమోదు చేయండి






## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో అక్రమంగా ఇసుక తరలిస్తున్న వారిపై కేసులు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.. శుక్రవారం కలెక్టరేట్ లోని క్యాంప్ కార్యాలయంలో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇసుక రీచ్ ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇసుక రవాణాను పటిష్టంగా పర్యవేక్షణ చేయాలని రెవెన్యూ, పోలీస్ అధికారులను ఆదేశించారు... హంద్రీ, తుంగభద్ర ఇసుక రీచ్ ల వద్ద అక్రమ ఇసుక రవాణా కు సంబంధించి పత్రిక లలో ప్రతికూల వార్తలు వస్తున్నాయని, రెవెన్యూ, పోలీస్ అధికారులు తనిఖీ చేస్తున్నారా, లేదా అని కలెక్టర్ రెవెన్యూ, పోలీస్ అధికారులను ఆరా తీశారు.. అక్రమ ఇసుక రవాణా పై వస్తున్న వార్తలపై వెంటనే స్పందించి పోలీస్, రెవెన్యూ, మైనింగ్ అధికారులు వెళ్లి తనిఖీ చేసి కేసులు పెట్టి వాహనాలను సీజ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. అక్రమంగా ఇసుక తరలిస్తున్నప్పటికీ విఆర్ఓ లు సమాచారం ఇవ్వకుండా ఉన్నట్లయితే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.. ఇప్పటి వరకు అక్రమ ఇసుక రవాణా కు సంబంధించి తీసుకున్న చర్యలపై నివేదికలు పంపాలని కలెక్టర్ ఆదోని సబ్ కలెక్టర్, కర్నూలు, పత్తికొండ ఆర్డీఓ లను ఆదేశించారు.. సమావేశంలో డిఆర్ఓ సి.వెంకటనారాయణమ్మ, కర్నూలు టౌన్ డి.ఎస్.పి బాబు ప్రసాద్, ఆర్టీవో భరత్, మైనింగ్ అధికారి రవి చంద్, భూగర్భ జలాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈ ఈ కిషోర్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ నాగేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు..

# వైఎస్ఆర్‌సీపీ హామీల అమలుపై ప్రశ్నలు

పోరుమామిళ్ల, జూలై 18 పల్లెవెలుగు చిత్త ఫంక్షన్ హాల్‌లో వైఎస్ఆర్‌సీపీ మండల విస్తృత స్థాయి సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో రీకాల్ మానిఫెస్టో అంశాలను గుర్తు చేస్తూ, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలుకాలేదని నాయకులు పేర్కొన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా కడప జిల్లా వైఎస్ఆర్‌సీపీ అధ్యక్షుడు పి.రవీంద్రనాథ్ రెడ్డి, ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే సుధమ్మ, రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్య రెడ్డి హాజరయ్యారు. సభ ప్రారంభానికి ముందు డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

**చంద్రబాబు హామీలపై ప్రశ్నలు**

**నాయకులు మాట్లాడుతూ** "ఎన్నికల ముందు హామీ ఇచ్చిన పథకాలు ఎందుకు అమలుకాలేదో ప్రభుత్వం ప్రజలకు వివరణ ఇవ్వాలి" అని అన్నారు. రైతులకు ఆర్థిక సహాయం, నిరుద్యోగ భృతి, మహిళలకు బసరహిత సేవలు, పింఛన్లు వంటి పథకాలపై అనేక సందేహాలు నెలకొన్నాయని చెప్పారు.

**వైఎస్ఆర్‌సీపీ పాలనలో పారదర్శకత** "జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం లబ్దిదారులకు మేలు చేకూర్చే విధంగా ప్రతి పథకాన్ని పారదర్శకంగా అమలు చేసింది. ప్రతి గ్రామ సచివాలయం వద్ద లబ్దిదారుల వివరాలు బోర్డుల రూపంలో ప్రజలకు అందుబాటులో ఉంచారు" అని పేర్కొన్నారు.

**కార్యకర్తలకు పిలుపు** 'ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను వివరించాలి. గత పాలనలో నెరవేరని హామీలను గుర్తు చేయాలి" అని నాయకులు పిలుపునిచ్చారు. ముఖ్యంగా పాల్గొన్నవారు ఈ సమావేశంలో మాజీ పంచాయతీరాజ్ సలహాదారు నాగార్జున రెడ్డి, మండల అధ్యక్షుడు సిఎం భాష, జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపీపీ రాజశేఖర్, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, పార్టీ జిల్లా మహిళా విభాగ ఉపాధ్యక్షురాలు ఈశ్వరమ్మ, సింగల్ విండో చైర్మన్ వెంగల్ రెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షుడు పొదిలి మస్తాన్ మనీ, మాజీ చైర్మన్ పులి సునీల్ కుమార్, స్టేట్ యువజన విభాగ ఉపాధ్యక్షుడు షఫీ పాల్గొన్నారు.



# సుపరిపాలనలో తొలి అడుగు 20 వార్డులో పర్యటించిన ఎన్ ఎం డి ఫయాజ్ .



పల్లె వెలుగు నంద్యాల. నంద్యాల పట్టణం 20వ వార్డు లో సుపరిపాలనలో తొలి అడుగు డే 18 కార్యక్రమంలో ఎన్ ఎం డి ఫయాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికి డోర్ టు డోర్ వెళ్లి తెలుగుదేశం ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురించి ఆరా తీసి ఎవరికి ఎటువంటి సమస్యలు ఉన్న మాకు తెలియజేయండి సచివాలయ సిబ్బందితో వెంటనే పరిష్కారం మీకు అందుతుందని వార్డు ప్రజలకు ఆయన భరోసాన్ని ఇచ్చారు . అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరి కి ఎంతగానో లబ్ధి చేకూరుస్తున్నాయని వచ్చే రోజులలో మరిన్ని పథకాలకు శ్రీకారం చుట్ట బోతున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు.

అనంతరం ఈ కార్యక్రమంలో వార్డు ఇన్చార్జ్ సుంకన్న. శివశంకర్ గౌడ్, లక్ష్మీదేవి, రాయల్ , సురేష్ లక్ష్మయ్య, అజయ్ , సుధీర్ , మౌలాలి, శ్రీకాంత్, జనార్ధన్, ఉప్పరి ,సురేష్ , కామినేని, మల్లీ ,గోవిందు నాయుడు, మంజుల, సుబ్బరాయుడు , బుగ్గ రాముడు, రవి తదితరులు తెలుగుదేశం ముఖ్య నాయకులు వార్డు ప్రజలు పాల్గొన్నారు.



# ప్రగతి పనులను వేగవంతం పూర్తి చేయాలి







**పాణ్యం నియోజకవర్గ శాసనసభ్యురాలు గౌరు చరితరెడ్డి**

**రూ.2.30 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో . నగరంలో ప్రగతి పనులను వేగవంతం చేయాలని, నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని పాణ్యం నియోజకవర్గ శాసనసభ్యురాలు గౌరు చరితరెడ్డి అన్నారు. శుక్రవారం కల్లూరు అర్బన్ పరిధిలో 6 వార్డుల్లో రూ.2.30 కోట్ల విలువ గల అభివృద్ధి పనులకు కమిషనర్ పి.విశ్వనాథ్‌తో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఎన్‌క్యాప్ నిధులతో 32, 35వ వార్డుల పరిధిలో చెన్నమ్మ సర్కిల్ నుండి ఏపిఐఐసి కార్యాలయం వరకు రూ.90 లక్షలతో రహదారి విస్తరణ, 36వ వార్డు వై.జంక్షన్ నుండి పెద్దపాడు వరకు రూ.25 లక్షలతో డివైడర్లలో పచ్చదనం పెంపు పనులకు, అలాగే సాధారణ నిధులతో 30వ వార్డులో సుంకులమ్మ ఆలయం నుండి హంద్రీ నది వరకు రూ.49.95 లక్షలతో డిస్పోజబుల్ డ్రైన్, 37వ వార్డు శరీన్ నగర్ నందు రూ.50 లక్షలతో సిసి డ్రైన్, 41వ వార్డు సిద్దార్థ హెూమ్ నందు రూ.15 లక్షలతో సిసి డ్రైన్ నిర్మాణానికి ఎమ్మెల్యే, కమిషనర్ శంకుస్థాపనలు చేశారు.కార్యక్రమంలో కార్పొరేటర్ జయరాముడు, ఎంఈ లీల ప్రసాద్, డిఈఈ క్రిష్ణలత, ఏఈ భాను ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసం విద్యుత్ అదాలత్

### విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి..



మహానంది, పల్లె వెలుగు మహానంది మండలంలోని గ్రామాల్లో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి నంద్యాల ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ కార్యాలయంలో శనివారం ఉదయం 11:30 నుంచి మధ్యాహ్నం 1:30 నిమిషాల వరకు విద్యుత్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని మండల విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. విశ్రాంత న్యాయమూర్తి వి .శ్రీనివాస ఆంజనేయ మూర్తి అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. మహానంది మండలంలోని గ్రామాలకు చెందిన విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సమస్యలను పరిష్కరించుకునేందుకు సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.

# జూలై 19 వ తేదీన స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర లో భాగంగా ప్లాస్టిక్ కాలుష్య నివారణ చర్యలు చేపట్టాలి

**బంగారు కుటుంబాల దత్తత కార్యక్రమం వేగవంతం చేయండి**

**నిర్దేశించిన లక్ష్యాల మేరకు ఇళ్ల నిర్మాణాలు పూర్తి కావాలి**

**తల్లికి వందనం ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి**

**హార్టికల్చర్ ప్లాంటేషన్ ను వేగవంతం చేయాలి**

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో జూలై 19 వ తేదిన నిర్వహించనున్న స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం థీమ్ తో నిర్వహించడం జరుగుతోందని, ఇందులో భాగంగా ప్లాస్టిక్ కాలుష్య నివారణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర, పి 4 పాలసీ,తల్లికి వందనం, హౌసింగ్, ఉపాధి హామీ అమలు అంశాలపై స్పెషల్ ఆఫీసర్లు, డివిజన్, మండల స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛంద స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ వారం ప్లాస్టిక్ కాలుష్య నివారణ పై ప్రజల్లో అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు....అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఒకసారి వాడి పడవేసే ప్లాస్టిక్ వస్తువుల వల్ల జల,వాయు కాలుష్యంతో పర్యావరణానికి కలుగుతున్నహాని గురించి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పారిశుధ్యం కు సంబంధించి ఇంటింటి చెత్త సేకరణ ప్రతిరోజు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు... ఎక్కడైనా ట్రై సైకిల్ రిపేర్ లు ఉంటే చేయించుకోవాలని కలెక్టర్ తెలిపారు.. ట్రై సైకిల్స్ చోట కొత్తవి కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు... పి 4 కి సంబంధించి నిర్వహిస్తున్న గ్రామ సభల్లో బంగారు కుటుంబాల జాబితాను పరిశీలించి, అర్హులైన వారి తో తుది జాబితాను తయారు చేయాలని, అలాగే ఆ కుటుంబాలకు చేయూత అందించే మార్గదర్శులను కూడా గుర్తించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రతి బంగారు కుటుంబానికి మార్గదర్శి ని గుర్తించి మ్యాపింగ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు...తదుపరి జూలై 21 నుండి ఆగస్టు 5 వ తేది వరకు బంగారు కుటుంబాలుగా గుర్తించిన వారి అవసరాలపై సర్వే నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నిర్దేశించిన లక్ష్యం మేరకు బంగారు కుటుంబాల దత్తత ఎంతవరకు వచ్చింది అని కలెక్టర్ అన్ని మండలాల ఎంపిడిఓ లను అడిగి తెలుసుకున్నారు.. పెండింగ్ లో ఉన్న బంగారు కుటుంబాల దత్తత ను జూలై 31 వ తేది నాటికి పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు... నిర్దేశించిన లక్ష్యాల మేరకు ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..11706 ఇళ్ళ నిర్మాణాలు లక్ష్యంగా నిర్ణయించగా 7964 ఇళ్లు పూర్తయ్యాయని 37 42 ఇల్లు ఇంకా పూర్తి కావాల్సిందని కలెక్టర్ తెలిపారు. ఆదోని డివిజన్ లో 1796, పత్తికొండ డివిజన్ లో 1241, కర్నూలు డివిజన్ లో 705 ఇళ్ళ నిర్మాణాలు పూర్తి కావలసిందని ఆయా డివిజన్ల ఆర్డీవోలు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి పెట్టి ఇల్ల నిర్మాణాలు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఆప్షన్ త్రీ కింద ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయని కాంట్రాక్టర్లకు నోటీసులు ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు.. ఉపాధి హామీ పథకం కింద లబ్ధిదారులకు జమ చేసిన డబ్బును ఇళ్ల వాడే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఎమ్మిగనూరు మండలంలో 202 పెండింగ్ ఉన్నాయని, గత వారంలో ఒక్క ఇంటి నిర్మాణం మాత్రమే పూర్తి చేయడం ఏంటని కలెక్టర్ హౌసింగ్ ఏఈ పై అసహనం వ్యక్తం చేశారు .. సంబంధిత ఏ ఈ కి షో కాజ్ నోటీసులు ఇవ్వాలని కలెక్టర్ హౌసింగ్ పిడిని ఆదేశించారు.. మంత్రాలయం, ఆలూరు, పత్తికొండ సబ్ డివిజన్ల లో పురోగతి చాలా వెనుకబడి ఉందని, సంబంధిత హౌసింగ్ డి ఈ లను వివరణ కోరాలని హౌసింగ్ పీడీని ఆదేశించారు. తల్లికి వందనం కు సంబంధించి వచ్చిన గ్రీవెన్స్ లో భూమి ఎక్కువగా ఉందని, లేని ఆస్తులు రావడం, కరెంట్ బిల్లు ఎక్కువగా ఉందని, ఇన్కమ్ టాక్స్ తదితర ఫిర్యాదులు వచ్చాయని, ప్రత్యేక శ్రద్ధ వహించి ఈ అర్జీలను పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు..భూమికి సంబంధించి 2783 అర్జీలు వచ్చాయని, అందులో ఇంకా 700 పెండింగ్ ఉన్నాయని, వాటిల్లో ఎక్కువ శాతం కర్నూలు అర్బన్ , రూరల్, కల్లూరు లో పెండింగ్ ఉన్నాయని, 3 రోజులలోపు వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత మండలాల తహసిల్దార్ లను ఆదేశించారు.. ఫోర్ వీలర్ కి సంబంధించిన గ్రీవెన్స్ లు 545 ఉన్నాయని, 301 పెండింగ్ లో ఉన్నాయని, వాటిని కూడా త్వరితగతిన పరిష్కరించాలన్నారు... అదే విధంగా ఇన్కమ్ టాక్స్ కి సంబంధించిన గ్రీవెన్స్ లను కూడా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పనులకు సంబంధించి ఇప్పటివరకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించడం జరిగిందన్నారు.. ఇప్పుడు మూడు నెలల పాటు వర్షాకాలం కాబట్టి తక్కువ మంది పనులకు వచ్చే అవకాశం ఉన్నందున, హార్టికల్చర్ ప్లాంటేషన్ పనులు వేగవంతం చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. ప్రతి కుటుంబానికి 100 రోజులు దినాలు పని కల్పించడం, సగటు వేతనాన్ని అందించడం అంశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న ఫామ్ పాండ్ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.. శానిటేషన్ అంశంలో కోసిగి మండలం దుద్ది గ్రామంలో ఐవీఆర్ఎస్ ద్వారా నెగెటివ్ ఫీడ్ బ్యాక్ వచ్చిందని, అందుకు సంబంధించిన యాక్షన్ టేకెన్ నివేదికను ఇవ్వడంతో పాటు సంబంధిత పంచాయతీ సెక్రటరీ పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిపిఓ ను ఆదేశించారు...అదే విధంగా చిప్పగిరి మండలం బెల్డోన గ్రామంలో కూడా నెగటివ్ ఫీడ్ బ్యాక్ వచ్చిందని, అక్కడకు వెళ్ళి ఎంక్వైరీ చేసి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎంపిడిఓ ను ఆదేశించారు... వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ సి.వెంకటనారాయణమ్మ, సిపిఓ హిమ ప్రభాకర్ రాజు, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, హౌసింగ్ పీడీ చిరంజీవి, డ్వామా పిడి వెంకటరమణయ్య, డిఇఓ శామ్యూల్ పాల్ తదితరులు పాల్గొన్నారు..

## గో సంరక్షణతో సమస్త సంపదలు.

**డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే.**

**గోపూజతో ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు.**



పల్లె వెలుగు నంద్యాల రూరల్. గోసంరక్షణతో ప్రకృతి సంరక్షణ జరుగుతుందని, ప్రకృతి సంరక్షణతో సర్వ జీవరాశి సుఖ సంతోషాలతో వర్ధిల్లుతుందని, అందుకొరకు గోసంరక్షణ ఒక వ్రతంగా స్వీకరించాలని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కన్నుల శాఖ ఆధ్వర్యంలో హాలహర్వి మండలం, బాపురం గ్రామంలోని శ్రీ రామాలయం నందు గత నాలుగు రోజుల నుండి నిర్వహిస్తున్నటువంటి కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలను నిర్వహించారు. గత మూడు రోజులు శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై సుంకన్న స్వామి చేసిన ప్రవచనాలు భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భాగ్యమ్మ, టిడిపి నాయకులు ఎంపీటీసీ సభ్యులు ప్రహ్లాద రెడ్డి, సుధాకర్, గ్రామ పెద్దలు నాగన్న గౌడ్, వీరభద్ర గౌడ్, పురోహితులు బసవరాజు స్వామి, ప్రభుత్వ ఉపాధ్యాయులు పి బసవరాజు, పార్థన్న, నాగరాజుతో పాటు పెద్ద సంఖ్యలో మాతృమూర్తులు పాల్గొన్నారు.



## పి 4 కుటుంబాలను దత్తత తీసుకున్న "చిట్టి బొట్ల"

బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 18 : కొన్ని తరాల నుండి ఆ కుటుంబం గ్రామంలోని పేద ప్రజలకు సేవ చేస్తూ ఉంది. ఆర్థికపరంగా పేదలను ఆదుకుంటూ సమాజ హితం కోరుకుంటూ ముందుకు సాగుతూ ఉంది. పాఠశాలలకు స్థలాలు ఇవ్వడంలో కానీ, దేవాలయాలకు, మసీదులకు, చర్చిలకు సైతం ఉచితంగా స్థలాలు ఇస్తూ గత 100 సంవత్సరాలుగా ఆ కుటుంబం ఆయుర్వేద వైద్యం చేస్తూ ప్రజలకు సేవ చేస్తూ ఉంది. ఆయుర్వేద వైద్యం చేయడంలో చిట్టి బోట్ల వంశస్థులకు నంద్యాల కర్నూలు ఉమ్మడి జిల్లాలలో మంచి పేరు గడించారు. చిట్టి బొట్ల వారి వారసత్వాన్ని కొనసాగిస్తూ భరద్వాజ్ శర్మ గత 30 సంవత్సరాలుగా ఉచితంగా ఆయుర్వేద వైద్య చికిత్సలను నిర్వహిస్తూ ఉన్నారు. సమాజ సేవ చేసే విషయంలో శర్మ మరో ముందడుగు వేశారు. గతంలో శ్రీశైలం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ గా పనిచేసిన భరద్వాజ్ శర్మ, తెలుగుదేశం పార్టీలో క్రియాశీలక సభ్యులుగా పని చేస్తూ ఉన్నారు. శుక్రవారం గ్రామంలో పి 4 కి సంబంధించి జరిగిన ఒక సమావేశంలో బంగారు కుటుంబాలను గుర్తించడం జరిగింది. గ్రామ సర్పంచి తలారి వెంకట జయలక్ష్మి అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. బంగారు కుటుంబాలను తాను దత్తత తీసుకుంటున్నట్లుగా చిట్టిబోట్ల భరద్వాజ శర్మ సమావేశంలో ప్రకటించారు. శ్రీశైలం శాసనసభ్యుడు బుడ్డా రాజశేఖర్ రెడ్డి సహకారంతో బంగారు కుటుంబాల సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు కృషి చేస్తానని శర్మ పేర్కొన్నారు. ఈ కుటుంబాలకు సంబంధించి ఆరోగ్యపరంగా కానీ ఇతర సమస్యలను పరిష్కరించేందుకు తాను సంపూర్ణంగా సహకరిస్తానని పేర్కొనడం జరిగింది. భరద్వాజ శర్మ తీసుకున్న నిర్ణయం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సచివాలయానికి సంబంధించి నూతనంగా నియమితులైన సిబ్బందిని పరిచయం చేశారు. వెల్ఫేర్ అసిస్టెంట్ గా నర్మదా, మహిళా పోలీస్ గా లక్ష్మీ తులసి, సర్వేయర్ గా దినేష్, అగ్రికల్చర్ అసిస్టెంట్ గా సుహాసిని, మహిళా ఏఎన్ఎం గా జ్యోతి, గ్రామ రెవెన్యూ కార్యదర్శిగా తిరు పాలయ్య కొత్తగా నియమితులయ్యారని పంచాయతీ కార్యదర్శి రామగోపాల్ రెడ్డి తెలియజేశారు.




## కురువ కులస్తులంత ఐక్యతతో పోరాడాలి

**అన్ని రంగాలలో కురువలు అభివృద్ధి చెందాలి**

**స్థానిక సంస్థల్లో తమ కులానికి ప్రాధాన్యత ఇవ్వాలి**

**జిల్లా కురవ సంఘం అధ్యక్షులు మల్లికార్జున, నాయకులు హనుమంతు**



ఆదోని ప్రతినిధి,జులై 18.పల్లెవెలుగు కర్నూలు జిల్లాలో ఉన్న కురువలంతా ఐక్యతతో ముందుకు సాగాలని అప్పుడే ఏదైనా సాధించవచ్చు అని కురువ సంఘం జిల్లా అధ్యక్షులు మల్లికార్జున, నాయకులు హనుమంతు అన్నారు. శుక్రవారం సాయంత్రం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాజకీయంగా ఆర్థికంగా కురువులు బలపడినప్పుడే,కులం అభివృద్ధి చెందుతుంది అన్న విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కురువ కులస్తులను గుర్తించి రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మన్ గా మా ఆధోనికి చెందిన దేవేంద్రప్పకు ఇవ్వడం తమకెంతో గర్వంగా ఉందని, అదేవిధంగా తమ కులస్తుడైన కర్నూల్ నివాసి ప్రస్తుత పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు కూడా ఎంపీ టికెట్ ఇవ్వడం ఇందుకు తాము సీఎం చంద్రబాబు నాయుడు కు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. అదేవిధంగా రాబోయే కాలంలో స్థానిక సంస్థ ఎన్నికల్లో కురువ కులస్తులను గుర్తించి సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి, కౌన్సిలర్ ఎన్నికల్లో కురువులకు అత్యధిక స్థానాలు కల్పించాలని వారు కోరారు. ప్రభుత్వం వెంటనే కురువ కార్పొరేషన్ నిధులను విడుదల చేసి తమ కుల అభివృద్ధికి పాటుపడాలని వారి కోరారు. పక్క రాష్ట్రం కర్ణాటకలో గొర్రెలు మృతి చెందితే బీమా సౌకర్యాలను, ఏపీలో కూడా అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం కురువలకు అన్ని విధాలుగా గుర్తించి వివిధ పదవులు ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లావ్యాప్తంగా అత్యధికంగా ఉన్న నియోజకవర్గాలలో తమ కులాసం దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం కమ్యూనిటీ హాల్ ను నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కురువ కులస్తులు చిన్న పెండేకల్ హనుమరెడ్డి, బసవరాజు, శివ, రవి, అనిల్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో విస్తృతంగా విసిబుల్ పోలీసింగ్.

**సైబర్ క్రైమ్ రోడ్డు ప్రమాదాలు మహిళలపై జరిగే నేరాలు మొదలగు వాటిపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు.**

పల్లె వెలుగు నంద్యాల. నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ ఆదేశాలమేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తూ వాహనాల తనిఖీ చేపట్టారు. అన్ని కూడళ్ళు, హైవే, ప్రవేశం, నిష్క్రమణ ప్రాంతాలలో విస్తృతంగా వాహనాలు తనిఖీలు చేపట్టారు. గ్రామ మరియు పట్టణ శివారు ప్రాంతాలలో నేరాలు జరిగే ప్రదేశాలలో, నిర్మానుష్య ప్రాంతాలలో డ్రోన్ కెమెరాలతో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై నిఘా ఉంచి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ద్విచక్రవాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకన్ డ్రైవ్ లకు దూరంగా ఉండాలన్నారు. రోడ్డు భద్రత నియమాల ఉల్లంఘనలపై పోలీసులు చర్యలు చేపట్టారు. మైనర్ల వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది. కావున తల్లిదండ్రులు వారిపై నిఘా ఉంచి మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని సూచించారు. అతివేగం, ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, ఓవర్‌లోడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, ఆటో సైడ్ సిట్టింగ్, డెఫెక్టివ్ నంబర్ ప్లేట్స్, అనధికార పార్కింగ్ మొదలైన ఉల్లంఘనలకు జరిమానాలు విధించాలని ఆదేశాలు జారీ చేశారు. అత్యాశ మరియు మోసపూరిత లింకులపై ఉండాలని, సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోకుండా స్వీయ నియంత్రణ పాటించాలని, ఎవరైనా సైబర్ నేరగాళ్ల వలలో పడి మోసపోతే వెంటనే 1930 నంబర్ కు కాల్ చేసి తక్షణ సహాయం పొందవలసినని తెలియజేశారు. జిల్లాలోని వివిధ గ్రామాలలో మరియు వార్డులలో పోలీస్ అధికారులు ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి ప్రస్తుత పరిస్థితుల గురించి అవగాహన కల్పించడంతోపాటు మహిళలు చిన్నారులపై జరిగే నేరాలపై అప్రమత్తంగా ఉండాలని,శక్తి యాప్ మీ మొబైల్లో నిక్షిప్తం చేసుకుని ఆపద సమయంలో పోలీసు వారి సహాయం పొందవచ్చునని శక్తి యాప్ ప్రయోజనాలపై అవగాహన కల్పించారు.





# విజనరీ లీడర్ సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి.. రాష్ట్ర మంత్రి టి.జి భరత్





## పశ్చిమగోదావరి జిల్లా తణుకు నియోజకవర్గం వేల్పూరు గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి టి.జి భరత్ ..ఇంటింటికీ తిరిగి ఏడాదిలో చేసిన సంక్షేమం, అభివృద్ధిని వివరించిన మంత్రి టి.జి భరత్

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లాంటి విజనరీ లీడర్ నాయకత్వంలో రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి జరుగుతోందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా తణుకు నియోజకవర్గం వేల్పూరు గ్రామంలో ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణతో కలిసి ఆయన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడి ఏడాది పాలనలో ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధిని వివరించారు. ఏ ఏ పథకాలు అందాయని అడిగి వివరాలు తెలుసుకున్నారు. తల్లికి వందనం డబ్బులు తల్లుల అకౌంట్లో జమ చేశామని, ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామన్నారు. త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం అమలు చేస్తామని ఆయన చెప్పారు. అనంతరం మంత్రి టి.జి భరత్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలను అభివృద్ధి చేసేందుకు సీఎం చంద్రబాబు నాయుడు ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్తున్నారన్నారు. ఏడాదిలోనే రాష్ట్రానికి లక్షల కోట్ల పెట్టబడులు వచ్చాయన్నారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించే దిశలో తమ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు వయస్సును ఉద్దేశించి వైసిపి నేతలు ఇష్టానుసారంగా మాట్లాడడం బాధాకరమన్నారు. తమ పార్టీలో కిందిస్థాయి కార్యకర్త నుంచి పై నాయకులు వరకు అందరూ క్రమశిక్షణతో ఉంటారని.. వైసిపి నేతల మాదిరిగా ఇష్టం వచ్చినట్లు వ్యాఖ్యలు చేయరన్నారు. వైయస్ జగన్ వందేళ్లపాటు బ్రతకాలని తాము కోరుకుంటున్నామని.. ఎందుకంటే ఆయన ఉన్నన్ని రోజులు ప్రజలు తమ వైపే ఉంటారని, తమ ప్రభుత్వం తప్పకుండా ఇలాగే కొనసాగుతుందన్నారు. తనుకు నియోజవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే అరెమిల్లి రాధాకృష్ణ ఎంతో కృషి చేస్తున్నట్లు మంత్రి టీజీ భరత్ చెప్పారు. ఈ ప్రాంతంలో ఎమ్.ఎస్. ఎమ్.ఈ పార్కు ఏర్పాటు చేసి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. అంతకుముందు పలు అభివృద్ధి పనులకు మంత్రి, ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కల్లూరు అర్బన్ 41వ వార్డు పరిమళ నగర్ అన్న క్యాంటీన్‌ను శుక్రవారం పాణ్యం శాసనసభ్యురాలు ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ..పేదల ఆకలి తీర్చేందుకే అన్న క్యాంటీన్లను సీఎం చంద్రబాబు నాయుడు పునః ప్రారంభించారని తెలిపారు. పేదవాడి కడుపు నింపేందుకు రుచిగా అన్ని వసతులతో అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.

# రైతు కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ.



రుద్రవరం. పల్లె వెలుగు : మండలంలోని ముత్తలూరు గ్రామంలో అప్పుల బాధ తాలలేక ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాన్ని ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి పరామర్శించారు. ముత్తలూరు గ్రామానికి చెందిన వైఎస్ఆర్ సిపి నాయకుడు నంద్యాల రామకృష్ణారెడ్డి. కుమారుడు నంద్యాల భాస్కర్ రెడ్డి కౌలు రైతు ఈనెల 11 వ తేదీన అప్పుల బాధ తాళలేక పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుని మృతి చెందాడు. దీంతో ఆళ్లగడ్డ మాజీ శాసనసభ్యులు. గంగుల బ్రిజేంద్రారెడ్డి ( నాని) ఆళ్లగడ్డ మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ గంధం వీర రాఘవ రెడ్డి రైతు కుటుంబ సభ్యులను. పరామర్శించి కుటుంబానికి వైఎస్ఆర్ సిపి పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగింది. ఆయన వెంట మండల వైసీపీ కన్వీనర్ ప్రసాద్ రెడ్డి. వైసిపి నాయకులు నాగేష్ రెడ్డి. సుధాకర్ రెడ్డి బద్రి నారాయణ. బద్రి ప్రతాప్ , బాల నరసింహారెడ్డి, హరి నారాయణ తదితరులు ఉన్నారు.

# టిడిపి నాయకుడు మెహబూబ్ ఖాన్‌పై వైసీపీ కార్పొరేటర్ హత్యాయత్నం

## దాడిని ఖండించిన టిడిపి నేతలు

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు నగరంలోని 10వ వార్డు వైసీపీ కార్పొరేటర్ యూనుస్ తనపై కత్తితో పొడిచి హత్యాయత్నం చేసినట్లు 10వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జి మెహబూబ్‌ఖాన్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం దర్వేష్ ఖాద్రి మసీదు వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. గురువారం రాత్రి బైక్‌పై ఇంటికి వెళుతుండగా ఖడక్‌పుర ప్రాంతంలో కత్తి, ఇనుపరాడ్లతో తనపై దాడిచేసినట్లు ఆయన చెప్పారు. ఈ దాడిలో కార్పొరేటర్ యూనుస్‌తో పాటు జావాద్ ఉన్నారన్నారు. వెంటనే స్థానికులు రావడంతో అక్కడి నుండి వారు పారిపోయారన్నారు. లేదంటే తనను చంపేసేవారన్నారు. దీనిపై తన తరుపున 1వ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఏడాది పాలనలో సీఎం చంద్రబాబు నాయుడు చేసిన సంక్షేమం, అభివృద్ధిని తాను వార్డులో తిరుగుతూ ప్రజలకు తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు. అంతేకాకుండా వార్డుల్లో వేలాదిగా దొంగ ఓట్లు ఉన్నాయన్నారు. ఎన్నోఏళ్లుగా యూనుస్ వర్గం వార్డులో దొంగ ఓట్లు చేర్చారన్నారు. వీటన్నింటినీ తాను వెలికితీస్తున్నానని.. దీన్ని జీర్ణించుకోలేకనే కార్పొరేటర్ తనపై దాడులు చేస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి వ్యక్తులకు మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి మద్దతు తెలుపుతున్నారన్నారు. ఎవరెన్ని విధాలుగా దాడులు చేసినా తాను మాత్రం తెలుగుదేశం పార్టీ, మంత్రి టి.జి భరత్ వైపే ఉంటానని పేర్కొన్నారు.



అనంతరం టిడిపి నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్, రాష్ట్ర నాయకులు, రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు మన్సూర్ అలీ ఖాన్, కార్పొరేటర్ పరమేష్ మాట్లాడుతూ టిడిపి నాయకులు మెహబూబ్ ఖాన్‌పై జరిగిన ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. వైసీపీ ఆఫీస్ పై దాడి జరిగితే దీనికి మంత్రి టి.జి భరత్ బాధ్యత తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి చెప్పడం సరైంది కాదన్నారు. గతంలో వాళ్లు అధికారంలో ఉన్నప్పుడు తమపై ఎన్నో దాడులు జరిగాయని.. ఆ సమయంలో తాము ఆ దాడిని వారిపై నెట్టలేదని గుర్తు చేశారు.

ప్రశాంతంగా కర్నూలును అభివృద్ధి చేస్తూ ముందుకు వెళుతున్న మంత్రి టి.జి భరత్‌పై బురదజల్లే ప్రయత్నం చేయడం మంచిది కాదన్నారు. వీరి కార్యాలయంపై జరిగిన దాడికి మంత్రి టి.జి భరత్‌కు ఏం సంబంధం అని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా వైసీపీ నేతలు రౌడీ రాజకీయాలు మానుకోవాలన్నారు.

# కాశీ విశాలాక్షి దేవి అమ్మవారికి శాకాంబరీ అలంకారము



నంద్యాల . జూలై 18 . (పల్లె వెలుగు ):ఆషాడ మాసం చివరి శుక్రవారం సందర్భంగా నంద్యాల సంజీవ్ నగర్ రామాలయంలో వెలసిన శ్రీ కాశీ విశాలాక్షి దేవి అమ్మవారికి శాకాంబరీ అలంకారము మరియు లోక కళ్యాణార్థం సామూహిక ఉచిత కుంకుమార్చన స్మార్త పండిట్ యాదవల్లి కార్తికేయ శర్మ అర్చకత్వంలో, భగవత్ సేవా సమాజ్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కుంకుమార్చనలో అనేకమంది కన్యలు, ముత్తైదువులు, భక్తులు పాల్గొనడం జరిగినది. వచ్చిన భక్తులందరికీ శ్రీ భగవత్ సేవా సమాజ్ పాలకవర్గం వారు తీర్థ ప్రసాదాలు అందజేశారు..



# ఇంకా మిస్టరీగానే గండికోట రహస్యం..?



## హత్య చేసిన నిందితుల ఆచూకీ కోసం శతవిధాల పోలీసుల యత్నం
## మైనర్ విద్యార్థి వైష్ణవి లివర్ దెబ్బతినేలా ఎందుకు చిత్రహింసలు పెట్టారు
## కుటుంబ సభ్యులను అదుపులోకి తీసుకొని విచారించిన పోలీసులు
## కుటుంబ సభ్యుల విచారణలో పోలీసులకు ఎలాంటి సమాచారం దొరికింది
## డిఐజి, ఎస్పీ ,డిఎస్పి లకు సవాల్ గా మారిన హత్య కేసు

జమ్మలమడుగు జులై 18 పల్లె వెలుగు జమ్మలమడుగు మండలం గండికోట లో మైనర్ విద్యార్థిని వైష్ణవి దారుణ హత్య పక్క స్కెచ్ వేసి వేశారా అన్న విధంగా పరిస్థితులు స్పష్టంగా తెలుస్తున్నాయి. ఎందుకంటే ఐదు రోజుల క్రితం జరిగిన దారుణ హత్య జరిగిన సంఘటన స్థలంలోనే జరిగిందా లేక మరొక చోట హత్య చేసి అక్కడికి తీసుకువచ్చి పడేశారా అనే విషయంపై స్పష్టత లేదు. ఫోరెన్సిక్, డాగ్ స్వాడ్, క్లూస్ టీమ్ ఇలా అన్ని రకాల ఎఫెక్ట్స్ పెట్టినా శుక్రవారం రాత్రి 10 గంటలకి కూడా ఒక్క ఆధారం కూడా బయట కాలేదు. ఒక విధంగా చెప్పాలంటే దృశ్యం సినిమాను తలపించే విధంగా నిందితులు జాగ్రత్తపడ్డారు. మొదట్లో వైష్ణవి ప్రియుడు లోకేష్ పై అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఆ తర్వాత డిఐజి,ఎస్పీ ,డిఎస్పిలు లోకేష్ వైష్ణవిని హత్య చేయలేదని ఒక నిర్ధరణకు వచ్చారు. ఈ క్రమంలోనే వైష్ణవి హత్య ఒక మిస్టరీగానే మిగిలిపోయింది.

**సురేంద్ర గండికోటకు వచ్చి ఎక్కడెక్కడ వెతికాడు** వైష్ణవి అన్న సురేంద్ర గండికోటకు దాదాపు 11.35 గంటలకు తన ద్విచక్ర వాహనంలో వచ్చాడు. తిరిగి అదే వాహనంలో 12.05 గంటలకి గండికోట టోల్ ప్లాజా వద్ద సీసీ కెమెరా ఫుటేజ్ లో రికార్డ్ అయింది. అయితే గండికోటలో వైష్ణవి దాదాపు 12: 00 గంటల వరకు రంగ నాయక స్వామి ఆలయం దగ్గర తిరుగుతూ సీసీటీవీ ఫుటేజ్ లో రికార్డ్ అయింది. సురేంద్ర కి 11:30 నుండి 12 గంటల వరకు వైష్ణవి కనపడటం లేదా అసలు సురేంద్ర ఎందుకు అరగంటకే గండికోట నుండి తిరిగి వెళ్ళిపోయాడు. గండికోట నుండి నేరుగా ప్రొద్దుటూరు లోని గీతం కాలేజీలో సురేంద్ర ,వైష్ణవి తల్లి, మరో అన్న కొండయ్యలు దాదాపు అరగంటకు పైగా కాలేజీ బయట రోడ్డుపైన నిలబడి మాట్లాడుకోవడం కూడా స్పష్టంగా సీసీటీవీలో కనిపించింది ఈ విధంగా మీరు మధ్యాహ్నం ఒకటి యాభై నిమిషాల వరకు కాలేజీ వద్దనే మాట్లాడుకుంటూ ఉన్నారు.

**వైష్ణవి చెవి కమ్మ కోసం మరోసారి క్లూస్ టీం పరిశీలన** గురువారం రోజున వైష్ణవి హత్య జరిగిన ప్రాంతంలో ఫోరెన్సిక్ బృందం ,క్లూస్ టీం బృందం మరోసారి పరిశీలించారు. వైష్ణవి చెవి కి చిన్న కమ్మ ఒకటి లేకపోవడం . రంగనాయకుల స్వామి దేవాలయం హరిసర ప్రాంగణంలో వేలిముద్రల కోసం కూడా ఫోరెన్సిక్ బృందం తీవ్రంగా శ్రమించింది. ఏది ఏమైనా పోలీసులకు వైష్ణవి హత్య ఒక సవాల్ గా మారింది. రెండు రోజుల్లో కొలిక్కి వచ్చే అవకాశం ఉన్నట్టు సమాచారం.. మరో దృశ్యం.. గండికోటలోనే అసలైన రహస్యం వైష్ణవి హత్య జరిగి దాదాపు 5 రోజులు పూర్తయింది. ఇప్పటివరకు పోలీసులకు ఒక్క ఆచూకీ కూడా లభించకపోవడం చూస్తుంటే, నిందితులు పక్క స్కెచ్ వేసి హత్య చేశారా..? అసలు సిసి ఫుటేజ్ లు దాటుకొని ఏ ఎవరు బయటకు వెళ్లలేని పరిస్థితుల్లో మరి అంతకులు ఎటు వెళ్లారు..? దీన్ని బట్టి చూస్తే అసలు రహస్యం గండికోట లోనే ఉంది అన్న విధంగా తెలుస్తుంది. అందులో వైష్ణవి తండ్రి బంధువులు గండికోట లోనే ఉన్నారని విషయం పోలీసుల దృష్టి కూడా వెళ్ళింది. మరి హంతకులు ఎవరి ప్రమేయంతో వైష్ణవిని ఇంత దారుణంగా హత్య చేశారు. ఏది ఏమైనా దృశ్యం సినిమాను తలపించే విధంగా నిందితులు జాగ్రత్త పద్దారా అనే విషయం స్పష్టంగా తెలుస్తుంది. పోలీసులకు వైష్ణవి హత్య ఒక సవాల్ గా మారిందని చెప్పుకోవచ్చు.





# సీఎం రిలీఫ్ ఫండ్ పేదల పాలిట వరం

## జమ్మలమడుగు టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి

జమ్మలమడుగు జూలై 18 పల్లె వెలుగు జమ్మలమడుగు టిడిపి కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ అర్హులకు పంపిణీ చేసిన జమ్మలమడుగు టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి. ఆయన మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు మెరుగైన కార్పొరేట్ వైద్య సేవలు చేయించుకునేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ఎంతో ఉపయోగపడుతుందని ఇది పేదల పాలిట వరమని ఆయన అన్నారు. పట్టణంలోని దాదాపు 37 మంది లబ్ధిదారులకు 36,41,286/-లక్షల రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందించారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# జగన్ రాయలసీమ ముద్దు బిడ్డ కాదు క్యాన్సర్ గడ్డ.

## వైసిపి రాయలసీమకు ప్రాంతానికి ఏమి చేసిందో చెప్పాలి నిజమైన రాయలసీమ బిడ్డ సీఎం చంద్రబాబు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర రెడ్డి

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూలై 18** మాజీ సీఎం, పులివెందుల ఎమ్మెల్యే జగన్ రాయలసీమ బిడ్డనంటూ సాగునీటి ప్రాజెక్టులన్ని సర్వనాశనం చేసి రాయలసీమకు పట్టిన క్యాన్సర్ గడ్డగా మిగిలిపోయారని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి మండిపడ్డారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పేరిట 782 కోట్లు డబ్బులు దండుకోవడం తప్ప ఏమైనా చేశారా అంటూ ప్రశ్నించారు. రాయలసీమ నిజమైన ముద్దు బిడ్డగా సీఎం చంద్రబాబు 1650 క్యూసెక్కుల నుంచి లెవెల్ పెంచుతూ 3850 క్యూసెక్కులతో హంద్రీ కాలువలను వెడల్పు చేసి సాగునీరు అందిస్తున్నారని తెలిపారు. బనకచర్ల గురించి సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో చర్చిస్తే దానివల్ల ఏం ఉపయోగం లేదని మాజీ సీఎం జగన్ చెప్పడం హాస్యస్పదంగా ఉందన్నారు. గతంలో బాబ్లీ ప్రాజెక్టు కోసం మహారాష్ట్రతో ఇబ్బంది వస్తే ఆ నాడు జైలుకు వెళ్లిన వ్యక్తి సీఎం చంద్రబాబు అని గుర్తు చేశారు. కాలేశ్వరం కోసం అప్పటి తెలంగాణ సీఎం కెసిఆర్ తో కలిసి కొంగ దీక్ష చేసిన జగన్ రాయలసీమకు మోసం చేశారని మండిపడ్డారు. కర్నూలు పశ్చిమ ప్రాంతానికి జీవనాడైనా ఆర్డీఎస్, వేదావతి ప్రాజెక్టులను మంజూరు చేస్తే వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రివర్స్ టెండరింగ్ పేరిట సర్వం నాశనం చేసి విధ్వంసాన్ని చేశారన్నారు. హైకోర్టు తీసుకొస్తానని కర్నూలు ప్రజలకు మోసం చేసింది ఎవరని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కర్నూలు ప్రాంతానికి హైకోర్టు బెంచ్ తీసుకురావడం జరిగిందని తెలిపారు. మూడు రాజధానులు పేరిట మూడు ముక్కలాట ఆడింది వైసిపి పార్టీ అయితే, అన్ని ప్రాంతాలను అభివృద్ధి దిశగా సీఎం చంద్రబాబు నాయుడు ముందుకు తీసుకెళు న్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రతి ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్తుంటే రాక్షసులుగా వైసిపి అడ్డుపడుతుందని మండిపడ్డారు. రాష్ట్ర ప్రజలు వైసీపీకి 11 సీట్లు ఇచ్చిన కూడా మార్పు రావడం లేదన్నారు. రాయలసీమ ప్రాంతానికి తాగునీరు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నారని తెలిపారు. నిజమైన రాయలసీమ బిడ్డగా చంద్రబాబు నాయుడు ప్రతి ప్రాజెక్టు ముందుకు తీసుకెళుతున్నందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఎమ్మెల్యే బీవీ. ఈ సమావేశంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



## ఆలయాల అభివృద్ధి కోసం అంకితభావంతో కృషి చేస్తా

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ సీజీఎఫ్ నిధులతో శంకుస్థాపనలు ప్రజా ప్రభుత్వ నిబద్ధతకు ప్రతిరూపం



**భూపాలపల్లి, జూలై 18 పల్లె వెలుగు ప్రతినిధి:** భూపాలపల్లి నియోజకవర్గంలోని ప్రతి దేవాలయం అభివృద్ధి అభివృద్ధి కోసం అంకితభావంతో కృషి చేస్తానని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన ఆజంనగర్, గొల్ల బుద్దారం గ్రామాల్లో పర్యటించారు. ఆజంనగర్ గ్రామంలోని శ్రీ శివ కేశవస్వామి ఆలయంలో రూ.10 లక్షల సీజీఎఫ్ నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం గొల్లబుద్దారం గ్రామంలోని శ్రీ రామాలయంలో రూ.50 లక్షల నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "ఆలయాలు సామాజిక మరియు ఆధ్యాత్మిక కేంద్రాలుగా ఉన్నాయి. ప్రజల విశ్వాసాన్ని గౌరవిస్తూ వాటి అభివృద్ధికి ప్రభుత్వ సహకారంతో కృషి చేస్తున్నాం," అని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధిని చూసి కొందరు మాజీ ప్రజా ప్రతినిధులు అసత్య ప్రచారాలు చేస్తున్నారు అని ఆరోపించారు. ఎమ్మెల్యే రామాలయంలో మొక్కను నాటారు. పర్యావరణ పరిరక్షణకూ ప్రజల భాగస్వామ్యం అవసరమన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తాం

## పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)

**ములుగు జూలై 18 పల్లె వెలుగు ప్రతినిధి:** రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం చేసేందుకు ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ (టిఎస్ జెయు) ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో టిఎస్ జెయు రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నారగౌని, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, ఎన్ యుజె (ఐ) జాతీయ కార్యదర్శి మెరుగు చంద్రమోహన్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీలు పావుశెట్టి శ్రీనివాస్, నాగపురి నాగరాజ్, ములుగు జిల్లా అధ్యక్షులు చల్లగురుగుల రాజు, ప్రధాన కార్యదర్శి సంఘ రంజిత్ కుమార్, ఉపాధ్యక్షులు నాగపురి హరినాథ్ గౌడ్, వరంగల్ జిల్లా అధ్యక్షులు కందికొండ మోహన్, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు రాము, ప్రధాన కార్యదర్శి హరికృష్ణ, జాయింట్ సెక్రెటరీ దాడి బిక్షపతి, జనగాం జిల్లా అధ్యక్షుడు యు. నరేందర్, మహబూబ్ బాద్ జిల్లా అధ్యక్షులు ఉదయ్ ధీర్, కార్యదర్శి సతీష్ చారి, భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సంతోష్, కార్యదర్శి దొమ్మాటి రవి, ఉపాధ్యక్షులు బండారి రాజు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా సమావేశం ములుగులో జరిగింది. టిఎస్ జెయు రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శిగా మాట్ల సంపత్, కార్యవర్గ సభ్యులుగా గంద్రాతి విజయాకర్, టిఎస్ జెయు మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తాటికొండ రజిని, ఉపాధ్యక్షురాలుగా పోచంపల్లి రజిత లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సభ్యులు ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా యూనియన్ సభ్యులు చల్లూరు మహేందర్ పెండం బిక్షపతి, ధనుంజయ్, రాము తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తాం.

### పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క).



**ములుగు జిల్లా ప్రతినిధి జులై 18 (పల్లె వెలుగు న్యూస్)** రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం చేసేందుకు ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. శుక్రవారం తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ (టిఎస్ జెయు) ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో టిఎస్ జెయు రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నారగౌని, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, ఎన్ యుజె (ఐ) జాతీయ కార్యదర్శి మెరుగు చంద్రమోహన్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీలు పావుశెట్టి శ్రీనివాస్, నాగపురి నాగరాజ్, ములుగు జిల్లా అధ్యక్షులు చల్లగురుగుల రాజు, ప్రధాన కార్యదర్శి సంఘ రంజిత్ కుమార్, ఉపాధ్యక్షులు నాగపురి హరినాథ్ గౌడ్, వరంగల్ జిల్లా అధ్యక్షులు కందికొండ మోహన్, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు రాము, ప్రధాన కార్యదర్శి హరికృష్ణ, జాయింట్ సెక్రెటరీ దాడి బిక్షపతి, జనగాం జిల్లా అధ్యక్షుడు యు. నరేందర్, మహబూబ్ బాద్ జిల్లా అధ్యక్షులు ఉదయ్ ధీర్, కార్యదర్శి సతీష్ చారి, భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సంతోష్, కార్యదర్శి దొమ్మాటి రవి, ఉపాధ్యక్షులు బండారి రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా సమావేశం ములుగులో జరిగింది. టిఎస్ జెయు రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శిగా మాట్ల సంపత్, కార్యవర్గ సభ్యులుగా గంద్రాతి విజయాకర్, టిఎస్ జెయు మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తాటికొండ రజిని, ఉపాధ్యక్షురాలుగా పోచంపల్లి రజిత లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సభ్యులు ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా యూనియన్ సభ్యులు చల్లూరు మహేందర్ పెండం బిక్షపతి, ధనుంజయ్, రాము తదితరులు పాల్గొన్నారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం :మంత్రి సీతక్క



## ప్రజా ప్రభుత్వం ఆడబిడ్డల ప్రభుత్వం :ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**భూపాలపల్లి జూలై 18 పల్లె వెలుగు ప్రతినిధి:** కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి,మహిళా,శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.శుక్రవారం చిట్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో గ్రామీణ అభివృద్ధి శాఖ, సెర్ఫ్ అధ్వర్యంలో భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అధ్యక్షతన జరిగిన ఇందిరా మహిళా శక్తి సంబురాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సీతక్క మాట్లాడుతూ..కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం మహిళల ఆర్థికా భివృద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు.మహిళలు సరికొత్త ఆలోచనలతో నూతన వ్యాపారాలు చేపట్టి అభివృద్ధి చెందాలని సూచించారు.మహిళలు తమ ఆలోచనలను ప్రభుత్వంతో పంచుకోవాలని ఆ ఆలోచనలకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని వ్యాపారులుగా ఎదగాలని ఆకాంక్షించారు.మహిళలకు పొదుపు సంఘాల ద్వారా వడ్డీ లేని రుణాలను అందజేస్తున్నామని, ప్రతి ఒక్కరు మహిళా సంఘాలలో సభ్యులుగా ఉండాలని తెలిపారు.మహిళలు లేకుంటే సమాజం లేదని, ఆనాటి తరం ఉక్కు మహిళా ఇందిరమ్మ పాకిస్థాన్ ను గజ గజ వణికించిందని స్పష్టం చేసారు.ఇందిరమ్మ మహిళా సంఘంలో సభ్యులుగా వుండడం వల్ల వడ్డీ లేకుండానే బ్యాంకుల ద్వారా రుణాలు అందిస్తున్నామని తెలిపారు.రాష్ట్రంలో పేదరికం వుండొద్దు అంటే మహిళాల చేతిలో ఎప్పుడూ డబ్బులు ఉండాలని భావించిన ప్రభుత్వం రాష్ట్ర రాజధాని శిల్పా రామంలో 300 కోట్లు తో నిర్మించిన స్టాల్ లో మహిళలు తయారు చేసిన వస్తువులను విక్రయించేందుకు దుకాణాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవడానికి డబ్బులు ఇచ్చి ఆ ఇంటికి ఓనర్ ను మహిళను చేస్తున్నామని అన్నారు. సంగంలో సభ్యులుగా ఉన్న మహిళ మహిళ మరణిస్తే 2 రుణ మాఫీ చేస్తున్నామని తెలిపారు. 60 ఏళ్లు దాటిన మహిళలను కూడా సంఘం లో సభ్యులుగా చేర్పిస్తున్నామని, అలాగే తల్లిదండ్రులు లేని 16 సంవత్సరాలు నిండిన యువతులను సంగంలో చేర్చుతున్నామని తెలిపారు. అమ్మ చేతి వంటకు కేరాఫ్ అడ్రస్ ఇందిర మహిళా శక్తి అని, అందుకే ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు ప్రారంభించామని తెలిపారు.గోదాంలు, మిల్లులు,పెట్రోల్ బంకులు, కోళ్ల ఫామ్ లు, రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు, సోలార్ విద్యుత్తు, ఆర్టీసీ బస్సులు ఇలా అనేక రకాల వ్యాపార సదుపాయాలు మహిళా సంఘాలకు కల్పిస్తున్నామని స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 26 వేల కోట్ల రుణాలు ఇచ్చామని, క్రమశిక్షణతో తిరిగి చెల్లింపు చేశారని అలాంటి సంఘాల కు వడ్డీ మాఫీ చేసి తిరిగి చెల్లిస్తున్నామని తెలిపారు. పేదరిక నిర్మూలన జరగాలని, మహిళలు సంతోషంగా ఉండాలని, మహిళ సంతోషంగా ఉంటేనే ఆ కుటుంబం క్షేమంగా ఉంటుందని, పిల్లలను బాగా చదిస్తారని వివరించారు.నియోజకవర్గంలో 6 బస్సులు ఆర్టీసీకి మహిళా సంఘాల ద్వారా ఇచ్చామని ప్రతి నెలా ఒక్కో బస్సుకు 70 వేల రూపాయలు ఆర్టీసీ చెల్లిస్తున్నట్లు తెలిపారు. సంగంలో సభ్యురాలు ప్రమాద వశాత్తు మరణిస్తే 10 లక్షలు ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు.మహిళలు మార్కెట్లో డిమాండ్ ఉన్న వస్తువుల వ్యాపారాలు చేసేందుకు శిక్షణ ఇస్తామని అన్నారు. మహిళా సంఘాలల్లో రాష్ట్ర వ్యాప్తంగా 67 లక్షల మంది మహిళలు ఉన్నారని, అర్హులైన ప్రతి ఒక్కరూమహిళా సంఘలాలలో సభ్యులుగా చేరాలని సూచించారు.

**శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ**

ప్రజా ప్రభుత్వం ఆడబిడ్డల ప్రభుత్వం అని తెలిపారు.ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల కాలంలో మహిళల ఆర్థికాభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. మండలానికి ఒకటి చొప్పున బస్సు ఇస్తున్నామని అన్నారు. నైనిపాక లో 4 ఎకరాలలో సోలార్ విద్యుత్తు ప్లాంటు ఏర్పాటు చేస్తున్నామని,విద్యుత్తు ప్రభుత్వమే కొనుగోలు చేసి సంఘాలను నిధులు మంజూరు చేస్తుందని తెలిపారు.అన్ని మండలాల్లో ప్రభుత్వ భూములను గుర్తించి మహిళా సంఘాల పేరున పెట్రోల్ బంకులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.అంతేకాకుండా మహిళా సంఘాల పేరున మూడు సోలార్ విద్యుత్ ప్లాంటులు కూడా ఏర్పాటు చేయనున్నామని అన్నారు.మహిళ సంఘాల ద్వారా దాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం తో పాటు ఆరోగ్య శ్రీని 10 లక్షలకు పెంచినట్లు తెలిపారు.మిగులు రాష్ట్రాన్ని గత ప్రభుత్వం అప్పులు పాలు చేసినా,చేసిన అప్పులకు వడ్డీ చెల్లిస్తూ సంక్షేమ కార్యక్రమాలు పెద్ద ఎత్తున అమలు చేస్తున్నామని తెలిపారు.నియోజకవర్గంలో 6700 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెల్లించామని, అలాగే నిమ్స్ లో అంచనాలు వేయించి ఆరోగ్య శ్రీ కవరు కానీ 1100 మందికి ఉచిత వైద్య సేవలు అందించామని తెలిపారు.చదువుకున్న విద్యావంతులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని అన్నారు.ధనవంతులు తినే బియ్యమే పేదలు తినాలన్న సంకల్పంతో సంవత్సరానికి 4 వేల




కోట్ల రూపాయలు భారం పడుతున్నా పేదలకు సన్న బియ్యం ఇస్తున్నామని తెలిపారు. సన్న దాన్యం పండించిన రైతులకు బోనస్ చెల్లించామని పేర్కొన్నారు.ఆనాడు వై ఎస్ రాజశేఖర రెడ్డి రైతులకు ఉచిత విద్యుత్తునిచ్చారని, నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదకల ఇళ్లకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని ఇప్పటి వరకు గృహజ్యోతి ఉచిత విద్యుత్తుకు 280 కోట్లు చెల్లించామని అన్నారు.పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్న లక్ష్యంతో గాంధీనగర్ వద్ద ఇంటిగ్రేటెడ్ మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణము చేపట్టనున్నామని తెలిపారు.గత ప్రభుత్వ హయాంలో వరదలు సందర్భంగా 6 గురు వ్యక్తులు, 1190 జీవాలు మరణించాయని, 124 చెరువులు తెగిపోయాయని ఆనాడు ముఖ్యమంత్రి పరామర్శించలేదని,తమ ప్రభుత్వం ఏర్పాటు తదుపరి మరణించిన వ్యక్తులకు, జీవాలకు పరిహారం, అలాగే తెగిన చెరువులకు 30.70 కోట్లతో మరమ్మతులు చేసి పంట పొలాలకు సాగు నీరు అందించామని తెలిపారు. జిల్లాలో ఇసుక దందాకు చెక్ పెట్టామని,ప్రజలకు సులభంగా ఇసుక లభ్యమయ్యేలా చర్యలు తీసుకున్నట్లు వివరించారు. 6.60 కోట్లతో గోరి కొత్తపల్లి, గణపురం మండలాల్ల్ ఎంపిడిఓ కార్యాలయాలు నిర్మాణము చేసినట్లు తెలిపారు. 100 కోట్లుతో దెబ్బ తిన్న రహదారులు మరమ్మతులు చేశామని, 5.50 కోట్లతో జిల్లాసమాఖ్య భవన నిర్మాణం చేపట్టినట్లు వివరించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ... మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు ఏర్పాటు ద్వారా పాఠశాలల్లో సౌకర్యాలు కల్పన పనులు, విద్యార్థుల కు యూనిఫామ్స్ కుట్టు పనులు, 6 ఇందిరా మహిళా శక్తి క్యాంటీలు, మొబైల్ చేపల విక్రయ వాహనం, చెల్పూర్ లో మిల్లెట్ యూనిట్ వంటి మహిళా సాధికారతకు చేపట్టినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత మేరకు మహిళలకు పథకాలు వర్తింపచేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సెర్ఫ్ డైరెక్టర్ రజని, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డిఆర్డీఓ బాలకృష్ణ, మండల ప్రత్యేక అధికారి వాలియా నాయక్, ఆర్డీఓ రవి,మార్కెట్ కమిటీ చైర్మన్లు శ్రీదేవి, కళ్యాణి, గ్రంధాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, సింగిలో విండో చైర్మన్లు, ఎంపిడిఓ జయశ్రీ, తహసీల్దార్ ఇమామ్ పాషా కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# కోవర్టులు బిఆర్ఎస్ పార్టీని వీడనం సంతోషకరం





## జడ్చర్ల పట్టణ కేంద్రంలోని గాంధీ చౌరస్తా వద్ద బిఆర్ఎస్ శ్రేణులు టపాకాయలు కాల్చి సంబరాలు

**పల్లెవెలుగు దినపత్రిక:** మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల మున్సిపాలిటీ కి చెందిన మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్పలత గారు, మున్సిపల్ 7 వ వార్డు కౌన్సిలర్ గుండు ఉమాదేవి గారు బిఆర్ఎస్ పార్టీని వీడి హైదరాబాద్ లోని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారు స్దానిక జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న నేపధ్యంలో జడ్చర్ల బిఆర్ఎస్ పట్టణ యువ నాయకులు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు జడ్చర్ల పట్టణ పరిధిలోని పాత బజార్ గాంధీ చౌరస్తా లో బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు,ఈ సందర్భంగా మాజీ మార్కెట్ డైరెక్టర్ మహ్మద్ సుభాన్ గారు మాట్లాడుతూ జడ్చర్ల మున్సిపల్ చైర్మన్ స్వలాభం కోసం పార్టీ మారిందని ఆరోపించారు, మాజీ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డి గారి పుణ్యమా అని కౌన్సిలర్లు గా గెలిచారని పేర్కొన్నారు, పార్టీకి పట్టిన శని వదిలిందని అన్నారు, 4 సంవత్సరాల కౌన్సిలర్ గా వుండి ఉమాదేవి గారు 4తట్టలు మట్టి పోయలేదు బిఆర్ఎస్ పార్టీ నాయకులు:శ్రీనివాస్ యదవ్ గారు శ్రీనివాస్ యాదవ్ గారు మాట్లాడుతూ 7 వ వార్డు కౌన్సిలర్ ఉమాదేవి గారు ఏ రోజు కూడా వార్డులో పర్యటించి అభివృద్ధి చేసిందేమీ లేదని అన్నారు, మాజీ సర్పంచ్ గుండు వేంకటేశ్ గారు తన భూములను కాపాడుకోవడానికి సమయం సరిపోదని ఘాటుగా వ్యాఖ్యానించారు, గుండు వేంకటేశ్ గిరి వల్ల బిఆర్ఎస్ పార్టీ కి వున్న క్యాడర్ ఓటు బ్యాంకు పడిపోయిందని శ్రీనివాస్ యాదవ్ గారు పేర్కొన్నారు, ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడు కాదని అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న గుండు వేంకటేశ్ పార్టీ మారడం సంతోషకరమని పేర్కొన్నారు, నాలుగు సంవత్సరాల కౌన్సిలర్ గా వుండి నాలుగు తట్టలు మట్టి పోయలేదని శ్రీనివాస్ యాదవ్ గారు అన్నారు,2023 ఎన్నికల కోవర్టులతో లక్ష్మారెడ్డి గారు ఓటమి పాలయ్యారు అని పేర్కొన్నారు, అంజిబాబు గారు మాట్లాడుతూ మాజీ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డి గారు ప్రజాదరణ పొందిన నాయకుడు నాలుగురు పార్టీ నుంచి పోతే నష్టం ఏమి లేదని అన్నారు, కొందరు పార్టీ మారిన పార్టీ కి కొత్త రక్తం నింపే శక్తి లక్ష్మారెడ్డి సార్ గారికి వుందని పేర్కొన్నారు, స్వలాభం కోసం వచ్చిన వారు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకునే వారు పార్టీకి ద్రోహం చేశారని ఆయన అన్నారు

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**కల్వకుర్తి జులై18 పల్లె వెలుగు దినపత్రిక** కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ కాలనీకి చెందిన అందేపాకుల ఇద్దయ్య మృతి చెందాడు ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ బావండ్ల మంజుల మధు మృతుడు అద్దెపాకుల ఇద్దయ్య కుటుంబానికి 5000/-రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా బావండ్ల మధు మాట్లాడుతూ బాధిత కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మబ్బు సాయిలు గోపాల్ రామకృష్ణ నేరటి మల్లేష్ విష్ణు సామ మనోహర్ అంజి తదితరులున్నారు

# పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి

## ఏఐఎస్ఎఫ్ రాష్ట ప్రధాన కార్యదర్శి పుట్ట లక్ష్మణ్




**నారాయణఖేడ్ జులై/18/ పల్లె వెలుగు** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలోని ఐబి గెస్ట్ హౌస్ లో శుక్రవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులు లాటి తూటాలకు బలి అయ్యి స్వరాష్ట్రం సాధించాక గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం కేజీ టు పీజీ విద్యను అందిస్తామని ప్రగల్బాలు పలికి విద్యావ్యవస్థను పూర్తిగా ప్రైవేటీకరణకు ప్రోత్సహించింది అన్నారు. అంతేకాకుండా గత 16 నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి కూడా గత ప్రభుత్వ చేసిన పొరపాట్లు చేస్తూ విద్యార్థులకు రావాల్సిన పెండింగ్ బకాయిలు ఎనిమిది వేల కోట్ల రూపాయలు పెండింగ్లో ఉండడం వలన విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. అంతేకాకుండా ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలు యూనివర్సిటీలలో మౌలిక సదుపాయాల విషయంలో ఏమాత్రం సిద్ధ వహించకపోవడం దారుణం అన్నారు. విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలుచేసి విద్యార్థులని ఆదుకోవాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే విద్య శాఖ మంత్రిని కేటాయించి విద్యారంగాన్ని అభివృద్ధి పరచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చైతన్య,జిల్లా కార్యదర్శి దత్తు రెడ్డి అశోక్ ఇసాక్ సతీష్ ప్రతాప్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మంద కృష్ణమాదిగ 25 న భూపాలపల్లి రాక

## వేలాదిగా తరలి రండి మీ హక్కులను సాధించుకోండి

## ఏం అర్ పి యస్ జిల్లా ఇన్చార్జి రుద్ర రాపు రామచందర్

## విహెచ్పిఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ అబ్బోరి వినోద్ రెడ్డి



**భూపాలపల్లి జూలై 18 పల్లె వెలుగు ప్రతినిధి:** జిల్లాలోని వికలాంగుల జిల్లా సదస్సు కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కో ఇన్చార్జి అంబాల చంద్రమౌళి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయగా జిల్లా కో ఇన్చార్జి అంబాల చంద్రమౌళి మాదిగ మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లాకు మంద మందకృష్ణ మాదిగ రానున్న సందర్భంగా వికలాంగులు అత్యధిక సంఖ్యలో వచ్చి విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ను తప్పి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం మాట తప్పారని వికలాంగులకు 6000 వితంతువులకు వృద్ధులకు 4000రూ.పెన్షన్ ఇవ్వాలని రిజర్వేషన్లు నాలుగు శాతం రాజకీయంగా సంక్షేమాలు అమలు చేయాలని వారి ఆత్మాభిమానాన్ని కించపరిచే విధంగా చూస్తే ఊరుకునేది లేదని వికలాంగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వారి డిమాండ్ల ను నెరవేర్చాలని పిలుపునిచ్చారు. మరియు ముఖ్యఅతిథిగా రుద్రారపు రామచంద్రం మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ 25న రానున్న తరుణంలో గ్రామాల్లోని వికలాంగులు వితంతువులు వృద్ధులు అధిక సంఖ్యలో పాల్గొని తమ సమస్యల పైన పోరాటానికి మరో మారు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులను మోసం చేయటం లో మొదటి అడుగులో వుందని మ్యానిఫెస్టోలో పెట్టినా హామి ఇంత వరకూ అమలు చేయక పోవడం చాలా హీనమైన చర్య అని దివ్యంగులకు ఇచ్చిన మాట కూడా నిలపెట్టుకోలేదని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వికలాంగులకు న్యాయం చెయ్యాలని అదే కాకుండా . మంద కృష్ణమాదిగ భూపాలపల్లి కి రానున్న తరుణంలో వికలాంగుల ఆత్మగౌరవాన్ని మరో మారు సాటి చెప్పేలా ఉండాలని అన్నారు.వి ఎచ్ పి ఎస్ .జిల్లా ఇన్చార్జి వినోద్ రెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలోని వికలాంగులు వృద్ధులు వితంతువులకు అండగా ఎమ్మార్పీఎస్ శ్రేణులు మన కోసం తమ విలువైన సమయాన్ని వెచ్చించి మరో మారు మన వెను వెంట ఉండటానికి సిద్ధంగా ఉన్నారని జిల్లాలోని వికలాంగుల సమాజం పెద్ద మొత్తంలో భూపాలపల్లి నీ చుట్టు ముట్టేలా తరలిరావాలని మందకృష్ణ మాదిగ వస్తున్న సందర్భంగా ఆ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వి ఎచ్ పి యస్ జిల్లా అధ్యక్షులు మాచర్ల. వంశి క్రిష్ణ గౌడ్ ఎం ఎస్ పి జిల్లా నాయకులు బొల్లి బాబు మాదిగ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ జిల్లా సీనియర్ నాయకులు నోముల శ్రీనివాస్ మాదిగ. గాజుల భిక్షపతి మాదిగ. మరియు ఎం అర్ పి యస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కేసారపు నరేష్ మాదిగ వి హెచ్ పి యస్. దుర్గం శంకరయ్య . పంచిక కుమార్ యాదవ్ విహెచ్పిఎస్ నాయకులు మాదిగ జిల్లా యూత్ అధ్యక్షుడు. మంద తిరుపతి మాదిగ ఎంఎస్పి భూపాలపల్లి మండల అధ్యక్షులు ఎర్ర భద్రయ్య మాదిగ ఎమ్మెస్పీ భూపాలపల్లి టౌన్ అధ్యక్షులు రేణి కుంట్ల రవి మాదిగ భూపాలపల్లి ఎమ్మార్పీఎస్ టౌన్ ప్రధాన కార్యదర్శి మంచినీళ్ళ వైకుంఠం మాదిగ నేర్పటి పాణి,మహాదేవపూర్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ. వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు వీరగంటి సమ్మయ్య . మహ ముత్తారం ఇన్చార్జి జిల్లెల నాగరాజు మాదిగ కో ఇన్చార్జి సమ్మయ్య మాదిగ. కటారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మంతెన చిరంజీవి మాదిగ. వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు మండల. గోగే రవీందర్ . చిట్యాల ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దొడ్డ శంకర్ మాదిగ. గొరికొత్తపల్లి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బట్టు శ్రీనివాస్ మాదిగ కుంట్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ పోలీస్ పోలీస్ శాఖలో విషాదం...పోలీస్ ట్రైనింగ్ సెంటర్ డిఎస్పీ మహేష్ గుండెపోటుతో మృతి



**ఉమ్మడి కరీంనగర్ జిల్లా జూలై 18 పల్లె వెలుగు ప్రతినిధి:** ప్రస్తుత హుజురాబాద్ ఏసిపి మాధవి భర్త ట్రైనింగ్ సెంటర్ డిఎస్పీ మహేష్ కరీంనగర్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ లో డిఎస్పీగా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన సతీమణి మాధవి హుజురాబాద్ లో ఏసిపిగా పని చేస్తున్నారు. ఆదర్శ దంపతులుగా ఉన్న ఆ కుటుంబంలో హాట్ స్ట్రోక్ విషాదాన్ని నింపింది., హుజురాబాద్ లో తన భార్య ఏసిపి మాధవి వద్దకు వెళ్ళిన మహేష్ బాబు ఒక్కసారిగా గుండెపోటుకు గురి కావడంతో వెంటనే హుజరాబాద్ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ప్రాణాలు కోల్పోవడంతో ఏసిపి మాధవి తో పాటు పోలీస్ కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. ఎస్సై నుంచి ఇద్దరు ఒకేసారి సిఐ గా డీఎస్పీగా ప్రమోషన్ పొంది పలుచోట్ల పనిచేసి ఫ్రెండ్లీ పోలీసుగా పలువురి మన్ననలు అందుకున్నారు. డీఎస్పీ మహేష్ బాబు మృతితో సిపి గౌస్ ఆలం తో పాటు పలువురు పోలీసు అధికారులు దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ ఆయన కుటుంబానికి ప్రగాడ సంతాపం సానుభూతి తెలిపారు. ఏసిపి మాధవిని ఓదార్చారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులతో పేదలకు లబ్ది చేకూరుస్తున్నాం

# కౌశిక్ రెడ్డికి రేవంత్ రెడ్డి అంటే భయం



## అందుకే సీఎం ఫోటో లేకుండా చెక్కుల పంపిణీ

## పదేళ్ల నిరీక్షణ తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రేషన్ కార్డుల పంపిణీ

## ఏకే 47 అయి జనాలను హింసిస్తావా?

## కాంగ్రెస్ లో ఉన్నప్పుడే కౌశిక్ రెడ్డిపై అనేక కేసులు

## జమ్మికుంట,వీణవంక,జమ్మికుంట మండలాల పరిధిలోనీ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

**హుజురాబాద్ జూలై 18 పల్లె వెలుగు ప్రతినిధి:** జనాల సమస్యలు పట్టించుకోవడానికి సమయం లేదు కానీ,నాపై కన్ను పెడితే ఏకే 47 గన్ను అవుతానని సోషల్ మీడియాలో రీల్స్ చేసుకుంటూ,ఆ గన్ను ప్రజలపై గురి పెట్టడానికి తిరుగుతున్నాడని కౌశిక్ రెడ్డిపై మండిపడ్డారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.శుక్రవారం రోజున జమ్మికుంట పట్టణంలోని వినాయక గార్డెన్స్ లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు.జమ్మికుంట మండలానికి సంబంధించి 17 చెక్కులు,పట్టణానికి 18,వీణవంక మండలానికి సంబంధించి 26 మందికి 23 లక్షల విలువ చేసే చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.చెక్కులు అందుకున్న లబ్ధిదారులు వెంటనే బ్యాంకులో డిపాజిట్ చేసుకోవాలని కోరారు.అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ పదేళ్ళులో చేయలేని అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 18 నెలల్లో చేసి చూపెట్టామని,పదేళ్ళు అధికారంలో ఉండి రేషన్ కార్డులు ఇవ్వలేకపోయారని తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే హుజురాబాద్ నియోజవర్గానికి నూతనంగా 8,700 రేషన్ కార్డులు ఇచ్చామని,12 వేల మందికి రేషన్ కార్డులో నెంబర్ ఆడిషన్స్ ఇచ్చామని ఇది ప్రజా ప్రభుత్వమని అన్నారు.కాంగ్రెస్ పాలనలో రైతు భరోసా,రైతు రుణమాఫీ,సన్నవడ్లకు బోనస్,సన్నబియ్యం,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్,మహిళలకు ఉచిత బస్ సౌకర్యం లాంటివి పథకాలు ప్రవేశపెట్టమని ఇది చరిత్ర మరువని నిజం అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు కౌశిక్ రెడ్డిపై కక్ష్యపూరితంగా వ్యవహరించలేదని తన ప్రవర్తన వలన కేసులు అవుతున్నాయని,కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ లో ఉన్నప్పుడే టిఆర్ఎస్ పార్టీ కేసులు పెట్టారని గుర్తు చేశారు.

**సీఎం రేవంత్ రెడ్డి అంటే కౌశిక్ రెడ్డికి భయం..** సీఎం రేవంత్ రెడ్డి అంటే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి భయమని అందుకే సీఎం రిలీఫ్ ఫండ్ ఇచ్చే సమయంలో రేవంత్ రెడ్డి ఫోటో తీసి పంపిణీ చేస్తున్నారని,ప్రోటోకాల్,ప్రోటోకాల్ అని చెప్పుకుంటూ తిరిగే కౌశిక్ రెడ్డికి సీఎం ఫోటో లేకుండా చెక్కుల పంపిణీ చేయడం ప్రోటోకాల్ ఆ అని ప్రశ్నించారు?.సమయానికి చెక్కులు ఇవ్వకుండా ప్రజలను ఇబ్బంది పెడుతున్నాడని,వచ్చిన చెక్కులను ఎందుకు దాచిపెట్టుకుంటున్నాడనీ, ఏం నొప్పి వస్తుందని ప్రశ్నించారు.లబ్ధిదారులను ఇబ్బంది పెట్టొద్దని చెక్కులు వచ్చిన వెంటనే అందజేయాలని అధికారులకు సూచించారు.



# సీఎం సహాయనిధి చెక్కు అందజేత



**కల్వకుర్తి జులై 18 పల్లె వెలుగు దినపత్రిక** కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలోని సంకటోనిపల్లి గ్రామానికి చెందిన వసంత భవనేష్లి కామినేని హాస్పిటల్ లో గత నెలలో చిన్న సర్జరీజరిగింది , కల్వకుర్తి %మీూా% శ్రీ కసిరెడ్డి నారాయణ రెడ్డిలి గారి సహకారం తో ప్రభుత్వం తరపున %జవీ=ఖీ% నిధులనుండి హాస్పటల్ ఖర్చుల నిమిత్తం 48.000 వేల రూపాయలు మంజూరు చేసి చెక్కు ఇవ్వడం జరిగింది ఇయొక్క కార్యక్రమంలో పాల్గొని భాగస్వామీ అయినటువంటి వారు తాళ్ల రవీందర్ ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంగిశెట్టి శేఖర్, కమఠం శివ గార్లు పాల్గొన్నారు %జవీ=ఖీ% నీ అందరు సద్వినియోగం చేసుకోవాలి అని ప్రభుత్వం తరుపున కోరడం జరిగింది

# గుర్రపు డెక్క ద్వారా తయారుచేసే వర్మీ కంపోస్టులో

## ఎక్కువ పోషక విలువలు ఉంటాయి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి






**ఆకివీడు:చీఫ్ బ్యూరో జూలై 18, పల్లె వెలుగు** గుర్రపుడెక్కతో తయారుచేసిన వర్మీ కంపోస్ట్ ను రైతులు విరివిగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ఆకివీడు మండలం సిద్దాపురం గ్రామంలో గ్రామ సమైక్య సభ్యులు గుర్రపు డెక్క ద్వారా తయారు చేస్తున్న వర్మీ కంపోస్ట్ యూనిట్ ను శుక్రవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సందర్శించారు. తొలుత గ్రామ సమైక్య సభ్యులతో మాట్లాడుతూ తయారీ విధానాన్ని, ఎంతమంది యూనిట్ లో పనిచేస్తున్నారు, ఎన్ని రోజులకు కంపోస్ట్ తయారవుతుంది తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలోని మూడు ప్రాంతాల్లో .. భీమవరం మండలం గొల్లవానితిప్ప, పాలకోడేరు మండలం గొల్లలకోడేరు, ఆకువీడు మండలం సిద్దాపురం గ్రామాల్లో మండల, గ్రామ సమైక్య సభ్యుల ద్వారా గుర్రపు డెక్క తో వర్మీ కంపోస్ట్ తయారీ యూనిట్లను ప్రయోగాత్మకంగా ప్రారంభించి నిర్వహించడం జరుగుతుందన్నారు. గుర్రపు డెక్క ద్వారా తయారుచేసే వర్మీ కంపోస్ట్ లో ఎక్కువ పోషక విలువలు ఉంటాయని, వాటిలో నైట్రోజన్, ఫాస్పరస్, పొటాషియం, క్యాల్షియం వంటి విలువైన పోషక విలువలు ఉన్నాయన్నారు. ఈ వర్మీ కంపోస్ట్ ను చేపలు, రొయ్యలు, పీతలు చెరువులలో వినియోగించుకోవచ్చని, అలానే ఉద్యానవన పంటలకు, వరి పొలాలలో వినియోగించుకుంటే చాలా ప్రయోజనాలు పొందవచ్చు అన్నారు. కిలో ఒక్కంటికి రూ.12/- నుండి రూ.15/- వరకు ధరను నిర్ణయించడం జరిగిందన్నారు. టన్ను ఒక్కంటికి ధర రూ.12 వేలుగా ఉందన్నారు. ప్రస్తుతం ఒక్కొక్క యూనిట్ లో ఆరు టన్నుల వరకు వర్మీ కంపోస్ట్ అందుబాటులో ఉందని తెలిపారు. నేడు ఆకివీడు మండలం సిద్దాపురం గ్రామంలో అమ్మకాలను ప్రారంభించడం జరిగిందని, అమ్మ కాలు ప్రారంభాని కంటే ముందుగానే, వర్మీ కంపోస్ట్ ను బల్క్ గా ఒక రైతు బుక్ చేసుకున్నట్లు సమైక్య సభ్యులు తెలియజేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. గొల్లలకోడేరు లో కూడా వర్మీ కంపోస్ట్ అమ్మకాలను ప్రారంభించడం జరిగిందని, పది రోజుల తర్వాత గొల్లవాని తిప్పలో వర్మీ కంపోస్ట్ అమ్మకాలు ప్రారంభించడం జరుగుతుందన్నారు. వర్మీ కంపోస్ట్ తయారి వలన ఒక్కొక్క యూనిట్ లో 20 మందికి 50 రోజులు పాటు పని ఉంటుందని తెలిపారు. వర్మీ కంపోస్ట్ తయారు కావడానికి సుమారు రెండు, మూడు మాసాల సమయం పడుతుందన్నారు. నిరంతరాయంగా యూనిట్ లో పనిచేయాల్సిన అవసరం ఉండదని వారానికి రెండు మూడు రోజులు పని చేస్తే సరిపోతుంది అన్నారు. వర్మీ కంపోస్ట్ మార్కెటింగ్ ను వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధక శాఖలు చేపట్టాలని సూచించారు. మహిళా సమైక్య సభ్యులకు అదనపు ఆదాయంతో పాటు, రైతులకు మంచి ప్రయోజనంగా ఉంటుందని, అలాగే గుర్రపు డెక్క కారణంగా ఎదుర్కొంటున్న సాగునీటి ఇబ్బందులు తొలగిపోతాయని, బహుళ ప్రయోజనంగా ఉంటుందన్నారు. ఈ సందర్భంలో డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎంఎస్ఎస్ వేణుగోపాల్, ఆకివీడు ఏపీఎం జి.శేషవేణి, ఎఫ్పిఓ సిసి బాలాజీ, సిసి కృష్ణ, మండల గ్రామ సమైక్య ప్రెసిడెంట్, సభ్యులు, తాహల్దార్ ఎం.వెంకటేశ్వరరావు, ఎంపీడీవో ఈ.మార్కండేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు. .

## రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయాలి

### మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్




**భూపాలపల్లి జులై 18 పల్లె వెలుగు ప్రతినిధి:** ఖరీఫ్ సీజన్లో రైతులకు అవసరమైన మేరకు యూరియా సరఫరా చేయాలని యూరియా కోసం రైతులు క్యూ లైన్ లలో నిలబడి తీసుకునే పరిస్థితులు వచ్చాయని మంథని బి.ఆర్.ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ఆరోపించారు. కాటారం మండలంలో పలు కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. శుక్రవారం కాటారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ఎదుట యూరియా కోసం క్యూలైన్లో నిల్చున్న రైతులతో మాట్లాడారు. రెండు మూడు రోజులుగా యూరియా కోసం లైన్లో నిల్చుంటున్నామని తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారరని పుట్ట మధు అన్నారు. ఈ ప్రాంత ప్రజల కష్టాలను, సమస్యలను ప్రభుత్వానికి, స్థానిక ఎమ్మెల్యేకు చెప్పినా స్పందించడం లేదన్నారు. ఇంత పెద్ద సమాజంలో ఎక్కువ సంఖ్యలో ఉన్న వ్యవసాయ కూలీలు, రైతులు, కార్మికులు మూడు ఓట్లు ఉన్న మీ కుటుంబాన్ని అనేక మార్లు ఆదరించి అవకాశం కల్పించినా మా గురించి ఆలోచన చేయడం లేదని చెప్తున్నా పట్టించుకోవడం లేదని ఆయన విమర్శించారు, ఎప్పుడుఓట్లు వచ్చినా కాటారం మండల ప్రజలకు దుద్దిళ్ల కుటుంబానికి వేలలో మెజార్టీ ఇస్తున్నారని, మెజార్టీ ఇచ్చే కాటారం ప్రజల గోస మంత్రికి పట్టదా అని ఆయన ప్రశ్నించారు. అధికారం, మంత్రి పదవి వచ్చేందుకు కారణమైన కాటారం ప్రజల గురించి ఎందుకు ఆలోచన చేయడం లేదన్నారు. వర్షాభావ పరిస్థితులు నెలకొనడం మూలంగా ఇంకా పూర్తి స్థాయిలో వరి నాట్లు కాలేదని, ఈ సమయంలోనే రైతులు ఇలా క్యూలైన్లలో రోజుల తరబడి నిలబడితే నాట్లు పూర్తి అయితే ఇంకా పరిస్థితి ఎలా ఉంటుందోమంత్రి ఆలోచన చేయాలన్నారు. దేశంలో తమ కుటుంబానికే కోట్లు సంపాదించుకుని ప్రజలను గాలికివదిలేసే నాయకుడు ఎవరైనా ఉన్నారా అంటే అది కేవలం మంథని ఎమ్మెల్యే అని ఆయన ఎద్దేవా చేశారు. ఈ సీజన్లో రైతులకు పచ్చిరొట్టే విత్తనాలు, పప్పు దినుసుల విత్తనాలు అందించడంలో ప్రభుత్వం విఫలం అయిందని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం, మంథని ఎమ్మెల్యే స్పందించి వరినాట్లు పూర్తయే సమయానికి రైతులకు సరిపడా యూరియను అందుబాటులోకి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు.

## "ఉర్దూ మీడియం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఎప్పుడొస్తాయో?"..

### ఉర్దూ విద్యార్థులకు పుస్తకాల కోసం ఎదురుచూపులు..

### నెల గడిచినా పుస్తకాలే లేవు తల్లిదండ్రుల ఆవేదన..

**పల్లె వెలుగు ,జూలై 18 వెలుగోడు:** పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉర్దూ మీడియం 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు పాఠ్యపుస్తకాలు లేక చదువుల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాఠశాలలు ప్రారంభమైన నెలరోజులు దాటుతున్నా ఇప్పటికీ టెక్స్ట్ బుక్కులు అందకపోవడం విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం చూపుతోందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వారు మాట్లాడుతూ, "విద్యా సంవత్సరం ప్రారంభమైపోయినా పాఠ్యపుస్తకాలే అందకపోతే మా పిల్లలు ఎలా చదవగలరు? తగిన పుస్తకాలు లేకపోవడం వల్ల వారు తరగతుల్లో బోధనను సరిగ్గా అనుసరించలేక పోతున్నారు. ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకొని పాఠ్యపుస్తకాలను అందజేయాలి" అని కోరారు. ఈ విషయమై మండల విద్యాధికారి బ్రహ్మంగాయక్‌ను సంప్రదించగా, "జిల్లావ్యాప్తంగా ఉర్దూ మీడియం విద్యార్థులకు లాంగ్వేజ్ టెక్స్ట్ బుక్కులు సరఫరా కాలేదు. అయితే వెలుగోడు మండల పరిధిలో ఉన్న వెలుగోడు మరియు రేగడగూడూరు ఉర్దూ పాఠశాలలకు అవసరమైన పాఠ్యపుస్తకాల ఇండెంట్‌ను ఇప్పటికే జిల్లా అధికారులకు పంపాం. జిల్లా కేంద్రం నుండి పుస్తకాలు వచ్చిన వెంటనే వాటిని విద్యార్థులకు పంపిణీ చేస్తాం" అని తెలిపారు. పాఠశాలలు ప్రారంభమైన వెంటనే పుస్తకాలు అందుబాటులో ఉండాల్సినప్పటికీ ఇంతవరకు అందకపోవడం, విద్యార్థుల చదువుపై ప్రభావం చూపిస్తోందని స్థానిక విద్యాభిమానులు పేర్కొంటున్నారు.

## పేదరికాన్ని రూపుమాపడమే ప్రభుత్వ లక్ష్యం



**మహానంది జూలై 18 పల్లె వెలుగు** పేదరికాన్ని రూపుమాపడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీడీవో మహబూబ్ దౌలా పేర్కొన్నారు.మహానంది మండల కేంద్రం తిమ్మాపురం గ్రామంలోని ఎంపీడీవో కార్యాలయంలో పీ 4 సర్వేపై పంచాయతీ సెక్రెటరీలు,డిజిటల్ అసిస్టెంట్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.బంగారు కుటుంబాలను ఆదుకునేందుకు మార్గదర్శిలు చేయూతను అందివ్వాలన్నారు.పీ 4 సర్వేపై విధి విధానాలను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఈవోఆర్డి నాగేంద్రుడు,అధికారులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలభిషేకం



**చిత్తూరు జిల్లా బ్యూరో, ( నంది పత్రిక) జూలై 18 కుప్పం:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అమరావతిలో అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ కు 6.8 ఎకరాల భూమిని మంజూరు చేసినందుకు కృతజ్ఞతగా కుప్పం పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీరాములు విగ్రహం వద్ద చంద్రబాబు చిత్రపటానికి శుక్రవారం పాలభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసం విద్యుత్ అదాలత్

### విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి..



**మహానంది జూలై 18 పల్లె వెలుగు –** మహానంది మండలంలోని గ్రామాల్లో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి నంద్యాల ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ కార్యాలయంలో శనివారం ఉదయం 11:30 నుంచి మధ్యాహ్నం 1:30 నిమిషాల వరకు విద్యుత్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని మండల విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి తెలిపారు.శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. విశ్రాంత న్యాయమూర్తి వి.శ్రీనివాస ఆంజనేయ మూర్తి అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.మహానంది మండలంలోని గ్రామాలకు చెందిన విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సమస్యలను పరిష్కరించుకునేందుకు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చిన ఘనత టిడిపిదే

### - సర్పంచ్ విజయకుమార్ ,జడ్ వెంకట్ రెడ్డి



**కొత్తపల్లి – పల్లె వెలుగు :** ఇచ్చిన వాగ్దానాల ను నెరవేర్చిన ఘనత టీడీపీకె సాధ్యమని సర్పంచ్ విజయకుమార్ మాజీ మండల కన్వీనర్ జెడ్ వెంకట్ రెడ్డి అన్నారు శుక్రవారం మండలంలోని సింగరాజు పల్లి గ్రామంలో 179 బూతునందు సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నందికొట్కూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త జయ సూర్య ఇచ్చిన సూచన మేరకు గ్రామాల్లో టిడిపి నాయకులు ఇంటింటికి తిరిగి తెలుగుదేశం ప్రభుత్వం చేసిన అభివృద్ధిని సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు రాష్ట్రంలో అధికారం చేపట్టిన వెంటనే అభివృద్ధి పనులకు నాంది పలికింది అన్నారు. అర్హులైన ప్రతి బిడ్డకి ఇచ్చిన మాట ప్రకారం తల్లికి వందనం తో బ్యాంకు ఖాతాలో జమ చేశారన్నారు పింఛన్లను ఒకేసారి వెయ్యి రూపాయలు పెంచిన ఘనత టిడిపిది అన్నారు గ్రామాల్లో పల్లె పండుగ పేరుతో గ్రామంలో సిసి రోడ్లు ఏర్పాటు చేశామన్నారు వచ్చే నెల నుండి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని అందుబాటులోకి చేస్తామన్నారు గ్రామాల్లో ఏవైనా సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామని అన్నారు కార్యక్రమంలో టిడిపి నాయకులు రవికుమార్, రాజరత్నం, లోకేష్ ,జ్ఞానసురుడు, రమేష్ ,రాజబాబు, జయన్న గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## సీమ నేలపై తెలుగుగంగ వల్ల సిరుల పంట



**శిరివెళ్ల :(పల్లె వెలుగు** బీడు భూములు ముళ్లపదలు వాగులు వక్కలు ఎత్తు పల్లాలు గల రాయలసీమ నేలపై తెలుగు గంగ ప్రాజెక్టు కారణంగా నేడు సిరుల పంటలు పుష్కలంగా పండిస్తున్నారని తెలుగంగ ప్రాజెక్టు చైర్మన్ చెన్నారెడ్డి గారి సంజీవ కుమార్ రెడ్డి పేర్కొన్నారు గండ్లేరు రిజర్వాయర్ వద్ద గంగమ్మకు జల హారతి ఇచ్చి దిగువ ప్రాంతానికి సాగునీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు చైర్మన్ మాట్లాడుతూ రైతులకు సకాలంలో సాగునీరు అందిస్తే పంటల సాగు వాతావరణానికి అనుకూలంగా సాగు చేస్తారన్న ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఆళ్లగడ్డ శాసన సభ్యురాలు భూమా అఖిల ప్రియ ఇటీవల తెలుగు గంగా శ్రీశైలం తదితర ప్రాజెక్టుల నుండి నీటిని విడుదల చేశారని అన్నారు. గన్నేరు రిజర్వాయర్ కింద వ్యవసాయాన్ని పండుగ చేయాలన్న సదుద్దేశంతో రైతన్నలకు పుష్కలంగా నీరు అందిస్తున్నామని అన్నారు. గన్నేరు రిజర్వాయర్ నుండి నీటి నీరు విడుదల చేయడంతో స్థానిక రైతులు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారని ఈ సందర్భంగా ప్రాజెక్టు చైర్మన్ సంజీవ కుమార్ రెడ్డి పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో డిసిబి చైర్మన్ సజ్జరెడ్డి తెలుగు గంగ అధికారులు సిబ్బంది రైతులు ప్రముఖులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి




**వెల్దండ జులై 18 (పల్లె వెలుగు దినపత్రిక)** మండల పరిధిలోని ద్యార్థి సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా వెల్దండ మండలం కోట్రగ్రామపంచాయతీ లో గల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమస్యలు తెలుసుకోవడానికి సర్వే చేయడం జరిగింది. అనంతరం విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకుని విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం కూడా చేయడం జరిగింది. ఈ సందర్భంగా %ూణూఖ% రాష్ట్ర ఉపాధ్యక్షులు సంతోష్ మాట్లాడుతూ పాఠశాల చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని, స్కూలుకు పెయింటింగ్ వేయించాలని, కోట్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో %శ్రీఖఎ ాజు, ాఱఎత్ఖుతీఎ% ఇంకా ఇతర సదుపాయాలు కల్పించాలని, ప్రాథమిక పాఠశాలల చుట్టూ కూడా ప్రహరీ గోడ నిర్మించాలని, వెల్దండ %వీజుూ% గారు కల్వకుర్తి %మీూూ% గారు స్పందించి ఈ సమస్యలన్నిటిని పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు వినోద్, మహేందర్ ,సిద్ధూ,రామ్ పాల్గొన్నారు.

## యాగంటేసుని సన్నిధిలో బీసీ ఇందిరమ్మ



**బనగానపల్లె జులై 18 పల్లె వెలుగు** యాగంటి ఉమామహేశ్వర్ల స్వామి వారి దర్శనార్థము రాష్ట్ర రోడ్డు భవనాలు శాఖ మాత్యులు బీసీ జనార్దనరెడ్డి సతీమణి బీసీ ఇందిరమ్మ శుక్రవారం యాగంటికి విచ్చేశారు. అక్కడున్న ఆలయ సిబ్బంది బి.సి.ఇందిరమ్మకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు ఆమెకు అందజేశారు. కార్యక్రమము లో ఆలయ ఈఓ డి.పాండురంగా రెడ్డి, యాగంటిపల్లె మౌళీశ్వర రెడ్డి, భరతుడు, శంకేశ్వర రెడ్డి,మల్లేష్ రెడ్డి, రామశేఖర్, తదితరులు అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



# ఎస్సార్ బీసీ కి నీటి విడుదల,





**ఆత్మకూరు,జులై 18 పల్లె వెలుగు** రాయలసీమ వెనుకబాటుతనాన్ని, కరువును శాశ్వతంగా నివారించేందుకు తెలుగుదేశం పార్టీ చిత్తశుద్ధితో పనిచేస్తుందని .. రాయలసీమను రతనాలసీమగా మార్చే ఏకైక వ్యక్తి తమ నాయకుడు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి మాత్రమే సాధ్యమని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు. నంద్యాల జిల్లా ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ పరిధిలో బానకచర్ల క్రాస్ రెగ్యులేటర్ కాంప్లెక్స్ లోని జి ఎన్ ఎస్ ఎస్ వరద కాలువ నుంచి ఎస్ ఆర్ బి సి కెనాల్కు మూడు గేట్ల ద్వారా దిగువకు 2500 క్యూసెక్కుల నీటిని మూడు గేట్ల ద్వారా దిగువకు విడుదల చేసి, గంగమ్మకు జల హారతి ఇచ్చి చీర సారె వాయనంసమర్పించారు. అనంతరం మంత్రి బీసీజనార్ధన్.రెడ్డిమీడియాతోమాట్లాడారు. ఈ ఏడాది రాష్ట్రచరిత్రలోనే ఎప్పుడు లేని విధంగా 30 రోజుల ముందుగానే కృష్ణా నదికి వరదలు రావడం.. పోతిరెడ్డిపాడు నుంచి బానకచర్ల క్రాస్ రెగ్యులేటర్ కు వచ్చిన వరద జలాలను తెలుగు గంగ, కే సి ఎస్కేప్ ఛానల్, ఎస్ ఆర్ బి సి గోరుకల్లు రిజర్వాయర్ లకు మళ్ళించుకోవడం రాయలసీమ 8 జిల్లాలలోని రైతులకు శుభ పరిణామముని మంత్రి బీసీ అన్నారు. గత ప్రభుత్వ పాపాలు శాపాలుగా మారడంతో గోరకల్లు రిజర్వాయర్ పూర్తిగా దెబ్బతినిందని అలాంటిది తెలుగుదేశం ప్రభుత్వంలో కోట్లాది రూపాయలను ఖర్చు చేసిగోరకల్లురిజర్వాయర్ ను మరమ్మతులు చేపట్టి 12 టీఎంసీల నీటిని ఈసారి నిలువ చేస్తామని మంత్రి పేర్కొన్నారు. ఆనాటి ఎన్టీరామారావు నుంచిఈనాటి చంద్రబాబు నాయుడు వరకు రాయలసీమవెనకబాటు పై ఎంతో కష్టపడి సాగునీటిని అందిస్తున్న ఏకైకపార్టీ తెలుగుదేశమేనని మంత్రిచెప్పుకొచ్చారు. రాయలసీమ సాగునీటి పెండింగ్ ప్రాజెక్టులను రాళ్ల సీమగా మారిన రాయలసీమను రతనాలసీమగా తీర్చిదిద్దే ఏకైక లక్ష్యం, చిత్తశుద్ధితోముఖ్య మంత్రిచంద్రబాబునాయుడు పనిచేస్తున్నారని మంత్రిఅన్నారు. ఈ ఏడాది రాయలసీమ రైతులు ఖరీఫ్, రబీ వ్యవసాయ సీజన్లో నీటిని వృధా చేయకుండావినియోగించు కోవాలని ఈసందర్భంగా రైతులకు, సాగునీటి సంఘాలవినియోగ దారులకు జల వనరుల శాఖ అధికారులు, మంత్రి, ఎమ్మెల్యేలు సూచించారు.



## గండ్లేరు రిజర్వాయర్ నుండి నీటిని విడుదల చేసిన టీజీపి చైర్మన్ సంజీవ్ కుమార్ రెడ్డి, శజ్ఞారెడ్డి



**ఆళ్లగడ్డ ప్రతినిధి జూలై 18 పల్లె వెలుగు** ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆదేశలా మేరకు గండ్లేరు రిజర్వాయర్ మరియు అహొాబిలంలో 28వ లాక్ నుండి నీటిని విడుదల చేసిన తెలుగు గంగ ప్రాజెక్ట్ చైర్మన్ సంజీవ కుమార్ రెడ్డి. మరియు తెలుగు గంగ డీసీ 8 చైర్మన్ శజ్ఞరెడ్డి, ఆళ్లగడ్డ మండల టీడీపీ కన్వీనర్ శీలం హరికుమార్ రెడ్డి, బోధనం, రమణారెడ్డి టీడీపీ నాయకుల తో కలిసి నీటిని విడుదల చేశారు ముందుగా గంగమ్మకు పూజలు జల హారతులు ఇచ్చి రైతులందరూ సుఖ సంతోషాలతో ఆనందంగా ఉండాలని. రైతులకు సమయానికి నీరు అందించిన సీఎం చంద్రబాబు నాయుడు కు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కు రైతుల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

## మార్కెట్ ధరల పర్యవేక్షణపై నాదెండ్ల ఆధ్వర్యంలో మంత్రుల బృందం సమావేశం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో నిత్యావసర వస్తువుల మార్కెట్ ధరల పర్యవేక్షణపై మంత్రుల బృందం సమావేశం జరిగింది. పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్‌తో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ప్రజలకు తక్కువ ధరలకు నాణ్యమైన నిత్యావసర వస్తువులు అందుబాటులో ఉండేలా కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోందని తెలిపారు. ఈ సందర్భంగా నిత్యావసర వస్తువుల ధరలపై రోజువారీ సమీక్ష, ద్రవ్యోల్బణ నియంత్రణకు ప్రత్యేక చర్యలు, వరిపై మార్కెట్ రుసుమును 2 శాతం నుంచి 1 శాతానికి తగ్గించే ప్రతిపాదనపై చర్చించారు. అలాగే, టమాటా ఉత్పత్తిపై అంచనాల ఆధారంగా ధరల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ప్రజలకు నాణ్యమైన ఆహారం అందించేందుకు ఫుడ్ సేఫ్టీ విభాగాన్ని బలోపేతం చేయాలని, సిబ్బంది కొరత నివారణకు ఇతర శాఖల నుంచి అర్హులైన ఉద్యోగులకు శిక్షణ ఇచ్చి నియమించాలని సూచించారు.

# రోడ్ల భూసేకరణకు సంబంధించి రైతులకు పరిహారం పంపిణీ లో పెండింగ్ లేకుండా చూడాలి





## ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతి లాల్ దండే

**కర్నూలు, పల్లె వెలుగు**...రోడ్ల భూసేకరణకు సంబంధించి రైతులకు పరిహారం పంపిణీ లో పెండింగ్ లేకుండా చూడాలని రవాణా,రోడ్లు భవనాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతి లాల్ దండే అధికారులను ఆదేశించారు..శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఆర్ అండ్ బి, నేషనల్ హైవే రోడ్లు,ప్రాజెక్ట్ లకు సంబంధించిన భూ సేకరణ , రవాణా, ఆర్టీసీ అంశాలపై ఆర్ అండ్ బి, నేషనల్ హై వే, రెవెన్యూ, రవాణా, ఆర్టీసీ శాఖల అధికారులతో రవాణా,రోడ్లు భవనాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతి లాల్ దండే సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ %చీఎ 340, 340 జ, 150 జ%, 40 నేషనల్ హైవేస్ రోడ్లు, ప్రాజెక్టులకు సంబంధించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాల్సిన సమస్యలు ఏమైనా ఉంటే తెలపాలని అధికారులను కోరారు..%చీఎ 150 జ% కి సంబంధించి బసాపురం, దిన్నె దేవరపాడు గ్రామాలకు సంబంధించి భూమి సమస్యలు పెండింగ్ ఉన్నాయని, నేషనల్ హైవేస్ కు సంబంధించిన అధికారులు ప్రిన్సిపల్ సెక్రెటరీ దృష్టికి తెచ్చారు.. వారంలోపు వీటిని పరిష్కరించాలని ప్రిన్సిపల్ సెక్రెటరీ కర్నూలు ఆర్డీవోను ఆదేశించారు..అలాగే కర్నూలు – దోర్నాల కు రోడ్ కు సంబంధించి పెండింగ్ లో ఉన్న క్లెయిమ్లను కూడా వారంలోపు పరిష్కరించాలని కర్నూలు రూరల్ తహసీల్దార్ ఆదేశించారు. భూ సేకరణ పరిహారం పంపిణీ లో జాప్యం చేయకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. జ్యుడీషియల్ కోర్టుల్లో టాయిలెట్స్ నిర్మాణాలను ఆగస్టు లోపు పూర్తిచేయాలని ఆర్ అండ్ బి ఎస్ ఈ ని ఆదేశించారు. ప్రమాదాలు జరగకుండా రోడ్ సేఫ్టీ పై విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు..రహదారి నియమాలు పాటించేలా ఎన్ఫోర్స్మెంట్ చర్యలు తీసుకోవాలని పోలీస్, రవాణా శాఖల అధికారులను ఆదేశించారు..స్కూల్ బస్ ల ఫిట్ నెస్ పరిశీలించారా అని డిటిసి ని ఆరా తీశారు. బస్టాండ్లలో పారిశుద్ధ్యం పరిశుభ్రత పాటించేలా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ అధికారులు ఆదేశించారు టాయిలెట్లు, తాగునీరు, పారిశుద్ధ్యం తదితర సౌకర్యాలు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో అన్ని సౌకర్యాలతో ఒక మోడల్ బస్ స్టేషన్ ను కూడా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు..ఆగస్టు 15 వ తేదీ నుండి మహిళలకు ఉచిత ప్రయాణం ప్రవేశ పెడుతున్న నేపథ్యంలో పూర్తి వివరాలతో జిల్లాకు సంబంధించిన నివేదికను ఇవ్వాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు.. జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా మాట్లాడుతూ ప్రతి నెల నిర్వహిస్తున్న రోడ్ సేఫ్టీ సమావేశంలో జాతీయ రహదారులకు సంబంధించిన నిర్మాణాలు భూసేకరణ తదితర అంశాలపై సవివరంగా సమీక్షించడం జరుగుతోందని తెలిపారు.. జాతీయ రహదారుల్లో గుర్తించిన బ్లాక్ స్పాట్ లలో నివారణ చర్యల్లో భాగంగా దాదాపు రూ.2 కోట్ల కు పైగా సైన్ బోర్డులు, రంబుల్ స్ట్రిప్స్, స్పీడ్ బ్రేకర్స్ వంటి పనులు చేయించామని వివరించారు.. రహదారి భద్రతా నియమాల పై కళాశాలల్లో, ఇతర ప్రాంతాల్లో అవగాహన కల్పించడం జరుగుతోందని కలెక్టర్ తెలిపారు.. డ్రంక్ అండ్ డ్రైవ్, ఓవర్ లోడ్, ఎక్స్ట్రా ప్యాసింజర్ తదితర అంశాలకు సంబంధించి ఏప్రిల్ నుండి జూన్ 25 వరకు 717 కేసులు నమోదు చేయడం జరిగిందని వివరించారు. సమావేశంలో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిఆర్ఓ వెంకట నారాయణమ్మ, కర్నూలు ఆర్డిఓ సందీప్ కుమార్, పత్తికొండ ఆర్డిఓ భరత్ నాయక్, మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, ఆర్ అండ్ బి ఎస్ ఈ మహేశ్వర్ రెడ్డి, డిటిసి శాంతకుమారి, నేషనల్ హై వేస్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సునీతా బాయి, నేషనల్ హైవేస్, రోడ్లు భవనాలు, రవాణా, ఆర్టీసీ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదల పాలిట వరం

## జమ్మలమడుగు టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి

**జమ్మలమడుగు జూలై 18 పల్లె వెలుగు** జమ్మలమడుగు టిడిపి కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ అర్హులకు పంపిణీ చేసిన జమ్మలమడుగు టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి. ఆయన మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు మెరుగైన కార్పొరేట్ వైద్య సేవలు చేయించుకునేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ఎంతో ఉపయోగపడుతుందని ఇది పేదల పాలిట వరమని ఆయన అన్నారు. పట్టణంలోని దాదాపు 37 మంది లబ్ధిదారులకు 36,41,286/-లక్షల రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందించారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## వైయస్సార్ పార్టీ రాష్ట్ర అనుబంధకమిటీల్లోచోటు,

### రాష్ట్ర మైనార్టీ సెల్ సెక్రటరీగానియమితులైన మోమిన్ మునీర్,



**ఆత్మకూరు జులై 18 పల్లె వెలుగు** వైయస్సార్ సిపి పార్టీ కోసం అహర్నాశలు శ్రమించిజెండా మోసిన ప్రతి యువ నాయకుడికి సముచిత స్థానం కల్పిస్తూ పార్టీని బలోపేతం చేసే దిశగా వైసిపి ముందుకు సాగుతుంది, ఇందులో భాగంగా వైసీపీ పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి జగన్ ఆదేశాల మేరకు శ్రీశైలంనియోజకవర్గం లో మాజీ ఎమ్మెల్యే శిల్ప చక్రపాణి రెడ్డి అన్ని వర్గాలకు ప్రజలకు సము చిత స్థానం కల్పిస్తూ పదవులను కేటా యిం చారు, రాష్ట్ర మైనార్టీ సెల్,సెక్రటరీగానియమితులైన మోమిన్ మునీర్, లను నియమిస్తూ బాధ్యతలు అప్పగించారు,ఈసందర్బంగా వారు మాట్లాడుతూ అన్ని వర్గాలకు సమన్యాయం ఒక్క వైసీపీ పార్టీలోనే సాధ్యమని అన్నారు, పార్టీ కోసం సైనికుల పనిచేసిన తమకు పదవులు కేటాయిస్తూ పార్టీ కోసంమరింతపనిచేసేలా ప్రోత్సహిస్తున్న జగన్. కు శిల్ప చక్రపాణి రెడ్డికి రుణపడి ఉంటామన్నారు, మాపై నమ్మకంతో పదవులను అప్పగించి శిల్ప చక్రపాణి రెడ్డి, భువనేశ్వర్ రెడ్డి, కార్తీక్ రెడ్డి, లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ కోసం సైనికుల పనిచేస్తామని అన్నారు,శిల్పచాకత్వంలోప్రజాసమస్యలపైపోరాడుతూపార్టీకోసంపనిచేస్తామన్నారు,

## నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

### -మరబోటు నిర్వహకుడిపై కేసునమోదు

### - ఎస్సై జయ శేఖర్



**కొత్తపల్లి– పల్లె వెలుగు :** నిబందనలు అతిక్రమించి కృష్ణానదిపై మరబోట్లో ప్రయాణికులను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ జయశేఖర్ హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని సిద్ధేశ్వరం ఘాట్ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్ధేశ్వరంవైపు నుంచి తెలంగాణ రాష్ట్రం సోమశిల ప్రాంతానికి కృష్ణానదిపై మరబోట్లలో ప్రయాణికులను చేరవేయడం చట్టరిత్యా నేరమన్నారు. అలా మరబోట్లో ప్రమాదకరంగా ప్రయాణికులను బోట్లో చేరవేస్తున్న సిద్ధేశ్వరం గ్రామానికి చెందిన మరబోటు నిర్వహకుడు వెంటశ్వర్లుకు చెందిన బోటును సీజ్చేసి అతనిపై కేసునమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఎవ్వరు కూడా నిబంధనలు అతిక్రమిస్తే బోట్లు సీజ్చేయడంతోపాటు, కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## ఈనెల 19న జిల్లా వ్యాప్తంగా స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలి

### -ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం" అనే ఇతివృత్తంతో స్వచ్ఛ కార్యక్రమాలను అమలు చేయాలి

### -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల. జూలై 18 . పల్లె వెలుగు ):**రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 19న జిల్లావ్యాప్తంగా స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించి.. జిల్లాను చెత్త రహితంగా రూపొందించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం ఆమె ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 19న మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను జిల్లా డివిజన్ మండల గ్రామస్థాయిలలో పటిష్టంగా నిర్వహించాలన్నారు. ఈనెల మూడవ శనివారం అంశం "ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం" అనే ఇతివృత్తంతో స్వచ్ఛ కార్యక్రమాలను అమలు చేయడంలో ప్రజలలో అవగాహన పెంచాలి. ఆయా శాఖలు వారికి నిర్దేశించిన లక్ష్యాలను వందశాతం సాధించేందుకు కృషి చేయాలని చెప్పారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలో, మున్సిపాలిటీలు, పంచాయితీలలో ప్లాస్టిక్ కాలుష్యం పై అవగాహన పెంచి ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడానికి అన్ని శాఖలు సమన్వయంగా కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.

## సచివాలయ సిబ్బంది... ప్రజలకు అందుబాటులో ఉండాలి .. ఎంపీడీవో గోపికృష్ణ



**జూపాడు బంగ్లా జులై 18 (పల్లె వెలుగు** సచివాలయంలో విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగులు తమ వంతు బాధ్యతగా వ్యవహరించాలని ఎంపీడీవో గోపికృష్ణ అన్నారు. శుక్రవారం తాటిపాడు సచివాలయాన్ని ఆయన అకస్మాకంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో గోపికృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందేలా చర్య చేపట్టాలన్నారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మూమెంట్ రిజిస్టర్ లో వివరాలు నమోదు చేయాలన్నారు. సచివాలయ పరిధిలోని ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయా లేదా అని సచివాలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులు పరిశీలించి సిబ్బంది హాజరు తనిఖీ చేశారు. తగు సూచనలు సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మహానంది క్షేత్రంలో వైభవంగా స్వామివారి పల్లకి సేవ

**మహానంది జూలై 18 (పల్లె వెలుగు:–** మహానంది క్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివారికి శుక్రవారం సందర్భంగా వైభవంగా పల్లకి సేవ నిర్వహించారు. ముందుగా స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకిలో కొలువుదీర్చి,ఆలయ వేద పండితులు,అర్చకులు ఆలయ ఇన్చార్జి పర్యవేక్షకులు సుబ్బారెడ్డిచే శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు.పూజలు అనంతరం ఆలయ ప్రాంగణంలో మేళతాళాలతో పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు,సిబ్బంది,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# ఇంకా మిస్టరీగానే గండికోట రహస్యం..?





**హత్య చేసిన నిందితుల ఆచూకీ కోసం శతవిధాల పోలీసుల యత్నం**

**మైనర్ విద్యార్థి వైష్ణవి లివర్ దెబ్బతినేలా ఎందుకు చిత్రహింసలు పెట్టారు**

**కుటుంబ సభ్యులను అదుపులోకి తీసుకొని విచారించిన పోలీసులు**

**కుటుంబ సభ్యుల విచారణలో పోలీసులకు ఎలాంటి సమాచారం దొరికింది**

**డిఐజి, ఎస్పీ ,డిఎస్పి లకు సవాల్ గా మారిన హత్య కేసు**

జమ్మలమడుగు జులై 18 నంది పత్రిక జమ్మలమడుగు మండలం గండికోట లో మైనర్ విద్యార్థిని వైష్ణవి దారుణ హత్య పక్క స్కెచ్ వేసి వేశారా అన్న విధంగా పరిస్థితులు స్పష్టంగా తెలుస్తున్నాయి. ఎందుకంటే ఐదు రోజుల క్రితం జరిగిన దారుణ హత్య జరిగిన సంఘటన స్థలంలోనే జరిగిందా లేక మరొక చోట హత్య చేసి అక్కడికి తీసుకువచ్చి పడేశారా అనే విషయంపై స్పష్టత లేదు. ఫోరెన్సిక్, డాగ్ స్వాడ్, క్లూస్ టీమ్ ఇలా అన్ని రకాల ఎఫెక్ట్స్ పెట్టినా శుక్రవారం రాత్రి 10 గంటలకి కూడా ఒక్క ఆధారం కూడా బయట కాలేదు. ఒక విధంగా చెప్పాలంటే దృశ్యం సినిమాను తలపించే విధంగా నిందితులు జాగ్రత్తపడ్డారు. మొదట్లో వైష్ణవి ప్రియుడు లోకేష్ పై అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఆ తర్వాత డిఐజి,ఎస్పీ ,డిఎస్పిలు లోకేష్ వైష్ణవిని హత్య చేయలేదని ఒక నిర్ధరణకు వచ్చారు. ఈ క్రమంలోనే వైష్ణవి హత్య ఒక మిస్టరీగానే మిగిలిపోయింది.

**సురేంద్ర గండికోటకు వచ్చి ఎక్కడెక్కడ వెతికాడు** వైష్ణవి అన్న సురేంద్ర గండికోటకు దాదాపు 11.35 గంటలకు తన ద్విచక్ర వాహనంలో వచ్చాడు. తిరిగి అదే వాహనంలో 12.05 గంటలకి గండికోట టోల్ ప్లాజా వద్ద సీసీ కెమెరా ఫుటేజ్ లో రికార్డ్ అయింది. అయితే గండికోటలో వైష్ణవి దాదాపు 12: 00 గంటల వరకు రంగ నాయక స్వామి ఆలయం దగ్గర తిరుగుతూ సీసీటీవీ ఫుటేజ్ లో రికార్డ్ అయింది. సురేంద్ర కి 11:30 నుండి 12 గంటల వరకు వైష్ణవి కనపడటం లేదా అసలు సురేంద్ర ఎందుకు అరగంటకే గండికోట నుండి తిరిగి వెళ్ళిపోయాడు. గండికోట నుండి నేరుగా ప్రొద్దుటూరు లోని గీతం కాలేజీలో సురేంద్ర ,వైష్ణవి తల్లి, మరో అన్న కొండయ్యలు దాదాపు అరగంటకు పైగా కాలేజీ బయట రోడ్డుపైన నిలబడి మాట్లాడుకోవడం కూడా స్పష్టంగా సీసీటీవీలో కనిపించింది ఈ విధంగా మీరు మధ్యాహ్నం ఒకటి యాభై నిమిషాల వరకు కాలేజీ వద్దనే మాట్లాడుకుంటూ ఉన్నారు.

**వైష్ణవి చెవి కమ్మ కోసం మరోసారి క్లూస్ టీం పరిశీలన** గురువారం రోజున వైష్ణవి హత్య జరిగిన ప్రాంతంలో ఫోరెన్సిక్ బృందం ,క్లూస్ టీం బృందం మరోసారి పరిశీలించారు. వైష్ణవి చెవి కి చిన్న కమ్మ ఒకటి లేకపోవడం . రంగనాయకుల స్వామి దేవాలయం హరిసర ప్రాంగణంలో వేలిముద్రల కోసం కూడా ఫోరెన్సిక్ బృందం తీవ్రంగా శ్రమించింది. ఏది ఏమైనా పోలీసులకు వైష్ణవి హత్య ఒక సవాల్ గా మారింది. రెండు రోజుల్లో కొలిక్కి వచ్చే అవకాశం ఉన్నట్టు సమాచారం.. మరో దృశ్యం.. గండికోటలోనే అసలైన రహస్యం వైష్ణవి హత్య జరిగి దాదాపు 5 రోజులు పూర్తయింది. ఇప్పటివరకు పోలీసులకు ఒక్క ఆచూకీ కూడా లభించకపోవడం చూస్తుంటే, నిందితులు పక్క స్కెచ్ వేసి హత్య చేశారా..? అసలు సిసి ఫుటేజ్ లు దాటుకొని ఏ ఎవరు బయటకు వెళ్లలేని పరిస్థితుల్లో మరి అంతకులు ఎటు వెళ్లారు..? దీన్ని బట్టి చూస్తే అసలు రహస్యం గండికోట లోనే ఉంది అన్న విధంగా తెలుస్తుంది. అందులో వైష్ణవి తండ్రి బంధువులు గండికోట లోనే ఉన్నారని విషయం పోలీసుల దృష్టి కూడా వెళ్ళింది. మరి హంతకులు ఎవరి ప్రమేయంతో వైష్ణవిని ఇంత దారుణంగా హత్య చేశారు. ఏది ఏమైనా దృశ్యం సినిమాను తలపించే విధంగా నిందితులు జాగ్రత్త పడ్డారా అనే విషయం స్పష్టంగా తెలుస్తుంది. పోలీసులకు వైష్ణవి హత్య ఒక సవాల్ గా మారిందని చెప్పుకోవచ్చు.

## ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలి: ఎమ్మెల్యే:



పాములపాడు జూలై 18 పల్లె వెలుగు అధికారులు ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జై సూర్య అన్నారు శుక్రవారం మండల పరిధిలోని వానకచర్ల గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న సుపరిపాలన-తొలిఅడుగు కార్యక్రమం నందికొట్కూరు నియోజకవర్గ %ఎ% బనకచర్ల గ్రామంలో టిడిపి నాయకుడు భాస్కర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఎమ్మెల్యే గిత్త జయసూర్య గారు ఉత్సాహంగా ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలు పంచుతూ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. రాష్ట్ర ప్రభుత్వం గడిచిన సంవత్సర కాలంలో ప్రజలకు ఏమేమి చేసిందో వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలను వివరించారు. ప్రభుత్వ పథకాలు అందరికీ సవ్యంగా అందుతున్నాయా, లేదా? అనే విషయాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే వాటిని తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టారు. సంబంధిత అధికారులకు తక్షణమే ఫోన్ చేసి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో సుబ్బారెడ్డి, శ్రీను , రత్నమయ్య, కృష్ణారెడ్డి, నాగేశ్వరరావు, మల్లికార్జున్ రెడ్డి,మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రసాద రెడ్డి, పగడాల మండల కన్వీనర్ పలుచని మహేశ్వర్ రెడ్డి, హరికృష్ణ, సోమని నాయక్, అబ్రహం, సాములు, గ్రామ,మండల నాయకులు,క్లస్టర్ ఇన్చార్జిలు,బూత్ఇన్చార్జిలు, అధికారులు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం



సిరివెళ్ల ( పల్లె వెలుగు పడకండ్ల గ్రామంలో ఘనంగా తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో భాగంగా, ఈరోజు రాష్ట్ర పురపాలక శాఖ మంత్రివర్యులు శ్రీ పొంగూరు నారాయణ గారు ఆళ్లగడ్డ నియోజకవర్గం లోని పడకండ్ల గ్రామంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆళ్లగడ్డ శాసన సభ్యురాలు శ్రీమతి భూమా అఖిలప్రియ గారు మరియు గౌరవ సిరివెళ్ల మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి గారు మంత్రి గారికి ఘన స్వాగతం పలికారు. శ్రీకాంత్ రెడ్డి గారు మంత్రి నారాయణ గారిని మర్యాదపూర్వకంగా కలిసి, పూలమాల వేసి సన్మానించారు. అనంతరం, ఆళ్లగడ్డ నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజాసమస్యలు, మరియు ప్రభుత్వ పథకాల అమలుపై అఖిలప్రియ గారు మరియు శ్రీకాంత్ రెడ్డి గారు మంత్రితో సమీక్ష జరిపారు. ఈ కార్యక్రమంలో సిరివెళ్ల మండల నాయకులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థులకు పోటీ పరీక్షల ఉచిత ఆన్ లైన్ తరగతులు ప్రారంభం.



కేసముద్రం, జులై 18 పల్లె వెలుగు కేసముద్రం మండలం కల్వల మోడల్ జూనియర్ కళాశాల ఇంటర్ బోర్డు ఆధ్వర్యంలో ప్రభుత్వ కళాశాలల విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ఉచిత ఆన్ లైన్ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ పరిమి నవీన్ తెలిపారు. శుక్రవారం నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు నీట్, జేఈఈ, క్లాట్ వంటి పోటీ పరీక్షలకు ఫిజిక్స్ వాళ్ళ ఖాన్ అకాడమీ ఆన్ లైన్ లో ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభమైనట్లు వివరించారు. బైపిసి విద్యార్థులకు నీట్ సంబంధిత తరగతులు, ఎంపీసీ విద్యార్థులకు జేఈఈ సంబంధించిన తరగతులు, ఆర్ట్స్ విద్యార్థులకు క్లాట్ తరగతులు ఆన్ లైన్ లో ప్రారంభమైనట్లు తెలిపారు. మోడల్ కాలేజీలో రెగ్యులర్ గా జరిగే తరగతులతో పాటు ఫ్రీ ఆన్ లైన్ తరగతులు ప్రతిరోజు ఇంటర్ బోర్డు నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరబాబు, పార్థసారథి, రమేష్, చంద్రమోహన్, శ్రీదేవి, దుర్గాప్రసాద్, యాకయ్య, కృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తదితర ప్రముఖులతో కలిసి రాము యాదవ్ కు పరామర్శ



మల్కాజిగిరి పల్లె వెలుగు 18: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు ఇటీవల కాంగ్రెస్ కార్యకర్తల దాడిలో గాయపడిన గౌతమ్ నగర్ కార్పొరేటర్ సునీత భర్త రాము యాదవ్ ను పరామర్శించారు.ఆషాఢ మాసం బోనాల జాతర చెక్కుల పంపిణీ సందర్భంగా మల్కాజిగిరి నియోజకవర్గం గౌతమ్ నగర్ లో రాము యాదవ్ తదితర బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడికి దిగిన విషయం తెలిసిందే. కేటీఆర్ తన ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పర్యటనను పూర్తి చేసుకుని శుక్రవారం సాయంత్రం హెలికాప్టర్ ద్వారా బేగంపేట విమానాశ్రయం చేరుకున్నారు.ఆ తర్వాత బీఆర్ఎస్ ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు, శ్రేణులు పెద్ద సంఖ్యలో కేటీఆర్ తో పాటు గౌతమ్ నగర్ చేరుకుని రాము యాదవ్,ఆయన సతీమణి సునీతలను పరామర్శించి, పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు.ఈ సందర్భంగా కేటీఆర్ వెంట బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యేలు మల్లారెడ్డి, రాజశేఖరరెడ్డి తదితర ప్రముఖులు ఉన్నారు.



## అనుమానాస్పద స్థితిలో గర్భిణీ మృతి





చిత్తూరు జిల్లా బ్యూరో పల్లె వెలుగు జూలై 18 కుప్పం: కుప్పం మండలం, టి అగ్రహారానికి చెందిన ఇంద్రజ (25) అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. ఏడేళ్ల క్రితం ఇంద్రజకు మేనమామ పెరుమాళ్ తో వివాహమైంది. వీరికి ఆరేళ్ల కుమారుడు ఉన్నాడు. ఏడు నెలల గర్భవతిగా ఉన్న ఇంద్రజ ఆమె ఇంటిలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. ఈ ఘటనపై ఆమె భర్త పేరుమాళ్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. మృతురాలి భర్త మాట్లాడుతూ... నేను కత్తర్ బయట దేశంలో ఉంటాను. నా భార్యను సత్యవేల్ బలవంతంగా అత్యాచారం చేసి, చంపేశాడన్నాడు. సత్యవేల్ ను కఠినంగా శిక్షించాలని పెరుమాళ్ డిమాండ్ చేశాడు. అనంతరం తమకు న్యాయం చేయాలని పోలీసులను కోరాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. న్యాయం చేయాలని పోలీసులను కోరాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్ ను కలిసిన బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు



కేసముద్రం, జులై 18( పల్లె వెలుగు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ని కరీంనగర్ లోని ఆయన స్వగృహంలో శుక్రవారం కేసముద్రం మండలం కాట్రపల్లికి చెందిన బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పరికిపండ్ల అశోక్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి అశోక్ పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహబూబాబాద్ జిల్లాలో వెనుకబడిన తరగతుల వర్గాలకు ఉద్దేశించిన పిఎం విశ్వకర్మ యోజన పథకాన్ని ఎక్కువ మందికి అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరినట్లు తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తానని మంత్రికి వివరించారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా వనమహోత్సవం.



కేసముద్రం, జులై 18( పల్లె వెలుగు ): కేసముద్రం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం వనమహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.డి. రాజు ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులు పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కళాశాల పరిసరాల్లో విద్యార్థులు, అధ్యాపకులు కలిసి పలు మొక్కలు నాటి పచ్చదనం అభివృద్ధికి సహకరించారు. మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతను విద్యార్థులు స్వయంగా తీసుకోవడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా డా.రాజు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత. ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి దానిని పెంచుకుంటే భవిష్యత్ తరం కోసం ఆరోగ్యవంతమైన వాతావరణాన్ని అందించగలుగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు లెంకల సంతోష్ రెడ్డి, చింతేటి మైసయ్య, గడిదెల రాజు, ఉడుత రవి, యాదగిరి, సోమ ప్రవీణ్, మహమ్మద్ మున్ని, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవ ఆహ్వాన కర పత్రిక ఆవిష్కరణ



మల్కాజిగిరి పల్లె వెలుగు 18: ఆధ్యాత్మిక మానసిక ప్రశాంతత ను చేకూర్చేవి ఆలయాలేనని శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి ఆలయ అర్చకులు, ఆలయ అభివృద్ధి సభ్యులు అన్నారు.శుక్రవారం ఆనంద్ బాగ్ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పత్రిక సమావేశంను నిర్వహించారు.ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ అనంతరంబ్రహ్మోత్సవాల కార్యక్రమ విశేషలను వివరించారు. స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు శ్రావణ శుద్ధ దశమి గురువారం నుంచి శ్రావణ శుద్ధ పౌర్ణమి వరకు 05 ఆగస్టు 2025 నుండి 09 వ తేది వరకు ఐదు రోజుల పాటు వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగుతాయని ఆలయం కార్యనిర్వాహణాధికారి ఎ బి రవీందర్ రెడ్డి పర్యవేక్షణలో నిర్వహిస్తున్నట్టు సభ్యులు తెలిపారు .ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా స్వామివారి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవోపేతంగా నిర్వహించెందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన అన్నారు. 5వ తేదీ మంగళవారం కోయిల అల్వార్ తిరుమంజనం అదే రోజు సాయంత్రం ఐదు గంటలకు విష్ణు సహస్రనామ పారాయణం పల్లకి సేవ స్వస్తి వాచకం శ్రీ విశ్వక్సేన ఆరాధన పుణ్యాహవాచనం రక్షాబంధనం , ఋత్విక్వరణం మృత్సం సంగ్రహం, అంకురార్పణ ధ్వజపటాదివాసం ఆరగింపు మంగళాశాసనం తీర్థప్రసాద గోష్టి నిర్వహించబడును.6 వ తేదీ బుధవారం గరుడ హెూమం 7వ తేదీ గురువారం 10 గంటలకు ఎదుర్కోళ్ళు అనంతరం స్వామివారి కళ్యాణ మహెూత్సవం నిర్వహించబడును సాయంత్రం 6 గంటలకు కు హనుమత్ సేవ రథోత్సవం నిర్వహించబడును 8వ తేదీ శుక్రవారం సుదర్శన హెూమం మహా పూర్ణాహుతి చక్రస్నానం వసంతోత్సవం మహాకుంభ సంప్రోక్షణ అనంతరం ఆరగింపు, మంగళా శాసనము తీర్థ ప్రసాద గోష్ఠి,సాయంత్రం శ్రీ పుష్పయాగం ద్వాదశారాధన, సప్తావర్ణాలు, ధూపోత్సవం, డాలోత్సవం,దర్బార్ సేవ, తీర్థ ప్రసాద గోష్ఠి తదితర కార్యక్రమాలు. 9వ తేదీ శనివారం ఉత్సవాంత స్నపనం, అరవణి కైంకర్యం, ఆరగింపు మంగళా శాసనము,ఆచార్య ఋత్విక్ సన్మానం ,తీర్థ ప్రసాద గోష్ఠి నిర్వహించబడును.ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వెంకట రమణా చార్యులు, మాట్లాడుతూ ,ఆలయం లో పాంచరాత్ర ఆగమం ప్రకారం పూజాది కార్యక్రమాలు జరుగుతున్నాయి అని అన్నారు. ఈకార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు ముడుంబై వేంకట రమణా చార్యులు,అర్చకులు తులసి వెంకట రమణా చార్యులు, చార్యులు,ఆలయ క్లార్క్ సంద్ర సుధాకర్ , ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు సానాది శంకర్ , పి గణేష్ ఎం హేమంత్ కుమార్ జి శ్రీధర్, వి రవీందర్ రెడ్డి,వి అగోండ,అనిత, పద్మావతి, రత్నాకర్ రావు,సురేష్ కుమార్ సింగ్ మాజీ చైర్మన్ , రాందాస్ సంతోష్ ముదిరాజ్, ఆలయ మాజీ ధర్మకర్త ఎమ్ రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ రేషన్ కార్డుల మంజూరు.





**ఉచిత బియ్యం పంపిణీ తో కడుపు నిండా తిండి తింటున్న పేదలు.**
**ప్రజా సంక్షేమం కోసమే ప్రజా ప్రభుత్వం ఏర్పాటు.**
**ప్రతి నిరుపేద వ్యక్తి రేషన్ కార్డు పొందే హక్కు ఉంది.**
**ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటా.**
**రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీణ అభివృద్ధి,**
**గామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.**

ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు ) జూలై 18: రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డు అందించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, ప్రతి నిరుపేద వ్యక్తి రేషన్

కార్డు పొందే హక్కు ఉందని రాష్ట్ర పంచాయతిరాజ్,

గ్రామీణ అభివృద్ధి, గామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క

అన్నారు. శుక్రవారం వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవి పేట గ్రామ పంచాయతీ లో రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీణ అభివృద్ధి, గామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్., మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి రేషన్ కార్డు పత్రాలను లబ్ధిదారులకు అందచేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా సంక్షేమం కోసమే ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడమే కాకుండా నూతన పథకాలకు శ్రీకారం చుట్టారని తెలిపారు. రేషన్ కార్డులు మంజూరు కోసం గతంలో జరిగిన ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల దరఖాస్తులను పరిశీలించి పూర్తి చేయడం జరిగిందని, నేడు అర్హులైన వారందరికీ నూతన్ రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో 222 రేషన్ దుకాణాల ద్వారా బియ్యం పంపిణీ కార్యక్రమం దిగ్విజయంగా జిల్లా యంత్రాంగం పూర్తి చేసిందని సంబంధిత అధికారులను అభినందించారు. సన్న బియ్యం ఉచితంగా పంపిణీ చేయడంతో కడుపునిండా తిండి తిని కంటి నిండా నిద్రపోతున్నారని హర్షం వ్యక్తం చేశారు. మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి పలు వ్యాపారాల్లో అవకాశం కల్పిస్తూ మహిళా గ్రూపు సంఘాలకు ప్రభుత్వం 26 వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలను అందజేసిందని, పేదలకు సంక్షేమ ఫలాలు అందించడమే కాకుండా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని వివరించారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కానీ నిరుపేదలు ఎవరు నిరాశ చెందవద్దని విడతల వారీగా నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ ఫలాలను చూసి ఓర్వలేక కొందరు రాజకీయం చేస్తున్నరని, గత పది సంవత్సరాల కాలంలో కెసిఆర్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసిందని తెలిపారు. రానున్న రోజులలో సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతూ అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తామని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని తొమ్మిది మండలాల్లోనీ నిరుపేదలు దరఖాస్తు చేసుకోగా వాటిని పరిశీలించి 6 వేల 207 కొత్త కార్డులను, 20 వేల 609 కార్డులో కుటుంబ సభ్యుల చేర్చడం జరిగినదని, అర్హులకు నూతన కార్డులను పంపిణీ చేయడానికి జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని తెలిపారు. జిల్లాలో మొత్తం 97వేల 634 రేషన్ కార్డులు ఉండగా వారందరికీ మూడు నెలల సన్న బియ్యాన్ని సరఫరా చేయడం జరిగిందని అన్నారు. అంతకుముందు వెంకటాపూర్ మండలం జవహర్ నగర్ గ్రామంలోని ఎస్సీ కాలనీలో కోటి 25 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన అంతర్గత సిసి రోడ్లకు డ్రైనేజీలను మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచంద్రలతో కలిసి ప్రారంభించారు. అనంతరం లక్ష్మీదేవి పేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణం లో 5 లక్షల నిధులతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ను మంత్రి ప్రారంభించారు. బూర్గుపేట మారేడుగొండ చెరువు నుండి నీటి విడుదలను చేశారు. అడవి రంగాపూర్ గ్రామంలో 3.5 కోట్ల అంచనా వ్యయం తో నిర్మించనున్న 33/11 కె వి విద్యుత్ ఉపకేంద్రం ను శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, డి సి ఎస్ ఓ షా ఫైజల్ హుస్సేని, డి ఎం డి సి ఎస్ ఓ రాంపతి, ఎలక్ట్రిసిటీ ఎస్ ఈ మన్సూర్ నాయక్, డి ఈ నాగేశ్వర రావు, ఇరిగేషన్ ఈ ఈ జగదీశ్వర్, తహసిల్దార్ గిరి బాబు, ఎంపి డి ఓ రాజు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, రేషన్ కార్డు లబ్ధిదారులు, రైతులు, విద్యార్థులు, ప్రజలు, పాల్గొన్నారు.



## కులదురహంకార హత్య చేసిన హంతకులను కఠినంగా శిక్షించాలి.

**కే.వీ.పీ.ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రత్నం ప్రవీణ్.**




ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు జూలై 18 : తెలంగాణ రాష్ట్రంలో కుల దురహంకార ఘటనలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్ తెలియజేస్తూ ఆవేదన వ్యక్తం చేశారు.

**అనంతరం ఆయన మాట్లాడుతూ** నిన్న జగిత్యాల జిల్లా వెల్గటూరు మండలం కిషన్ రావుపేట గ్రామంలో నలుగురి మల్లేష్ (వయసు 26) అనే యువకుడు ప్రేమించిన యువతిని కాపురానికి తీసుకెళ్లేందుకు వచ్చిన సందర్భంలో, ఆ యువతి తండ్రి, బాబాయిలు కత్తులతో దాడి చేసి మల్లేష్‌ను హత్య చేసినట్టు తెలిపారు. మల్లేష్ తక్కువ కులానికి చెందినవాడు అన్నదే ఈ హత్యకు ప్రధాన కారణమని చెప్పారు. ఇది పూర్తిగా కులదురహంకార హత్య అని అన్నారు. ఎన్నికలకు ముందు సీఎం రేవంత్ రెడ్డి చేసిన "కులాంతర వివాహిత రక్షణ చట్టం" వాగ్దానం ఎందుకు అమలు కావడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం అప్రమత్తమై ఆ చట్టాన్ని తీసుకురావాలని, కులాల పేరుతో జరుగుతున్న హత్యలను తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు. మల్లేష్ హత్యలో నలుగురు పాత్రధారులను వెంటనే అరెస్టు చేయాలి. హంతకులకు కఠిన శిక్షలు విధించాలి. కులాంతర వివాహితలకు ప్రత్యేక రక్షణ కల్పించే చట్టం వెంటనే తీసుకురావాలి. మేజర్లు అయిన జంటల రక్షణ పోలీస్ శాఖ ఖచ్చితంగా కల్పించాలి. ఇకపై రాష్ట్రంలో ఈ తరహా హత్యలు జరగకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. కులం, మతం, ప్రాంతం అనే అడ్డంకులు ప్రేమ, వివాహాల్లో ఉండకూడదని, రాజ్యాంగం అందించిన హక్కులకు భంగం కలిగించకూడదని అన్నారు. ప్రజాస్వామిక భావజాలం కలిగిన ప్రతి ఒక్కరూ మల్లేష్ హత్యను ఖండించాలని పిలుపునిచ్చారు.

## అపార రాజకీయ అనుభవంతో సీఎం చంద్రబాబు అన్ని హామీలు నెరవేరుస్తున్నారు..

**పురపాలక శాఖ మంత్రి నారాయణ**
**పడకండ్ల డ్రైనేజీ సమస్య పరిష్కారానికి**
**25 లక్షలు మంజూరు చేసిన మంత్రి నారాయణ**
**ఆళ్లగడ్డ మున్సిపాలిటీ అభివృద్ధికి 3.5 కోట్లు మంజూరు చేసినందుకు**
**మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ**





ఆళ్లగడ్డ ప్రతినిధి జులై 18 పల్లె వెలుగు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో నెరవేరుస్తున్నదని రాష్ట్ర పురపాలక శాఖమంత్రి నారాయణ తెలిపారు. ఆళ్లగడ్డ పట్టణంలోని పడకండ్లలో శుక్రవారం రాత్రి నిర్వహించిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి నారాయణ స్థానిక ఎమ్మెల్యే భూమా అఖిలప్రియతో కలిసి పాల్గొన్నారు. ఎస్సీ కాలనీలో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ నుంచి వెనక్కి తగ్గలేదని వ్యాఖ్యానించారు. ఒకవైపు ఖజానాలో చాలినన్ని నిధులు లేకున్నా సీఎం చంద్రబాబు తనకు ఉన్న అపార అనుభవంతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని కొనియాడారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు జిల్లావ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి చెందితే యువతకు ఉపాధి అవకాశాలు ఎన్నో రెట్లు పెరుగుతాయని ఆయన తెలిపారు. పడకండ్లలో తాను పర్యటించినప్పుడు తనకు రెండే సమస్యలు ఎక్కువగా కనిపించాయని ఒకటి తాగునీరు, రెండవది డ్రైనేజీ సమస్య ఎక్కువగా ఉందని తమ గుర్తించడం జరిగిందని మంత్రి నారాయణ తెలిపారు.

**పడకండ్ల లోని ప్రతి ఇంటికి కొళాయి కనెక్షన్ ఇస్తామన్నారు.** అలాగే డ్రైనేజీ సమస్య పరిష్కారం కోసం రూ.25 లక్షల రూపాయలను వెంటనే మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ ఆళ్లగడ్డ మున్సిపాలిటీ అభివృద్ధికి 3.5 కోట్ల రూపాయలు మంజూరు చేసిన మంత్రి నారాయణ కు ఆళ్లగడ్డ పట్టణ ప్రజలు అందరి తరఫున కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు పురపాలక శాఖ మంత్రి నారాయణ ఆళ్లగడ్డ పట్టణంలోని ఎమ్మెల్యే గృహానికి చేరుకున్న ఆయనకు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ భార్గవ్ రామ్ దంపతులు , భూమా జగత్ విఖ్యాతరెడ్డి, స్వాగతం పలికారు సన్మానించారు. అలాగే సిరివెళ్ల మాజీ ఎంపీపీ టిడిపి కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి, దొర్నిపాడు సత్యనారాయణ, సిరివెళ్ల రామ మంత్రి నారాయణ కలిసి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీకే ప్రమోద్, మున్సిపల్ కమిషనర్ పి కిషోర్, తాసిల్దార్ జ్యోతి రత్న కుమారి, ఎంపీడీవో నూర్జహాన్ బేగం, యుగంధర్, కౌన్సిలర్ హుస్సేన్ భాష, టిడిపి నాయకులు చింతకుంట శేఖర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, భూమా అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# ఫామ్ ఆయిల్ పంటతో పెట్టుబడి తక్కువ ఆదాయం ఎక్కువ.







**రైతులందరికీ ప్రభుత్వం ఆసరా.**
**రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీణ అభివృద్ధి, గామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.**

ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు ) జూలై 18 : రాష్ట్రంలోని రైతులందరికీ ప్రభుత్వం అండగా నిలిచి వివిధ పంటలు పండిస్తున్న రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం జరుగుతుందని, ఫామాయిల్ పంట సాగుతో రైతు పెట్టుబడి తక్కువ పెట్టి ఎక్కువ ఆదాయం పొందవచ్చని రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీణ అభివృద్ధి, గామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం గోవిందరావుపేట మండలంలోని చల్వాయి గ్రామంలో పామాయిల్ పంట సాగు చేస్తున్న రైతులకు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచంద్ర ల తో కలిసి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ పామాయిల్ పంట సాగు చేయడానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని, పామాయిల్ పంట వేసిన పొలంలో ఇతర పంటలు వేసే అవకాశం ఉందని రెండు పంటల ద్వారా రైతుకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. జిల్లాలో పండించిన పామాయిల్ గింజలను ఇతర ప్రాంతాలకు తరలించకుండా ములుగు మండలం జంగాలపల్లి గ్రామ సమీపంలో పామ్ ఆయిల్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. రైతులు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం దేశంలోని ప్రజలందరూ సంతోషంగా ఉంటారని, ప్రకృతి కలుషితం కాకుండా చెట్లను కాపాడుకోవాలని తెలిపారు. గోవిందరావుపేట్ మండలంలో 70 ఎకరాలలో పామాయిల్ పంట సాగు చేయడం హర్షించదగ్గ విషయమని, ఐదు (5) ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు చేసిన రైతు బండమీది కుమారస్వామికి శుభాభినందనలు తెలిపారు. నాలుగు(4) సంవత్సరాలు ఆయిల్ ఫామ్ తోటలు కాపాడితే 30 సంవత్సరాల వరకు స్థిరమైన ఆదాయం ప్రతినెల వస్తుందని తెలిపారు. ఆయిల్ ఫామ్ గెలలను కె ఎన్ బయోసైన్స్ కంపెనీ కొని ఒక టన్నుకు రూ.17,463/-నేరుగా రైతుల అకౌంట్లో జమ చేయడం జరుగుతుందని, వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ ఫామ్ సాగు చేపట్టాలని రైతులను మంత్రి కోరారు.

రానున్న రోజులలో రైతులను ఒప్పించి పామాయిల్ పంట సాగు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని రకాల నేలాల్లో సాగు చేయవచ్చుని, బై బ్యాక్, ఏర్పాటు చేయగల పంట ఆయల్ ఫామ్ అని, ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ కూడా జిల్లా మంత్రి చొరవ వల్ల మంజూరు కావడం జరిగిందని తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగును ఈ జిల్లాలో 2002-23వ సంవత్సరంలో 820 ఎకరాలు 2023-2024 సంవత్సరంలో 834 ఎకరాలు 2024-25 వ సంవత్సరంలో 99 ఎకరాలు ఇప్పటివరకు ఈ సంవత్సరం 246 ఎకరాలు సాగు చేయడం జరిగిందని, నాలుగో సంవత్సరంలో మొదటి కోత 2 %ఆ% 3 టన్నుల దిగుబడి, ఏడవ (7) సంవత్సరం నుండి (10) పదవ సంవత్సరం వరకు, పది టన్నుల దిగుబడి వస్తుందని తెలిపారు. అనంతరం చలవాయి పిఎస్ఆర్ గార్డెన్స్ వద్ద హరిత హారం లో భాగంగా మంత్రి సీతక్క కలెక్టర్ తో కలిసి మొక్కలను నాటారు. మండల లోని నిరుపేద కుటుంబ లబ్ధిదారులకు రేషన్ కార్డు పత్రాలను మంత్రి సీతక్క అందచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి, డి. సంజీవ రావు, డి ఎం డి సి ఎస్ ఓ రాంపతి, జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్, మండల వ్యవసాయ అధికారి జితేందర్ రెడ్డి, ములుగు డివిజన్ ఉద్యాన అధికారి శ్రీకాంత్ ఏటూర్ నాగారం డివిజన్ ఉద్యాన అధికారి కోపిరి లావణ్య, తహసిల్దార్ సృజన కుమార్, ఏఈఓ గోపాల్ రెడ్డి, ఆయిల్ ఫామ్ కంపెనీ ఏరియా మేనేజర్ హేమంత్ కుమార్ రెడ్డి, ఆయిల్ ఫామ్ ఫీల్డ్ స్టాఫ్ సురేష్, ప్రజా ప్రతినిధులు, ఆయిల్ ఫామ్ రైతులు, రేషన్ కార్డు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## టాలీవుడ్ నటుడు ఫిష్ వెంకట్ కన్నుమూత

తెలుగు సినీ పరిశ్రమలో ప్రముఖ హాస్యనటుడు, చిన్న విలన్ పాత్రలతో గుర్తింపు పొందిన ఫిష్ వెంకట్ (వెంకట్ రాజ్) అనారోగ్యంతో కన్నుమూశారు. నేడు (జులై 18) హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో ఆయన తుదిశ్వాస విడిచారు. ఫిష్ వెంకట్ వయసు 53 సంవత్సరాలు. గత కొంతకాలంగా ఆయన రెండు కిడ్నీలు పాడవడంతో తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. డయాలసిస్ చేయించుకుంటూ చికిత్స పొందుతున్న ఆయన పరిస్థితి ఇటీవల విషమించడంతో వెంటిలేటర్‌పై ఉంచారు. అయినప్పటికీ, వైద్యుల ప్రయత్నాలు ఫలించలేదు. ఫిష్ వెంకట్ తెలంగాణ యాసలో మాట్లాడే ప్రత్యేక శైలి, కామెడీ టైమింగ్‌తో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. హైదరాబాద్‌లో జన్మించిన ఆయన 2000వ దశకంలో 'ఖుషి'సినిమాతో తెలుగు సినీ రంగంలోకి అడుగుపెట్టారు. ఆది, బన్నీ, అదుర్స్, గబ్బర్ సింగ్, డీజే టిల్లు వంటి ఎన్నో చిత్రాల్లో ఆయన నటన ప్రేక్షకులను అలరించింది. కామెడీ పాత్రలతో పాటు, విలన్ పాత్రల్లోనూ తనదైన ముద్ర వేశారు. ఆయన కొంతకాలం కిందట నటించిన 'స్లమ్ డాగ్ హస్బెండ్', 'నరకాసుర', 'కాఫీ విత్ ఎ కిల్లర్' కూడా ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించాయి. గత తొమ్మిది నెలలుగా కిడ్నీ వైఫల్యంతో బాధపడుతున్న ఫిష్ వెంకట్‌కు కిడ్నీ మార్పిడి అవసరమని వైద్యులు తెలిపారు. ఈ ఆపరేషన్‌కు సుమారు రూ. 50 లక్షల ఖర్చు అవుతుందని, ఆర్థిక ఇబ్బందులతో కుటుంబం సహాయం కోరినట్లు ఆయన కుమార్తె స్రవంతి వెల్లడించారు. కొందరు ఆర్థిక సహాయం అందించినప్పటికీ, తగిన కిడ్నీ దాత కనిపించకపోవడం ప్రధాన సమస్యగా మారినట్టు వార్తలు వచ్చాయి.

## ఏపీకి మరో మూడ్రోజులు భారీ వర్ష సూచన

రాష్ట్రంలో మరో మూడు రోజులపాటు పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. శనివారం నాడు శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీ సత్యసాయి, వైఎస్సార్, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. అలాగే, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, ఏలూరు, కృష్ణా జిల్లాల్లో కొన్ని చోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. వర్షాల కారణంగా ఏర్పడే వరదలు, జలమయ ప్రాంతాల్లో ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, అవసరమైన రక్షణ చర్యలు తీసుకోవాలని ఏపీఎస్డీఎంఏ అధికారులు సూచించారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com